PRAJASAKTI Regd.No. APTEL/2013/62701

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Ongole, Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam and Ananthapuramu

సంపుటి : 12 సంచిక : 38 | ఒంగోలు, శనివారం 7 డిసెంబర్ 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Ongole, Saturday 7 December 2024 | Rs

'జాదూ' పరిహార(స)ం..!

- నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులు
- నష్టపరిహారం ప్రకటించినా మూడేళ్లుగా ఇవ్వని వైనం

3

భళా సూర్యవంశీ

- అండర్ -19 ఆసియా కప్ ఫైనల్లో భారత్
- సెమీస్‌లో శ్రీలంకపై ఘన విజయం
- 8న టైటిల్‌కు బంగ్లాదేశ్‌తో ఢీ

8

అందరికీ స్మార్ట్ మీటర్లు

టైమ్ ఆఫ్ డే టారిఫ్ అమలు చేస్తాం

- విధి విధానాలు చెప్పండి
- ఎపిఇఆర్‌సికి డిస్కంల ప్రతిపాదన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజానీకంపై మరింతగా విద్యుత్ భారాలు మోపడానికి రంగం సిద్ధమౌతోంది. దీనిలోభాగంగా ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లను వినియోగదారులందరి ఇళ్లకు అమర్చడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ మేరకు ఎపిఇఆర్‌సికి విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కమ్)లు ప్రతిపాదనలు సమర్పించాయి. వార్షిక ఆదాయ అవసర నివేదిక (అగ్రిగేట్ రెవెన్యూ రిక్వైర్‌మెంట్ -ఎఆర్ఆర్)లోనే ఈ విషయాన్ని ప్రస్తావించాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి డిస్కమ్‌లు గత వారం ఎఆర్ఆర్‌లను సమర్పించిన విషయం తెలిసిందే. వీటిలో వినియోగదారుల నుండి వసూలు చేయాల్సిన ఛార్జీల వివరాలను పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే, తాజాగా సమర్పించిన ఎఆర్ఆర్‌లో ఆ వివరాలతో పాటు, ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్ల వినియోగానికి సంబంధించిన ప్రతిపాదనలను కూడా డిస్కమ్‌లు చేశాయి.

విశాఖపట్నంలోని సీతమ్మధారలో ఉన్న ప్రజారోగ్య విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలంలో రాష్ట్రంలోనే తొలి స్మార్ట్ మీటరును బిగిస్తున్న తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఇపిడిసిఎల్) సిబ్బంది (ఫైల్ ఫొటో)

'హయ్యర్ లోడ్ వినియోగదారులతో పాటు, ఎల్‌టి టారిఫ్‌లోని అందరు వినియోగదారులకు' స్మార్ట్ మీటర్లు బిగించనున్నట్లు ఈ ప్రతిపాదనల్లో డిస్కమ్‌లు తెలిపాయి. ఈ మేరకు అనుమతి ఇవ్వాలని ఎపిఇఆర్‌సిని కోరాయి. దీంతో పాటు స్మార్ట్ మీటర్లు బిగించిన వెంటనే టైమ్ ఆఫ్ డే టారిఫ్‌ను అమలు చేయడానికి కూడా ఏర్పాట్లు చేసినట్లు డిస్కమ్‌లు తెలిపాయి. వ్యవసాయ పంపు సెట్లకు మినహా మిగిలిన అందరు వినియోగదారులకు టైమ్ ఆఫ్ డే టారిఫ్‌ను సమర్ధవంతంగా వినియోగించడానికి ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయినట్లు ఎపిఇఆర్‌సికి డిస్కమ్‌లు తెలపడం గమనార్హం.

కేంద్రం ఆదేశాల మేరకే....

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకే ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు విద్యుత్ సంస్థలు చెబుతున్నాయి. ఇఆర్‌సికి సమర్పించిన ఎఆర్ఆర్‌లోనూ ఈ విషయాన్ని పేర్కొన్నాయి. 2024 జులై ఒకటిన కేంద్ర విద్యుత్‌శాఖ నుండి వచ్చిన ఆదేశాల మేరకు ఎల్‌టి వినియోగదారులకు కూడా స్మార్ట్‌మీటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఎఆర్ఆర్‌లో పేర్కొన్నాయి. గతేడాది జూన్‌లో విడుదలైన నోటిఫికేషన్ ప్రకారం టైమ్ ఆఫ్ డే టారిఫ్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపాయి.

టిడిపి... వైసిపిలది ఒకే దారి!

ప్రజలకు భారమైనప్పటికీ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్ రంగంలో సంస్కరణలు అమలు చేయడంలో టిడిపి, వైసిపి ప్రభుత్వాలు ఒకేదారిన నడుస్తున్నాయి. వైసిపి ప్రభుత్వం 10.01.2024న, 7.05.2024న స్మార్ట్ మీటర్ల వినియోగానికి సంబంధించిన మిగతా 7లో

ఏమిటీ టైమ్ ఆఫ్ డే టారిఫ్?

విద్యుత్‌ను వినియోగించే సమయాన్ని బట్టి ఛార్జీలను విధించే విధానాన్నే టైమ్ ఆఫ్ డే టారిఫ్ అని చెబుతున్నారు. అంటే విద్యుత్ వినియోగానికి డిమాండ్ ఎక్కువ ఉన్న సమయంలో ఎక్కువ ఛార్జీలను విధిస్తారు. సాధారణంగా ఉదయం పూట, సాయంత్రం ఆరు గంటల నుండి రాత్రి పది, పదకొండు గంటల వరకు ఎక్కువ విద్యుత్ వినియోగం జరుగుతుంది. ఆ సమయంలో వాడే కరెంటుకు ఎక్కువ ఛార్జీలు వసూలు చేస్తారు. ఆదివారాల్లో, సెలవు దినాల్లో కూడా ఇళ్లలో విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఆ రోజుల్లో కూడా గృహ అవసరాలకోసం వాడే విద్యుత్ ఛార్జీలు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. అదే విధంగా వేసవి కాలంలోనూ విద్యుత్ ఎక్కువగా ఉండే పగటి వేళల్లో ఛార్జీల మోత మోగే అవకాశం ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే విద్యుత్‌కు డిమాండ్ పెరిగే అన్ని సమయాల్లో (వినియోగదారుడు ఎంత తక్కువ వాడినా) అధిక ఛార్జీలను భరించాల్సి ఉంటుంది.

బ్లాక్ మాస్కులతో మార్చ్ నిర్వహిస్తున్న ప్రతిపక్ష పార్టీల ఎంపిలు

'మోడీ-అదాని భాయి భాయి'

- బ్లాక్ మాస్కులతో ప్రతిపక్షాల మార్చ్
- నినాదాలతో దద్దరిల్లిన
- ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన నేతలు
- రాజ్యసభలో డబ్బుల కట్టల కలకలంపార్లమెంట్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

'మోడీ-అదాని భాయి భాయి' అంటూ ప్రతిపక్ష ఇండియా బ్లాక్ ఎంపిల నినాదాలతో పార్లమెంట్ ఆవరణ దద్దరిల్లింది. అదాని ముడుపుల వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)తో విచారణ జరిపించాలని ప్రతిపక్ష పార్టీల నేతలు మార్చ్ నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఉభయ సభలు తిరిగి సమావేశం కావడానికి ముందు పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్ష పార్టీ ఎంపిలు 'మోడీ - అదాని భాయి భాయి' అని ఇంగ్లీష్‌లో రాసి ఉన్న బ్లాక్ మాస్కులు ధరించి నిరసన తెలిపారు. చేతిలో ఎరుపు రంగులోని రాజ్యాంగ ప్రతిని పట్టుకొని పార్లమెంట్ పాత భవనం నుంచి పార్లమెంట్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వరకు మార్చ్ నిర్వహించారు. ధర్నాలో ఇండియా బ్లాక్‌లోని కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, సిపిఐఎంఎల్, ఆర్‌జెడి, జెఎంఎం, డిఎంకె, ఎన్‌సిపి, ఆప్, ఐయుఎంఎల్, విసికె, కేరళ కాంగ్రెస్ తదితర పార్టీల ఎంపిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'మోడీ - అదాని ఏక్ హై, మోడీ-అదాని భాయి భాయి' అంటూ పెద్దపెట్టున నినదించారు. ఈ మార్చ్ ముగింపులో భాగంగా అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. అదాని వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)తో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. అదానిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అదాని వ్యవహారంపై పార్లమెంట్‌లో చర్చించేందుకు మోడీ సర్కార్ భయపడుతోందని ప్రియాంక గాంధీ అన్నారు. ఇలాంటి పరిస్థితి అసలు ఎందుకు వచ్చిందని కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

అదాని వ్యవహారంపై దద్దరిల్లిన లోక్‌సభ

లోక్‌సభను స్పీకర్ ఓం బిర్లా ప్రారంభిస్తూ ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు ప్రయత్నించారు. అదాని వ్యవహారంపై ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. దీంతో సభ సమావేశమైన కొద్ది నిమిషాలకే మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. లోక్‌సభలో ప్రతిపక్ష ఎంపిలు 'మోడీ-అదాని భాయి భాయి' అని రాసిన నల్ల మాస్కులు ధరించారు. తిరిగి ప్రారంభమైన సభలో కూడా అదే పరిస్థితి నెలకొనడంతో సభను సోమవారానికి వాయిదా వేశారు. 'రాహుల్ గాంధీ ద్రోహి' అని దూషించి నందుకు బిజెపి మిగతా 7లో

రైతుల రుణ పరిమితి పెంపు

- రుణ గ్రహీతలకు మళ్లీ నిరాశనే..
- తగ్గనున్న జిడిపి
- పెరగనున్న ద్రవ్యోల్బణం
- మూల్ ఎకౌంట్స్‌పై దృష్టి
- ఆర్‌బిఐ ఎంపిసి నిర్ణయాల వెల్లడి

7



నత్తనడకన రిజిస్ట్రేషన్లు

- లక్ష్యానికి దూరంగా ఆదాయం

2

రేషన్ బియ్యం అక్రమ రవాణాపై 'సిట్'

వినీత్ బ్రిజిలాల్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రేషన్ బియ్యం అక్రమ రవాణాపై పూర్తిస్థాయిలో విచారణ జరిపేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ -సిట్)ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ మేరకు శుక్రవారం జిఓ ఆర్‌టి నెంబరు 2103ను విడుదల చేసింది. ఈ బృందానికి సిఐడి ఐజి వినీత్ బ్రిజిలాల్ ఛైర్మన్‌గా వ్యవహరించనుండగా, ఆయనతోపాటు ఇందులో సిట్ ఎస్‌పి ఉమామహేశ్వర్, డిఎస్‌పిలు గోవిందరావు, అశోక్ వర్ధన్, రత్తయ్య, బాలసుందరరావును సభ్యులుగా ప్రభుత్వం నియమించింది. కాకినాడ పోర్టు నుంచి విదేశాలకు రేషన్ బియ్యం అక్రమ రవాణా అవుతోందని, రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొందని వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి 13 ఎఫ్ఐఆర్‌లు కూడా రాష్ట్ర వ్యాప్తంగా నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయా కేసులపై విచారణ జరిపి ప్రతి 15 రోజులకోసారి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని సిట్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించడానికి సిట్ బృందానికి ప్రత్యేక అధికారాలను కల్పించింది. తనిఖీలు, జప్తులు, అరెస్టులు చేసేందుకు కూడా అవకాశం ఇచ్చింది.

రైతులపై దాష్టీకం

- శంభు సరిహద్దు వద్ద రబ్బర్ బుల్లెట్లు, టియర్ గ్యాస్ ప్రయోగించిన హర్యానా పోలీసులు
- యుపిలో 200 మంది అన్నదాతల అరెస్టు

7

మణిపూర్‌లో మోడీ పర్యటించాలి

- ఇండియా బ్లాక్ పార్టీల డిమాండ్
- జంతర్‌మంతర్ వద్ద నిరసనకు అనుమతి నిరాకరణ

నాలెడ్జ్ హబ్‌గా రాష్ట్రం

- టెక్నాలజీ విప్లవంలాంటిది
- అధిక సంపదగలవారు పేదలను దత్తత తీసుకోవాలి
- డీప్ టెక్‌తో ఉపాధి, సంపదలను సృష్టిస్తాం
- ప్రతి మూడు నెలలకొకసారి డీప్ టెక్ ఎగ్జిబిషన్
- విశాఖలో 'డీప్ టెక్ ఇన్నోవేషన్ సమ్మిట్'లో ముఖ్యమంత్రి చంద్రబాబు

ఎంఒయు పత్రాలతో సిఎం చంద్రబాబు, కంపెనీల ప్రతినిధులు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

నాలెడ్జ్ హబ్‌గా రాష్ట్రాన్ని నిలపడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. విశాఖలోని నోవాటల్ హోటల్‌లో శుక్రవారం గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యాన నిర్వహించిన 'నేషనల్ కాంక్లేవ్ ఆన్ డీప్ టెక్ ఇన్నోవేషన్ సమ్మిట్-2024'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'షేపింగ్ ది నెక్స్ట్ ఎరా ఆఫ్ గవర్నర్స్' అనే అంశంపై నిర్వహించిన ఈ సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ టెక్నాలజీ అనేది ఒక విప్లవంలాంటిదన్నారు. రాష్ట్రంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాన్ని తన హయాంలో అభివృద్ధి జరిగిందని వివరించారు. 1998లో ఐటి సెక్టార్ గురించి మాట్లాడిన తాను ఇప్పుడు డీప్ టెక్ గురించి మాట్లాడడం సంతోషంగా ఉందన్నారు. నాడు పైసా ఖర్చు లేకుండా భూమి మాత్రమే పిపిపి విధానంలో ఇచ్చి హైటెక్ సిటీని హైదరాబాద్‌లో నిర్మించానని చెప్పుకొచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో అమెరికా ఐటి పెద్దల వద్దకెళ్లి భారతీయ నైపుణ్యాల గురించి వివరించి ఐటిని ఇక్కడ అభివృద్ధి చేశానన్నారు. అప్పటి వరకూ 20 విద్యా సంస్థలు కూడా లేని రంగారెడ్డి జిల్లాలో నేడు 250 వరకూ ఇంజనీరింగ్ కాలేజీలు వచ్చాయని తెలిపారు. తాను గతంలో స్మార్ట్ ఫోన్ల ప్రాధాన్యత గురించి మాట్లాడితే చాలామంది విమర్శించారని, నేడు జీవితంలో టెక్నాలజీ భాగమైందని, ఐటిని ఉపయోగించకపోతే ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో మిగతా దేశాలతో పోటీ పడలేక చతికిలబడే వాళ్లమని అన్నారు. రాష్ట్రంలోనూ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటు చేయబోతున్నామని, ఇకపై ప్రతి మిగతా 7లో

సనాతనం కాదు, సమధర్మం కావాలి

- కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.శ్రీనివాసరావు

విజయవాడలోని కళాక్షేత్రం వద్ద ఉన్న బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజలకు కావాల్సింది సనాతనం ధర్మం కాదని, సమధర్మం అని అంబేద్కర్ సాక్షిగా ఎలుగెత్తి చాటాలని దళిత సోషన్ ముక్తి మంచ్(డిఎస్ఎంఎం) జాతీయ నాయకులు, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. శ్రీనివాసరావు అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విజయవాడలోని కళాక్షేత్రం వద్ద ఉన్న బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆయన శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కులాంతర వివాహాలను ప్రోత్సహించడానికి, కుల వ్యవస్థ నిర్మూలనకు, కుల అంతరాలకు, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. సంపూర్ణ కుల నిర్మూలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా తీవ్ర పోరాటం చేయాల్సిన అవసరం ప్రస్తుతం ఉందన్నారు. రాష్ట్రంలో కులాంతరాలు, విద్వేషాలు, అత్యాచారాలు పెరిగాయన్నారు. అంటరానితనం ఇంకా కొనసాగుతోందని తెలిపారు. కులవ్యవస్థను మరింత బలపరచడానికి లేని పవిత్రతను సనాతన ధర్మానికి అపాదిస్తున్నారని, ఇది కుల వ్యవస్థను కొనసాగించే దుష్ట ప్రయత్నమని చెప్పారు. ఇది అంబేద్కర్‌కు తీవ్రమైన అపచారం అవుతుందని చెప్పారు. టిటిడిలో సనాతన ధర్మం పేరుతో హిందువులు తప్ప మిగిలిన వారు ఉండకూడదని కొందరంటునానన్రి, వీళ్ల హిందువుల్లో ఉన్న అసమానతలను తొలగించడానికి ఏం ప్రయత్నం చేస్తున్నారని ప్రశ్నించారు. టిటిడిలో దళితులకు స్థానం లేదన్నారు. పూజారులుగా పనికిరారని, గర్భగుడిలోకి ప్రవేశం లేదన్నారు. మతం చిచ్చు రేపడానికి టిటిడిని ఒక సాధనంగా వాడుకుంటున్నారని చెప్పారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారిపై గౌరవ హత్యలు పేరుతో సొంత కుటుంబ సభ్యులనే హత్యలు చేస్తుంటే దీని బలపరుస్తారా లేక వ్యతిరేకిస్తారా అనేది స్పష్టం చేయాలన్నారు. మతోన్మాద సంస్థలు రాజ్యాధికారాన్ని సొంతం చేసుకోవడానికే హిందూ మతాన్ని వాడుకుంటున్నారని చెప్పారు. హిందూ మతంపై వాళ్లకు అభిమానం లేదన్నారు. అణగారిన కులాలను అణగదొక్కడానికి, అగ్రకులాల దురహంకారాన్ని కొనసాగించడానికి, నశించిపోయిన ఫ్యూడల్ వ్యవస్థను పునరుద్ధరించడానికి మాత్రమే ఆసక్తిని చూపిస్తున్నారని చెప్పారు. అలాంటి శక్తులను అణగదొక్కి కుల వ్యవస్థను మిగతా 7లో

గురుకుల విద్యార్థి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం ఎస్.ఎం.పురం రెసిడెన్షియల్ స్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థి ముద్దాడ దిలీప్ (15) శుక్రవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం... ప్రతిరోజూ ఉదయం 4.30 గంటలకు నిర్వహించే స్టడీ అవర్‌కు జలుమూరు మండలం పర్లాంమాకివలసకు చెందిన దిలీప్ హాజరు కాలేదు. దీంతో, ప్రిన్సిపల్ గణస్వామి... దిలీప్‌ను పిలవాలని విద్యార్థులకు చెప్పగా, వారు వెళ్లే సరికి గదిలో లేడు. అన్ని గదులూ వెతకగా, డార్మిటరీ వెలుపల వైపు సన్‌షేడ్ హుక్‌కు నైలాన్ తాడుతో ఉరి వేసుకుని విగతజీవిగా వేలాడుతూ ఉన్నాడు. చదువుతోపాటు ఆటపాటల్లో చురుగ్గా ఉండే తమ కుమారుడు ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాదని, గతంలో పాఠశాలలో విద్యార్థి ఆత్మహత్య ఘటనలో సాక్షిగా ఉన్న కారణంగా హత్య చేసి ఉంటారని దిలీప్ తల్లిదండ్రులు వాసుదేవరావు, లక్ష్మి ఆరోపించారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాపు చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు సిహెచ్.రాజు, చంటి డిమాండ్ చేశారు.

రాష్ట్రానికి 8 కేంద్రీయ విద్యాలయాలు

- తెలంగాణకు 7 నవోదయ విద్యాలయాలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రానికి ఎనిమిది కేంద్రీయ విద్యాలయాలను, తెలంగాణకు ఏడు నవోదయ విద్యాలయాలను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన శుక్రవారం నాడిక్కడ జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఈమేరకు నిర్ణయం తీసుకుంది. మొత్తంగా 19 రాష్ట్రాల్లో 85 కొత్త కేంద్రీయ విద్యాలయాలకు కేంద్ర మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో అనకాపల్లి, వలసపల్లె (చిత్తూరు జిల్లా, మదనపల్లె మండలం), పాలసముద్రం (శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం), తాళ్లపల్లి (గుంటూరు జిల్లా మాచర్ల మండలం), నందిగామ (కృష్ణా జిల్లా), రొంపిచర్ల (గుంటూరు జిల్లా నరసరావుపేట డివిజన్), నూజివీడు (ఏలూరు జిల్లా), ఢోన్ (నంద్యాల)లో కేంద్రీయ విద్యాలయాలను ఏర్పాటు చేయనున్నారు.

అరుణాచల్‌ప్రదేశ్ (1), అస్సోం (1), ఛత్తీస్‌గఢ్ (4), గుజరాత్ (3), హిమాచల్‌ప్రదేశ్ (4), జమ్ముకాశ్మీర్ (13), జార్ఖండ్ (2), కర్ణాటక (3), కేరళ (1), మధ్యప్రదేశ్ (11), మహారాష్ట్ర (3), ఢిల్లీ (1), ఒడిశా (8), రాజస్థాన్ (9), తమిళనాడు (2), త్రిపుర (2), ఉత్తరప్రదేశ్ (3), ఉత్తరాఖండ్ (4)లో కొత్త కేంద్రీయ విద్యాలయాలను ప్రారంభించనున్నారు. కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాలో కేంద్రీయ విద్యాలయం విస్తరణకూ కేబినెట్ ఆమోదం తెలిపింది. మొత్తం ఈ 86 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు 2025-26 నుంచి ఎనిమిదేళ్లలో రూ.5,872.08 కోట్లు ఖర్చు చేయనున్నారు.

తెలంగాణతోపాటు దేశవ్యాప్తంగా ఏడు రాష్ట్రాల్లో 28 కొత్త నవోదయాలను ఏర్పాటు చేయనున్నారు. అరుణాచల్‌ప్రదేశ్(8), అస్సోం (6), మణిపూర్ (3), కర్ణాటక (1), మహారాష్ట్ర (1), పశ్చిమ బెంగాల్ (2) నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేస్తారు. మొత్తం ఈ 28 నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు 2024-25 నుంచి 2028-29 మధ్య రూ.2,359.82 కోట్లు ఖర్చు చేయనున్నారు.

ఢిల్లీ మెట్రో నాలుగో విడత ప్రాజెక్టుకు ఆమోదం

ఢిల్లీ మెట్రో నాలుగో విడత ప్రాజెక్టుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రిథాలా నుండి కుండ్లీ వరకు 26.468 కిలోమీటర్ల మేర ఈ మెట్రో ప్రాజెక్టు నిర్మిస్తారు. దేశ రాజధాని, పొరుగున ఉన్న హర్యానా మధ్య కనెక్టివిటీని మరింత మెరుగుపరుస్తుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ ప్రాజెక్టు పూర్తి వ్యయం రూ.6,230 కోట్లతో ఢిల్లీ మెట్రో రైలు కార్పొరేషన్ (డిఎంఆర్‌సి) అమలు చేస్తుంది.

కుప్పంకు రూ.110 కోట్లతో డ్రెయినేజీ పనులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చిత్తూరు జిల్లాలోని కుప్పం నియోజకవర్గంలో 451 ఆవాసాల్లో డ్రెయినేజీ పనుల కోసం రూ.110.21 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషన్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. నియోజకవర్గం పరిధిలోని కుప్పం, గుడిపల్లె, శాంతిపురం, రామకుప్పం మండలాల్లో మొత్తం 451 పనులకు గానూ రూ.110.21 కోట్లకు సంబంధించి గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్యశాఖ ఇఎన్‌సి ప్రతిపాదనలను పరిశీలించిన ప్రభుత్వం ఈ పనులకు పరిపాలనా ఆమోదం తెలిపింది. ఈ పనులకు పురోగతి ఆధారంగా చెల్లింపులు చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.

జాతీయ స్థాయిలో ఉత్తమ పంచాయతీగా ముప్పాళ్ల

- 11న రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకోనున్న సర్పంచ్ వీరమ్మ

ప్రజాశక్తి - నందిగామ (ఎన్‌టిఆర్ జిల్లా)

ఎన్‌టిఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్ల జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైందని ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ నాంచారయ్య తెలిపారు. సామాజిక న్యాయం, సామాజికంగా సురక్షితమైన పంచాయతీ విభాగంలో ముప్పాళ్ల గ్రామ పంచాయతీ ఆంధ్రప్రదేశ్ నుండి జాతీయ స్థాయిలో ఉత్తమంగా నిలిచింది. తద్వారా దీన్ దయాల్ ఉపదియా పంచాయతీ సథత్ వికాస్ పురస్కారాన్ని దక్కించుకుంది. ఈ నెల 11న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో రాష్ట్రపతి చేతుల మీదగా గ్రామ పంచాయతీ సర్పంచ్ కుసుమరాజు వీరమ్మ అవార్డు అందుకోనున్నారు. అవార్డు కింద ప్రశంసాపత్రం, కోటి రూపాయల నగదు బహుమతి ప్రదానం చేసి సత్కరిస్తారు. ఈ అవార్డు దక్కడానికి సర్పంచ్ వీరమ్మ, గ్రామ కార్యదర్శి జి.సాయిరాం కృషి కారణమని గ్రామస్తులు అభినందించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

డిప్యూటీ స్పీకరు రఘురామకు కేబినెట్ హోదా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

శాసనసభ డిప్యూటీ స్పీకరు కనుమూరు రఘురామ కృష్ణరాజుకు ప్రభుత్వం కేబినెట్ హోదా కల్పించింది. ఈ మేరకు శుక్రవారం జిఓ ఆర్‌టి నెంబరు 2102ను విడుదల చేసింది. ఇప్పటి వరకు డిప్యూటీ స్పీకరు పదవి సహాయ మంత్రి కేడర్‌లో ఉండగా, ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయంతో రఘురామకు కేబినెట్ హోదా దక్కినట్లయ్యింది.

2025 సాధారణ, ఆప్షన్ సెలవుల కేలండర్ విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

2025 సంవత్సరం ప్రభుత్వ కార్యాలయాలకు సాధారణ, ఆప్షన్ సెలవుల కేలండర్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు శుక్రవారం జిఓ ఆర్‌టి నెంబరు 2115ను విడుదల చేసింది. జనరల్ హాలిడేస్ (ఫెస్టివల్స్) 23 రోజులుగా పేర్కొన్నారు. రిపబ్లిక్ డే, ఉగాది, శ్రీరామనవమి, మొహరం పండగలు ఆదివారం వచ్చినట్లు తెలిపారు. ఆప్షనల్ హాలిడేస్‌ను 21 రోజులు సెలవు దినాలుగా ప్రకటించగా, మహాలయ అమావాస్య, ఈద్ ఇ గడీర్ సెలవులు ఆదివారాలు వచ్చినట్లు జిఓలో పేర్కొన్నారు.

గేదెను ఢీకొన్న వందే భారత్ రైలు

- గేదె మృతి.. ఊడిపోయిన ట్రైన్ ముందు భాగం ప్యానెల్

ప్రజాశక్తి- విజయనగరం కోట

విజయనగరం నుంచి భువనేశ్వర్ వెళ్తున్న వందేభారత్ రైలు శుక్రవారం సాయంత్రం విజయనగరం జిల్లా నెల్లిమర్ల రైల్వేస్టేషన్ సమీపాన ట్రాక్‌పైకి వచ్చిన గేదెను ఢీకొంది. ఈ ఘటనలో గేదె మృతి చెందగా, రైలు ముందు భాగంలో ఉన్న ప్యానెల్ ఊడిపోయింది. సాయంత్రం 4.20 గంటల సమయంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. దీంతో సగం విడిపోయిన ప్యానెల్‌ను రైల్వే సిబ్బంది స్థానికులు, సమీపంలోని వైఎస్‌ఆర్ కాలనీలో ఉంటున్న ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థుల సహాయంతో ట్రైన్‌కు కట్టేందుకు ప్రయత్నించారు. సాధ్యం కాకపోవడంతో రైలు లోపల ఉంచారు. ఈ నేపథ్యంలో సుమారు అరగంట పాటు రైలు నిలిచిపోయింది. రైలు ఢీకొని పశువులు చనిపోవడం చూశాం గాని, ఇలా రైలు పార్టులు ఊడిపోవడం విచిత్రంగా ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

నత్త నడకన రిజిస్ట్రేషన్లు

లక్ష్యానికి దూరంగా ఆదాయం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్రంలో భూముల రిజిస్ట్రేషన్లు నత్తనడకన సాగుతున్నాయి. భారీ ఆదాయంపై ప్రభుత్వం ఆశలు పెంచుకున్నప్పటికీ అనేక ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్లు తగ్గిపోతుండటం చర్చనీయాంశంగా మారింది.

ఆర్థిక రాజధానిగా ఉన్న విశాఖపట్నంలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. అమరావతిలో కొంత మెరుగ్గా ఉన్నా అదికూడా లక్ష్యాలకు అనుగుణంగా లేదు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.13,500 కోట్లవరకు ఆదాయం సమకూర్చుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకుంది. అయితే అక్టోబర్ వరకు రూ. 4,332 కోట్లు మాత్రమే వచ్చినట్లు సమాచారం. 2022-23లో 26 లక్షలకు పైగా రిజిస్ట్రేషన్లు జరగ్గా, ఈ ఏడాది అక్టోబర్ వరకు కేవలం 10 లక్షల వరకు మాత్రమే రిజిస్ట్రేషన్లు చోటుచేసుకున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు రు. 5,168కోట్లు ఆదాయం వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు.

ఇక జిల్లాల వారీగా చూస్తే రాష్ట్రంలోనే అతి పెద్ద నగరంగా ఉన్న విశాఖలో రిజిస్ట్రేషన్లు తిరోగమనంలో కనిపిస్తున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో విశాఖ పరిధిలో రు. 1,526 కోట్లు ఆదాయం వస్తుందని అంచనా వేయగా, సెప్టెంబర్ వరకు రు 747 కోట్లు వస్తాయని అంచనా వేశారు.

అయితే కేవలం 58 కోట్లు మాత్రమే ఆదాయం రావడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అదే గతేడాది సెప్టెంబర్ వరకు 134 కోట్లు సమకూరింది. అంటే గత ఏడాది కన్నా 56 శాతం తక్కువ ఆదాయం వచ్చినట్లు తేలింది. అమరావతి రాజధాని పరిధిలో గత ఏడాది 112 కోట్లు ఆదాయం సమకూరగా, ఈ ఏడాది 257 కోట్లు రావడం విశేషం.

ఇతర రాష్ట్రాలతో పోల్చితే తక్కువే

ఈ ఏడాది తొలి త్రైమాసికంలో వచ్చిన ఆదాయాన్ని ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే తక్కువగానే కనిపిస్తోంది. గతేడాది జూన్‌కు, ఈ ఏడాది జూన్ వరకు ఆదాయాన్ని పరిశీలిస్తే రాష్ట్రం 23 శాతం మైనస్‌లో ఉంది. గత ఏడాది 2,403 కోట్లు రాగా, ఈ ఏడాది జూన్ వరకు 1,819 కోట్లు మాత్రమే వచ్చినట్లు తేలింది. కర్నాటక 35 శాతం, మహారాష్ట్ర 22 శాతం, తమిళనాడు 13 శాతం ఎక్కువ ఆదాయంతో ముందంజలో ఉన్నాయి.

రిజిస్ట్రేషన్ల ద్వారా నెల వారీ వచ్చిన ఆదాయం వివరాలు (రూ. కోట్లలో)

నెల	2023-24	2024-25
ఏప్రిల్	669	663
మే	937	583
జూన్	797	573
జూలై	816	741
ఆగస్టు	842	851
సెప్టెంబర్	816	570
అక్టోబర్	292	352
మొత్తం	**5,169**	**4,333**

కడప ఐటిఐ సర్కిల్ వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

ఎపిజిబి ప్రధాన కార్యాలయాన్ని తరలించొద్దు

- సిపిఎం, ఎపి ప్రయివేట్ స్కూల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు (ఎపిజిబి) ప్రధాన కార్యాలయం తరలింపు రాయలసీమ ప్రజల ఆత్మాభిమానాన్ని దెబ్బతీసినట్టేనని ఎపి ప్రయివేట్ స్కూల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ లెక్కల జోగిరామిరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. కడప ఐటిఐ సర్కిల్ వద్ద సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ, నిరసన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెనుకబడిన రాయలసీమకు కొత్త పరిశ్రమలు తీసుకురావాల్సింది పోయి ఉన్న కార్యాలయాలను తరలించడం దుర్మార్గమన్నారు. ఎపిజిబి ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన సేవలు అందిస్తోందని వివరించారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులందరూ క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బ్యాంకును, ప్రధాన కార్యాలయాన్ని ఇక్కడి నుంచి తరలించకుండా చూడాలని కోరారు. బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని తరలించడానికి చేస్తోన్న ప్రయత్నాలు విరమించకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం కడప నగర కార్యదర్శి రామమోహన్, కమిటీ సభ్యులు కామానూరు శ్రీనివాసులురెడ్డి, దస్తగిరిరెడ్డి, రామకృష్ణారెడ్డి, సిపిఐ నాయకులు సావంత్ సుధాకర్, కృష్ణారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరంలో మృత్యువాత పడుతున్న గొర్రెలు

- పెంపకందార్లను ఆదుకోవాలని రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విజయనగరం జిల్లాలో ఇటీవల గొర్రెలు మృత్యువాత పడుతున్న ఘటనలు వరుసగా చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. జలాల కలుషితం కారణంగా చనిపోయాయా? లేదా పైర్లపై పిచికారి చేసిన పురుగు మందుల వల్ల చనిపోయాయా? జీవాలకు కొత్త జబ్బులేమైనా వచ్చాయా? అనేది అంతుచిక్కడం లేదు. అకారణంగా జీవాలు చనిపోవడంతో వాటి పెంపకందార్లు తీవ్రంగా నష్టపోయారు. ఈ నేపథ్యంలో జీవాల పెంపకం దార్లను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు మేరకు పశుసంవర్ధక శాఖ మంత్రి కె అచ్చెన్నాయుడుకు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం లేఖ రాశారు. కత్తెర పురుగు, కొమ్ము పురుగు ఆశించిన పైర్ల కంకులను రైతులు కత్తిరించివేయగా..వాటిని జీవాలు మేసినట్లు, ఆ తర్వాత అవి చనిపోయినట్లు ప్రాథమికంగా కథనాలు వస్తున్నాయని పేర్కొన్నారు. అయితే ఈ రకమైన సంఘటనలు జిల్లాలో వరుసగా చోటుచేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత పది రోజుల వ్యవధిలో గంట్యాడ మండలం బుడతనాపల్లి, బొండపల్లి మండలం రైంద్రము, నెల్లిమర్ల మండలం పెద్ద బోరాడుపేట గ్రామాల్లో వందకు పైగా గొర్రెలు ఇలా మృత్యువాత పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. గొర్రెలు చనిపోవడంతో నష్టాలపాలైన పెంపకందార్లను తక్షణమే పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. ఈ ఘటనలపై దర్యాప్తు చేపట్టి కారణాలను కనుగొనాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మహిళా రక్షణ సామాజిక బాధ్యతగా ఉండాలి

- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మధరావు
- సమానత్వం కోసం 'సేఫ్' 1 కె వాక్ ర్యాలీ

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మధరావు, ఐలు నేత సుంకర రాజేంద్ర ప్రసాద్. 'సేఫ్' ఆధ్వర్యాన విజయవాడలో 1 కె వాక్ ర్యాలీలో సిద్ధార్థ మహిళా కళాశాల కళా బృందం విన్యాసాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

సమాజంలో ప్రతి మహిళనూ కాపాడుకోవడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మధరావు కోరారు. ముఖ్యంగా చిన్నారులపై జరుగుతున్న హింసపై ప్రతి ఒక్కరూ స్పందించాలన్నారు. మహిళలపై హింసను వ్యతిరేకిస్తూ స్టెప్ ఎహెడ్ ఫర్ ఈక్వాలిటీ (సేఫ్) ఆధ్వర్యంలో విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి సిద్ధార్థ మహిళా కళాశాల వరకు శుక్రవారం 1కె వాక్ నిర్వహించారు. మహిళలపై హింస నిర్మూలన దినోత్సవం, మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మహిళల సమానత్వం కోసం చేపట్టిన ఈ వాక్ ర్యాలీని జస్టిస్ కె.మన్మధరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ శిక్షాస్మృతితోపాటు కేంద్రం తీసుకొచ్చిన భారతీయ న్యాయ సంహితలో ఉన్న కఠినమైన చట్టాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రముఖ సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మహిళల రక్షణ సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. సమానత్వ భావజాలాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. సిద్ధార్థ మహిళా కళాశాల కళాబృందం వాయిద్యాలతో చేసిన భేరి ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో 'సేఫ్' బాధ్యులు జి.వాణి, కె.స్వరూప రాణి, బి.జ్యోతి, సిద్ధార్థ మహిళా కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ టి.విజయలక్ష్మి, వేమూరి సత్యవతి, ఉషారాజా, సిహెచ్ ఉషారాణి, ఎ.కుమారి, రత్నకుమారి, రత్నలక్ష్మి, ఉషారాజా, సుంకర అనీష్, చెన్నుపాటి ఉషారాణి, కావూరి సత్యవతి, అరసవిల్లి సంధ్య, జి.నారాయణరావు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

అల్లు అర్జున్‌తో పాటు అధికారులపై చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పుష్ప-2 సినిమా విడుదల సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) కు న్యాయవాది రవికుమార్ శుక్రవారం ఫిర్యాదు చేశారు. పోలీస్ యాక్ట్ కింద ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా నిర్వాహకులు ప్రీమియర్ షో ఏర్పాటు చేశారని ఆయన పేర్కొన్నారు. సరైన రక్షణ చర్యలు తీసుకోనందువల్ల ప్రాణనష్టం జరిగిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. న్యాయవాది ఫిర్యాదును ఎన్‌హెచ్‌ఆర్‌సి విచారణకు స్వీకరించింది. "సంధ్య థియేటర్ యాజమాన్యం భద్రతా ఏర్పాట్లు పాటించకపోవడంతో పాటు రద్దీని నియంత్రించలేకపోయింది. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృతిచెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.ఐదు కోట్ల పరిహారం ఇవ్వాలి. నటుడు అల్లు అర్జున్‌తో పాటు సంబంధిత ప్రభుత్వ అధికారులపైనా చర్యలు తీసుకోవాలి" అని రవికుమార్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

భావితరాలకు సంస్కృతి, సంప్రదాయాలను అందించాలి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దేశ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని కేంద్ర పర్యాటకశాఖ సహాయ మంత్రి సురేష్ గోపి పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, పర్యాటక, సాంస్కృతిక శాఖలు సంయుక్తంగా నిర్వహించిన 'కృష్ణవేణి సంగీత నీరాజనం' తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి పాల్గొన్న సురేష్ గోపి మాట్లాడుతూ.. సంగీతానికి ప్రపంచం నలుమూలల నుంచి ప్రజలను ఆకర్షించే శక్తి ఉందన్నారు. కర్ణాటక సంగీతంలో అనాదిగా వస్తున్న సంప్రదాయాలను, తెలుగు సంస్కృతికి, సాహిత్యానికి ఉన్న అనుబంధాన్ని చాటిచెప్పే ఉత్సవం కృష్ణవేణి సంగీత నీరాజనం అని చెప్పారు. చెప్పారు.

Chola Enter a better life

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్ చిరునామా : చోళా క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరువికా ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032

ఇ-వేలం విక్రయ నోటీసు (ఇ-బిడ్డింగ్ అమ్మకం ద్వారా మాత్రమే)

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) మరియు 9(1) క్రింద స్థిరాస్తి సెక్యూర్డ్ అసెట్స్ యొక్క విక్రయ నోటీసు

దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టినట్లు **సాధారణంగా ప్రజలకు** మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారు(లు) **కాలమ్ (సి)**లో దిగువ వివరించిన స్థిరాస్తు(లు) తనఖాపెట్టబడిన/ఛార్జ్‌చేయబడిన **కాలమ్ (ఎ)**లో చూచించబడినవి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు వసూలు చేయబడింది. చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా **కాలమ్ (డి)**లో వివరించిన విధంగా **స్వాధీనం** తీసుకున్న దాన్ని ఇకపై **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటార్ తాకట్టు ఆస్తులు **"ఎక్కడ ఉన్నాయో అక్కడే", "ఏమి ఉన్నాయో వాటినే ", మరియు "ఏది ఉంటే అదే"** పద్ధతి లో ఇ-వేలం ద్వారా విక్రయించబడతాయి. వివరాలు క్రింది విధంగా ఉన్నాయి : రుణగ్రహీత/తనఖాదారు(లు)/చట్టపరమైన వారసులు, చట్టపరమైన ప్రతినిధులు **(తెలిసిన లేదా తెలియకపోయినా)**, కార్యనిర్వాహకు(లు), నిర్వాహకు(లు), సంబంధిత రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు) (మరణించినప్పటి నుండి) వారికి నోటీసు ఇవ్వడమేమనగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) కింద **కాలమ్ (ఎ)**లో సూచించబడిన కేస్ కావచ్చు. ఈ-వేలం వివరణాత్మక నియమాలు మరియు షరతుల కోసం **చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటార్ అందించిన వెబ్‌సైట్ **https://www.cholamandalam.com & www.auctionfocus.in** లింక్‌ను దయచేసి చూడండి.

క్ర సం.	[A] లోన్ అకౌంట్ నం. రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/ హామీదారు(లు) పేర్లు	[B] ఓ/ఎస్ కారణంగా రికవర్ అయిన బకాయిలు (సెక్యూర్డ్ డెబ్ట్స్)	[C] స్థిరాస్తి / సెక్యూర్డ్ అసెట్ వివరణ	[D] [illegible]	[E & F] రిజర్వు ధర (రూ.లో) / బయానా మొత్తం (రూ.లో)	[G] వేలం తేది మరియు సమయం
1.	లోన్ అగ్రిమెంట్ నం. : **HL02NUK000023196** 1. శ్రీ/శ్రీమతి చిమ్మ రామారావు 2. శ్రీ/శ్రీమతి చిమ్మ అంజలి, ఇరువురి చిరునామా : డో.నం.2-154, సందువారి పాలెం, దర్శి, ప్రకాశం, రామాలయం వద్ద, కనిగిరి-523247. **ఇక్కడ కూడా :** ఎస్‌వై.నం.68/1బి1, దర్శి గ్రామం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా (ఎపి), గణేష్ గుడి వద్ద కనిగిరి-523247.	04.12.2024 నాటికి బకాయి రూ. 20,79,658/- (ఇరవై లక్షల డెభై తొమ్మిది వేల ఆరు వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే)	ప్రకాశం జిల్లా, మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా, దర్శి ఉపజిల్లా, దర్శి మండలం, దర్శి మున్సిపల్ పరిధి, దర్శి గ్రామం వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ డో.నం.68/1బి1, బయట ఎ.లు. 0-16 సెంట్లు., బయట ఎ.లు. 3-54 సెంట్లు. వార్డు 14, ఎన్.ఎస్.పి.కాలనీ, పుచ్చలమిట్ట రెసిడెన్షియల్ కాలనీ సైట్ పరిధి 183-33 చ.గ.లు. (తూర్పు వైపు మార్గానికి ఇబ్బంది లేకుండా) తో గ్రౌండ్ మరియు ఒకటవ ఆర్.సి.సి. ఇంట్లో ప్లింత్ ఏరియా 2024 చ.అ.లు. తో విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నం. 4133101014716 తో పాటు అన్నీ ఫిక్చర్లు మరియు ఫిట్టింగులు. **హద్దులు : తూర్పు** : 20 లిం.లు. వెడల్పు బజారు 27'-9", **దక్షిణం** : ముల్ల మహబూబ్ బాష ఆస్తి 60'-0", **పడమర** : వెన్నపూస సుబ్బారెడ్డి ఆస్తి 27'-3", **ఉత్తరం** : తిరుమల నారాయణ ఆస్తి 60'-0".	[illegible]	రూ. 28,80,000/- (ఇరవై ఎనిమిది లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే) / రూ. 2,88,000/- (రెండు లక్షల ఎనభై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే)	24.12.2024, మ. 02.00 గం.ల నుండి సా.04.00 గం.ల వరకు (ప్రతి ఒక్కటి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులు టెండర్ పత్రం యొక్క నిబంధనలు)

- తనిఖీ తేదీ మరియు సమయం : 20.12.2024
- కనిష్ట బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం : 10,000/-
- బిడ్/ఇఎమ్‌డి/పాల్గొనడానికి అభ్యర్థన లేఖ సమర్పణ కొరకు చివరి తేది : 23.12.2024, సా 05.00 గం.లకు ముందు

రుణ ఒప్పందం పరంగా చెల్లింపు తేదీ వరకు చెల్లింపు మరియు/లేదా దాని రియలైజేషన్ వరకు వర్తించే తదుపరి వడ్డీతో కలిపి, యాదృచ్ఛిక ఖర్చులు, ఖర్చులు, ఛార్జీలు మొదలైనవి.

ఆస్తి తనిఖీకి సంబంధించిన ఏదైనా సహాయం కోసం లేదా బిడ్ పత్రాన్ని పొందడం కోసం మరియు ఏదైనా ఇతర ప్రశ్నల కోసం దయచేసి చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అఫీషియల్ **శ్రీ రాజోలు సాయి కిషోర్, అతని మొ.నం.9603972369, ఇ-మెయిల్ ఐడి : rajolusai@chola.murugappa.com/ శ్రీ మహ్మద్ అబ్దుల్ క్వావి, మొ.నం.7305990872** ద్వారా సంప్రదించవచ్చు. **చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి జ్ఞానం మరియు సమాచారం ప్రకారం పైన పేర్కొన్న స్థిరాస్తులు/సెక్యూర్డ్ అసెట్స్‌కు సంబంధించిన భారాలు లేవు.

తేదీ : 06.12.2024
ప్రదేశం : ప్రకాశం, ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి,
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్,

దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న అయోధ్యరామ్

'ఉక్కు'పై మౌనం తగదు

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణపై తెలుగు రాష్ట్రాల ఎంపీలు మౌనం వహించడం తగదని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో - కన్వీనర్ జె.అయోధ్యరామ్ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 1394వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నాయకులు, కార్యకర్తలు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ నెల 3న పార్లమెంట్ సాక్షిగా ఎంపి కీర్తి ఆజాద్ విశాఖ ఉక్కు కర్మాగారంపై వేసిన ప్రశ్నకు రాతపూర్వకంగా కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డి.కుమారస్వామి సమాధానమిచ్చారని, దానిలో ప్రయివేటీకరణ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన స్పష్టంగా చెప్పారని గుర్తు చేశారు. ఇంత జరుగుతున్నా తెలుగు రాష్ట్రాల ఎంపీలు మౌనం దాల్చడం ఎంత మాత్రమూ తగదన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని, కార్మికులు చేస్తోన్న ఉద్యమాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జులై 11న ఉక్కు శాఖ మంత్రి ప్లాంట్‌కు విచ్చేసి కర్మాగారం పరిరక్షణపై చేసిన ప్రకటన నీటి మీద రాతలేనా ? అని ప్రశ్నించారు. శాసన మండలిలో ఉక్కుపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు చేసిన ప్రసంగాలపై నమ్మకాన్ని కోల్పోయిన పరిస్థితి నేడు నెలకొందన్నారు. ప్రస్తుతం సిఎం చంద్రబాబు విశాఖ పర్యటనలో ఉన్నందున తక్షణమే ఉక్కుపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ పూర్తి స్థాయిలో ఉత్పత్తి చేయడానికి అవసరమైన చర్యలను కేంద్ర ప్రభుత్వం చేపట్టే విధంగా ఒత్తిడి చేయాలని కోరారు. స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వైటి.దాస్, యు.రామస్వామి మాట్లాడుతూ కార్మికుల పట్ల నిరంకుశ విధానాలు తగవన్నారు. పిఎఫ్, ఎస్‌ఎబిఎఫ్, జీతాలు, త్రిఫ్ట్‌కు ఇవ్వాల్సిన రూ.1033 కోట్లను చెల్లించకుండా యాజమాన్యం దారుణంగా వ్యవహరిస్తోందన్నారు. తక్షణమే ఆ వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీనివాసరాజు, బి.అప్పారావు, టివికె.రాజు, కె.గంగాధర్, మరిడయ్య, దుర్గాప్రసాద్, ఎ.శ్రీనివాస్, విడివి.పూర్ణచంద్రరావు, సూర్యనారాయణ, వేణు, పి.రామారావు, యు.వెంకటేశ్వర్లు, డిసిహెచ్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మత్స్యకారుల ఆందోళనకు సిపిఎం మద్దతు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కాలుష్యానికి వ్యతిరేకంగా మత్స్యకారులు చేస్తున్న ఆందోళనకు సిపిఎం మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాకినాడ జిల్లా, ఉప్పాడ కొత్తపల్లి మండలం, పొన్నాడ పంచాయతీ పరిధిలోని కోనపాపపేట గ్రామంలో అరబిందోకి చెందిన మందుల తయారీ సంస్థ లైఫ్‌ష్యూ సముద్రంలో పైపులైన్ వేయడం వల్ల కాలుష్యం విడుదలై చేపల ఉత్పత్తి తగ్గిపోతోందని. చేపల వేటకు ఉపయోగించే వలలు పైపులైన్ల వల్ల దెబ్బతింటున్నట్లు ఆయన తెలిపారు. ఫలితంగా మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులుకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యపై ఏడాది కాలంగా మత్స్యకారులు వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని కాలుష్యానికి కారణమైన పైపులైన్‌ను తొలగించడంతోపాటు, నష్టపోయిన మత్స్యకారులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ ఉందని అధికారులు మత్స్యకారుల ఆందోళనలు విరమింపజేసి 6 నెలలవుతున్నా సమస్య పరిష్కారానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఎన్నికల సమయంలో సమస్య పరిష్కరిస్తామని జనసేన నాయకులు పవన్ కల్యాణ్ హామీ ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సమస్య పరిష్కారానికి నోచుకోకపోవడంతో మత్స్యకారులు మరోమారు ఆందోళనకు దిగినట్లు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులతో చర్చించి సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

భావితరాలకు స్ఫూర్తి దాత అంబేద్కర్

- గవర్నర్, సిఎం, జగన్, రఘురామ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా గవర్నర్, సిఎం, మాజీ సిఎం, డిప్యూటీ స్పీకర్ నివాళులర్పించారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ నివాళులర్పించారు. సిఎం చంద్రబాబు విశాఖలోని టిడిపి కార్యాలయంలో నివాళులర్పించారు. బడుగు, బలహీనవర్గాల సముద్ధరణకు ఆజన్మాంతం పాటుపడిన అంబేద్కర్ ఎంతో మందికి ఆదర్శప్రాయుడని ఎక్స్‌లో సిఎం ట్వీట్ చేశారు. దళిత జాతి తలెత్తుకుని గౌరవంగా నిలిచేలా చేసిన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన చూపిన బాటలో నిరంతరం ముందుకు సాగాలని, ఆయన వర్ధంతి సందర్భంగా ఈ సంకల్పం ప్రతి ఒక్కరూ తీసుకోవాలని, అదే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. మంగళగిరిలోని టిడిపి కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు ఎమ్ఎ షరీఫ్, కౌన్సిల్ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ నేతృత్వంలో అంబేద్కర్‌కు నివాళులర్పించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని ఆయన నివాసంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు నివాళులర్పించారు. సామాజిక విప్లవ దార్శనికుడు, రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర బిఆర్ అంబేద్కర్‌కు ఆ పార్టీ నాయకులు వి గురునాథం, కొలనుకొండ శివాజీ, నరహరిశెట్టి నరసింహారావు, అన్సారి తదితరులు నివాళులర్పించారు. అసెంబ్లీ సమావేశ మందిరంలో డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు... అంబేద్కర్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఎస్ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు. సచివాలయంలో సిఎం ముఖ్యకార్యదర్శి ఎం రవిచంద్ర.. అంబేద్కర్‌కు నివాళులర్పించారు.

పట్టాభిపురం ఎస్ఐకు వినతిపత్రం అందిస్తున్న అంబటి రాంబాబు, వైసిపి నాయకులు

లోకేశ్ ప్రోత్సాహంతోనే అభ్యంతరకర సందేశాలు

- మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపణ
- టిడిపి నేతలపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

నారా లోకేశ్ ప్రోత్సాహంతోనే తమపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడుతున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. తమను అవమానపరిచే విధంగా సోషల్ మీడియాలో పెట్టిన అసభ్యకర పోస్టులపై గుంటూరు పట్టాభిపురం పోలీసు స్టేషన్‌లో ఆయన శుక్రవారం ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గతంలో అనేకమార్లు టిడిపి నాయకులపై ఫిర్యాదులు చేసినా ఎటువంటి చర్యలూ లేవన్నారు. తమ పార్టీ అధ్యక్షుడిపై పోస్టులు పెడితే చూస్తూ ఊరుకోవాలా? తప్పుడు ప్రచారం చేస్తే మా మనోభావాలు దెబ్బతినవా? అని నిలదీశారు. టిడిపి నేతల ఖాతాల నుంచే పోస్టులు పెడుతున్నారని ఆధారాలతో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని తెలిపారు. గత ప్రభుత్వంలో పెట్టిన పోస్టులపై ఇప్పుడు అరెస్టు చేస్తున్నారని, టిడిపి నాయకులు తమ నేతలపై పెడుతున్న పోస్టింగ్‌లపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు. యూట్యూబ్‌లో సీమరాజా అనే వ్యక్తి వైసిపి కండువా వేసుకుని తమను తిడుతున్నారని, అతనిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. టిడిపి అధికారిక ట్విట్టర్ ఖాతా ద్వారా మాజీ సిఎం జగన్‌పై అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ పార్టీ నాయకులు మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, నూరి ఫాతిమా పాల్గొన్నారు.

తిరుపతి టు సింగపూర్ విమాన సర్వీసు ప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి నుంచి నేరుగా సింగపూర్‌కు విమాన సర్వీసు ప్రారంభమైంది. శుక్రవారం ఉదయం ఐదు గంటలకు ఎంఎస్ లక్స్ ఏవియేషన్ సంస్థ నిర్వహించిన తొలి విమానం రేణిగుంట ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరింది. ఈ సర్వీసు ద్వారా విదేశాల నుంచి శ్రీవారి దర్శనానికి వచ్చే యాత్రికుల ప్రయాణం మరింత సులభతరమవుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో అంతర్జాతీయ విమాన సర్వీసుల రాకపోకలే లక్ష్యంగా సౌకర్యాలు అందుబాటులోకి తెచ్చామని ఎయిర్‌పోర్టు డైరెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. ఇప్పటివరకూ శ్రీవారి దర్శనానికి సింగపూర్ వంటి దేశాల నుంచి వచ్చే యాత్రికులు చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ మీదుగా తిరుపతికి వచ్చే వారని, ప్రస్తుతం నేరుగా తిరుపతికి విమాన సర్వీసు ప్రారంభించడం వల్ల వారికి ఎంతో వెసులుబాటుగా ఉంటుందని తెలిపారు.

పుర వీధుల్లో అమ్మవారిని ఊరేగిస్తున్న అర్చకులు

వేడుకగా పంచమి తీర్థం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజైన శుక్రవారం పద్మావతి అమ్మవారి పంచమి తీర్థం (చక్రస్నానం) వేడుకగా జరిగింది. ఉదయం ఆలయ మాఢవీధుల్లో అమ్మవారిని ఊరేగించారు. తిరుపతి పురవీధులలో సారెను ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు ఆధ్వర్యంలో అలంకరించారు. నవంబర్ 28 నుంచి ప్రారంభమైన అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు పంచమి తీర్థంతో విజయవంతంగా ముగిశాయని ఇఒ శ్యామలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయ్యర్, చిన్న జీయ్యర్, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే పులివర్తి నాని తదితరులు పాల్గొన్నారు.

హామీలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

- విద్యుత్ ఛార్జీలు, నిత్యావసర ధరలు తగ్గించాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు
- పల్నాడు జిల్లా మహాసభ సందర్భంగా ర్యాలీ, బహిరంగ సభ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో టిడిపి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడంలేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు తెలిపారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో మూడు రోజులపాటు జరిగే సిపిఎం పల్నాడు జిల్లా మహాసభ సందర్భంగా శుక్రవారం పట్టణంలో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో బాబూరావు మాట్లాడుతూ.. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తామని, విద్యుత్ ఛార్జీలను పెంచబోమని, ఉచిత ఇసుక ఇస్తామని ఇచ్చిన హామీలు ఆచరణలో అమలు కావడం లేదన్నారు. విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజలపై ఎడాపెడా భారం మోపుతోందన్నారు. ఇచ్చిన హామీ మేరకు అదనపు ఛార్జీల పెంపును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీలు, ఉల్లిపాయలు, కూరగాయలు, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించకుండా తక్కువ ధరకు మద్యం సరఫరా చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం కాదు.. గ్యాస్ సిలిండర్ రూ.400కి ఇవ్వాలని కోరారు. వైసిపి హయాంలో బాదుడే బాదుడు అని ప్రచారం చేసిన టిడిపి కూటమి నాయకులు గత ప్రభుత్వం బాటలోనే పయనిస్తున్నారని తెలిపారు.

మహాసభ సందర్భంగా జరిగిన ర్యాలీలో సిహెచ్.బాబూరావు, వి.కృష్ణయ్య, గుంటూరు విజయ్‌కుమార్ తదితరులు

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వ్యవసాయ విద్యుత్‌కు మీటర్లను వ్యతిరేకరించిన టిడిపి ఇప్పుడు మోడీ ఆదేశాల మేరకు మళ్లీ స్మార్టు మీటర్లను బిగిస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో అదానీ ఇచ్చిన రూ.1700 కోట్ల లంచంపై చంద్రబాబు దాటవేత వైఖరి అవలంభిస్తున్నారని అన్నారు. ప్రజలకు నాణ్యమైన మద్యం ఇస్తున్నామని చెబుతున్న సిఎం చంద్రబాబు పేదలకు నాణ్యమైన రేషన్ బియ్యం ఇస్తామని ఎందుకు చెప్పడంలేదని నిలదీశారు. వైసిపి హయాంలో రూ.10 లక్షల కోట్ల అప్పు చేస్తే.. టిడిపి ఆరు నెలల్లో రూ.67 వేల కోట్ల అప్పులు చేసిందని తెలిపారు. కేంద్రం కూడా గత పదేళ్లలో రూ.150 లక్షల కోట్లు అప్పులు తెచ్చిందని పేర్కొన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, కె.హరికిషోర్ మాట్లాడుతూ రైతులు వినియోగించుకుంటున్న సాగు నీటికి కూడా మీటర్లు పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం యత్నిస్తోందన్నారు. పంట కాల్వల్లో నీటి వృథాను అరికట్టే పేరుతో నీటి వినియోగంపై నియంత్రణ తగదన్నారు. ఇటీవల 11,500 టిఎంసిల నీరు సముద్రంలోకి వృథాగా వెళ్లిందని, ఈ నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం లేదని తెలిపారు. రైతులు వినియోగించే నీటిపై నియంత్రణ ఏమిటని ప్రశ్నించారు. విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తామన్న టిడిపి ఆరు నెలలో రెండుసార్లు అదనపు భారం మోపిందని మండిపడ్డారు. రేషన్ బియ్యం అక్రమాల నియంత్రణ పేరుతో కాకినాడ పోర్టులో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సినిమా నటుడుగానే వ్యవహరించారే తప్ప దోషులపై ఇంత వరకు చర్యలు లేవని తెలిపారు. మహాసభలో భాగంగా స్థానిక ప్రకాష్‌నగర్‌లోని షాదీఖానాలో శని, ఆదివారాల్లో ప్రతినిధుల సభ జరగనుంది.

పారిశ్రామిక ప్రగతికి కృషి

- పెద్ద సంస్థలు ఉంటేనే ఎంఎస్ఎంఇలకు అవకాశాలు మెండు
- ఎంఎస్ఎంఇ ప్రొక్యూర్‌మెంట్, డెవలప్‌మెంట్ సమ్మిట్‌లో మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

రాష్ట్రంలో 15 శాతం పారిశ్రామిక ప్రగతి కోసం కృషి చేస్తున్నామని రాష్ట్ర సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రూ.1600 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని ఇచ్చేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేస్తోందని తెలిపారు. పెద్ద పరిశ్రమలు ఉంటేనే ఎంఎస్ఎంఇలకు అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. విశాఖలోని గీతం కాలేజీలో కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ (సిఐఐ) ఆధ్వర్యాన శుక్రవారం జరిగిన ఎంఎస్ఎంల ప్రొక్యూర్‌మెంట్, డెవలప్‌మెంట్ సమ్మిట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్థానిక ఎంఎస్ఎంఇలకు ప్రభుత్వ రంగ సంస్థలు, పెద్ద పరిశ్రమల ప్రొక్యూర్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చేలా ఈ సమ్మిట్ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ ద డూయింగ్ బిజినెస్‌లో భాగంగా మండల స్థాయిలో ఒక అసిస్టెంట్ ఐపిఒను నెలకొల్పాలని భావిస్తున్నామన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం క్రెడిట్ గ్యారెంటీ స్కీం ద్వారా ఎంఎస్ఎంఇలకు ఎలాంటి ఆస్తి ఆధారాల్లేకుండానే రూ.18 కోట్లు రుణాలు ఇచ్చిందని తెలిపారు. పారిశ్రామిక ఇన్సెంటివ్స్ చెల్లింపులకు కొంత వ్యవధి కావాలన్నారు. దేశంలో మంచి మార్కెట్ ఉందని వెల్లడించారు. నైపుణ్యాల కొరత వెంటాడుతోందన్నారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రభుత్వం రూ.500 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. వైజాగ్ పోర్టు ట్రస్టు మెటీరియల్ మేనేజర్ సిహెచ్ రాం ప్రసాద్ మాట్లాడుతూ దేశంలోని మేజర్ పోర్టుల్లోకెల్లా జెమ్ పోర్టల్ అమల్లో విశాఖ పోర్టు అగ్రస్థానంలో ఉందని అన్నారు. ఫిషింగ్ హార్బర్‌లో మునిగిపోయిన పదుల సంఖ్యలో బోట్లను ఎంఎస్ఎంఇల సహకారంతోనే పోర్టు బయటకు తీయగలిగిందని వివరించారు. హెచ్‌పిసిఎల్ సిఎండి తిరుగన్ మాట్లాడుతూ ఎంఎస్ఎంఇలకు 40 శాతం అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టర్బో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సుధాకర్ సుందర్ వెల్, విశాఖపట్నం బార్క్ అధికారి సంజయ్‌సింగ్ పాల్గొన్నారు.

పిటిఎంలో విద్యార్థుల సమస్యలు చర్చించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం నిర్వహించనున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (పిటిఎం) విద్యార్థుల సమస్యలు చర్చించే వేదికగా ఉండాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ కోరింది. ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావాన్ని ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె ప్రసన్నకుమార్, ఎ అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం వల్ల అధికారులు, ప్రభుత్వ పెద్దల ఉపన్యాసాలకే పరిమితం కాకుండా.. స్థానికంగా ఉన్న సమస్యలపై తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు చర్చించే వేదికలుగా ఉండాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ 117ను పూర్తిస్థాయిలో రద్దు చేసి ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న నాడు-నేడు పనులు పూర్తి చేయాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తమ పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలపై తల్లిదండ్రులు చర్చించాలని విజ్ఞప్తి చేశారు.

Regd. Office: Aluva, Kerala.

BGRR/Online Auction/2024-25 PUBLIC NOTICE GOLD AUCTION 05/12/2024

Notice is hereby given to the public in general and the account holders in particular that e-auction of the pledged gold ornaments in the below mentioned account/s will be conducted by Federal Bank Ltd, on 18-12-20 through online portal, https://gold.samil.in Interested buyers may log on to the auction portal or contact the Bank at contact@federalbank.co.in for further information. In case e-auction is not materialise for any reason on the date mentioned above, with respect any or all items of the pledged ornaments, Bank shall be conducting private sale of the items on any subsequent date/s without further notice.

Br. Gajuwaka: D.No:10-3-3, Kailash Nagar, 60 Feet Road, Old Gajuwaka, Visakhapatnam, Andhra Pradesh- 530 026, Ph No.0891-2709828 16876100108203,16876100108278. **Br. Guntur: D.No.6-14-36, 14th Lane, 1st Cross, Arundel Pet, Guntur, Andhra Pradesh- 522 002 Ph no. 0863-2332277 :-** 16716800016753,16716800017124,16716800017405. **Br. Kakinada: Ayyappa Towers(Phase II), D.No. 5-1-76, Main Road Kakinada, East Godavari - 533 001, Ph no.0884-2363611 :-** 16266800005406,16266800005646,16266800005836,16266800005885,162668000593 **Br. Vijayawada/Patamata: Door.No: 59-14-1/2, Below Sankar Netralaya Hospital, Myneni Centre, Patamata, Vijayawada- 520 010, Ph no.0866-24775442** 14606100283512,14606800009555,14606800012328,14606800012716,14606800015909. **Br. Visakhapatanam: D. No: 12-1-16, Naga Chambers, Walta Main Road, Vishakhapatnam- 530 002, Ph. 0891-2744377 :-** 12356800033773,12356800036552,12356800038574,12356800038632,123568000393 **Br. Rajahmundry: D No 35-2-1, Kepee Arcade, Kanchumarti vari Street, Opp Big Mosque, Rajamundry, East Godavari, Andhra Prades - 533 101 Ph: 91-883-2461457:-** 13416800005384,13416800005574,13416800005699,13416800005756,16416800005798. **Br. Tirupati: D.No.6-7-587, A K Nilayam, Sripuram Colony, Iskcon Road, Tirupati, Andhra Pradesh- 517 507 Ph: 91-877-2231361** 16836800013681,16836800013806,16836800014028,16836800014382,16836800014390,16836800014481.

Bangalore 05-12-2024 — Senior Vice President and Zonal Hea

ఆదిత్యా బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
ADITYA BIRLA CAPITAL — PROTECTING INVESTING FINANCING ADVISING
నమోదిత కార్యాలయం : ఇండియన్ రెయాన్ కాంపౌండ్, వెరవల్, గుజరాత్- 362266, శాఖ కార్యాలయం : 4వ అంతస్తు, మేఫిర్ కాంప్లెక్స్ హాకీ స్టేడియం ఎదురు, ఎస్.పి.రోడ్డు, సికింద్రాబాద్, హైదరాబాద్ తెలంగాణ-500003.

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, యొక్క రూల్ 8(1)చూడండి) అనుబంధం IV

స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారుడు అయిన **ఆదిత్యా బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క ఆధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూర్డ్ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, యొక్క రూల్ 3 తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ **20.09.2024న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. పిలువబడిన రుణగ్రహీతలు వాణి మేకల, రఘుబాబు మేకల, వాణి ఫ్యాన్సీ అండ్ ప్రొవిషన్స్ అండ్ మరియు మేకల విష్ణు తేజ, నోటీలో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడానికి ఉన్న రూ॥ 18,69,505/- (పద్దెనిమిది లక్షల అరవై తొమ్మిది లక్షల ఐదు వందల ఐదు రూపాయలు మాత్రమే)** నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పేర్కొనడమైనది.

మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనందున, రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమెకు అందించిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద వివరించిన ఆస్తిని **5 డిసెంబరు, 2024న దిగువసంతకందారు స్వాధీనపరచుకోవడమైనది.**

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు **ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు రూ॥18,69,505/- (పద్దెనిమిది లక్షల అరవై తొమ్మిది లక్షల ఐదు వందల ఐదు రూపాయలు మాత్రమే)** దానిపై వడ్డీతో సహా చెల్లించి జరుపవచ్చు.

రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

స్థిరాస్తి వివరణ :

ఆంధ్రప్రదేశ్-524137, నెల్లూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, కోవూరు మండలం, పడుగుపాడు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, రాజవీధి కొత్త డో.నం.1-210 (ట్యాక్స్) మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ మూల్యాంకనం నం.210 (ట్యాక్స్), పాత డో.నం.1-196 (డాక్), మూల్యాంకనం నం.201 (డాక్), సర్వే నం.13, వార్డు నం.01 కొలత 201 చ.గ.లు. కార్పెట్ ఏరియా 60.03 చ.మీ.లు. అనగా.. 646 చ.అ.లు. మరియు **హద్దులు : తూర్పు :** విక్రేతల స్థలం, **పడమర :** రామిశెట్టి కృష్ణయ్య ఇల్లు, **ఉత్తరం :** విక్రేతల ఇల్లు, **దక్షిణం :** రాజవీధి.

తేది : 05.12.2024 — అధీకృత అధికారి
ప్రదేశం : నెల్లూరు — ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

AXIS BANK LIMITED
రిటైల్ లెండింగ్& పేమెంట్ గ్రూప్ (లోకల్ ఆఫీసు/బ్రాంచి): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డోర్ నం.30-22-79, శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్డు, సీతారాంపురం సర్కిల్, విజయవాడ-520002.

డిమాండ్ నోటీసు

(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 3తో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద)

ఏదైతే. మీ, దిగువ పేర్కొన్న వ్యక్తుల అభ్యర్థన పై, బ్యాంకు పేరున వివిధ ఆస్తులను తాకట్టుపెట్టి ఆర్థిక సహాయం రూపేనా సమయానుసారం వివిధ రుణ సదుపాయాల మంజూరు పొందియున్నారు. బ్యాంకు పేరున టైటిల్ డీడ్స్ హామీగా డిపాజిట్‌చేసి మీ చేత తాకట్టుపెట్టిన ఆస్తుల వివరాలు ఇందు దిగువ పేర్కొనబడినవి. ఆ విధంగా బ్యాంకుకు బకాయి పడిన డెట్ ను తిరిగి చెల్లించుటలో విఫలంచెందుట ద్వారా, **రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా**చే జారీచేయబడిన మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాలు నాన్-పెర్ఫామింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. ఆ విధంగా బ్యాంకుకు బకాయిగా ఉన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోకరుతూ, ఇందు దిగువ పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసులు రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపబడినవి కాని అవి తపాలా శాఖచేత వెనుదిరిగినవి, అందుకుగాను ఈ నోటీసు జారీచేయబడుచున్నది.

క్ర సం.	దరఖాస్తుదారు పేరు/సహ-అభ్యర్థి/ హామీదారులు/ఖాతా నం.	బకాయి రూ.లలో	ఈక్విటేబుల్ తాకట్టు ఆఫర్‌చేసిన ఆస్తులు
2	**1. మెసర్స్ పిఎంకె ఫిల్లింగ్ స్టేషన్,** ప్రతినిధియైన దీని యజమాని: సందీప్ నాగేంద్ర పెన్నపల్లి, సర్వే నం.97/1ఎ, పెన్నెపల్లి గ్రామం, పెల్లకూరు మండలం, నాయుడుపేట, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆం.ప్ర.-524126. **2. శ్రీ సందీప్ నాగేంద్ర పెన్నపల్లి,** తండ్రి శ్రీ పెన్నపల్లి మోహన్‌కృష్ణ, డోర్ నం.6-12-69/సి, పిచ్చిరెడ్డి తోపు, ఎస్‌బిఐ కాలనీ, లా సాగరం, నాయుడుపేట, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా,ఆం.ప్ర.-524126. **మరియు:** శ్రీ సందీప్ నాగేంద్ర పెన్నపల్లి, తండ్రి శ్రీ పెన్నపల్లి మోహన్‌కృష్ణ, ప్లాట్ నం.339, వార్డు నం.01, బ్లాక్ నం.10, డోర్ నం.1-10-5, వినమ్మల మజారా, నాయుడుపేట, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆం.ప్ర.-524126. **3. శ్రీమతి పెన్నపల్లి హిమజా,** భర్త పెన్నపల్లి సందీప్ నాగేంద్ర, డోర్ నం.6-12-69/సి, పిచ్చిరెడ్డి తోపు, ఎస్‌బిఐ కాలనీ, లా సాగరం, నాయుడుపేట, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా,ఆం.ప్ర.-524126. **లోన్ ఖాతా నం.: 922030027971367. డిమాండ్ నోటీసు తేది: 14.11.2024, ఎన్‌పిఏ తేది: 30.10.2024.**	**25.10.2024** నాటికి రూ. **1,79,62,882.37** పై.లు (రూపాయలు ఒక కోటి డెబ్బై తొమ్మిది లక్షల అరవై రెండు వేల ఎనిమిది వందల ఎనభై రెండు మరియు ముప్పై ఏడు పైసలు మాత్రమే) ఈ మొత్తాలు ఒప్పందం నిలిపివేయబడు వరకు బకాయి మొత్తాలుగా **25.10.2024** వరకు వడ్డీ ప్లస్ చార్జీలు కలిపిఉన్నవి **26.10.2024** నుండి తదుపరి వడ్డీతో.	శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నాయుడుపేట సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, నాయుడుపేట రెవెన్యూ గ్రామ పంచాయతీ, విన్నమల మజారా నాయుడుపేట గ్రామం, వార్డు నం.1, 10వ బ్లాక్, బందిలిదొడ్డి వీధి, రాజా వీధి పడమర వైపు, ఎ.ఎస్.నం.339, సర్వే నం.323-1, ఎంటిసి ఇంటి డోర్ నం.1-10-5, మరియు **సరిహద్దులు: తూర్పు:** పంచాయతి వీధి, **దక్షిణం:** జి.బి.బ్రదర్స్ యొక్క ప్రహారీ గోడ, **పడమర:** జి.బి.బ్రదర్స్ యొక్క గోడౌన్ గోడ, **ఉత్తరం:** మంజీరా ఇంటి గోడ మరియు రోపీర్లు సైటు. ఈ సరిహద్దుల్లో కొలతల ప్రకారం 2512చ.అ.లు లేదా 34 అంకనములు లేదా 272చ.గ.లు లేదా 228.48చ.మీ.ల విస్తీర్ణపు సైటు, దీని కొలతల్లో అన్ని దీని ఈజిమెంట్ హక్కులతో స్లాబ్ ఇంటి 1211చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్ మరియు స్లాబ్ ఇంటి 216చ.అ.ల విస్తీర్ణపు మొదటి అంతస్తు.

ఒకవేళ పై పేర్కొన్న వ్యక్తులైన మీరు ఈ నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు యొక్క నియమాలలో పైన చూపినట్లుగా తదుపరి వడ్డీ మరియు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులుతో మీచేత బకాయిపడిన పై పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందినయో, బ్యాంకు, సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద మరియు సదరు చట్టం యొక్క ఇతర వర్తించు నియమాలు అనుసరించి అన్ని లేదా ఏవేని అధికారాలను వినియోగిస్తుంది. చట్టం యొక్క ఏవేని ఇతర నియమాల క్రింద ఇది అవసరమైనట్లుగా అట్టి ఇతర చర్యలు లేదా చట్టపరమైన చర్యలు ప్రారంభించుటకు బ్యాంకుకుగల అధికారాలతో పక్షపాతంలేకుండా ఈ ప్రకటన జారీచేయబడినది.

తేది: 07.12.2024, ప్రదేశం: ఆం.ప్ర. — సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

దేశంలో పొంచి ఉన్న ఎఎంఆర్ ప్రమాదం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

దేశంలో యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఎఎంఆర్) ప్రమాదం పొంచి ఉందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గార్లపాటి నందకిషోర్ ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడలోని ఐఎంఎ రాష్ట్ర కార్యాలయంలో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. విచక్షణారహితంగా యాంటీబయాటిక్స్ వాడడమే ఇందుకు కారణమన్నారు. మోతాదు ప్రకారమే మందులు వాడాలని, లేకపోతే ఎఎంఆర్‌కు దారితీస్తుందని, దీంతో అంటువ్యాధుల నుండి ప్రజలను రక్షించడం కష్టమవుతుందన్నారు. ఇప్పటికే క్షయ వ్యాధిని నిర్మూలించలేకపోతున్నామని చెప్పారు. ఫార్మసిస్టులు, అసిస్టెంట్లకు ఎఎంఆర్‌పై శాస్త్రీయ అవగాహనకు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. వైద్యులపై, వైద్యశాలలపై దాడులను అరికట్టేందుకు చట్టంలో మరికొన్ని మార్పులు చేసి కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాలో కనీసం నాలుగు గ్రామాలను ఐఎంఎ దత్తత తీసుకొని ప్రజల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. దీర్ఘకాల వ్యాధుల నిరోధానికి ప్రజా చైతన్య కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించామన్నారు. సమావేశంలో ఐఎంఎ పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఎన్ కిషోర్, డాక్టర్ పి ఫణిధర్, కార్యదర్శి డాక్టర్ ఎం సుభాష్ చంద్ర బోస్, రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ పిఎస్ఎన్ మూర్తి, డాక్టర్ దుర్గారాణి, సంయుక్త కార్యదర్శి డాక్టర్ టి సేవ కుమార్ పాల్గొన్నారు.

'జాదూ' పరిహార(స)ం..!

- నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులు
- నష్టపరిహారం ప్రకటించినా మూడేళ్లుగా ఇవ్వని వైనం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కావేరీ జాదూ సంస్థ నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన పత్తి రైతులకు పరిహారం పరిహాసంగానే మిగులుతోంది. మూడేళ్లుగా రైతులకు పరిహారం అందడం లేదు. 2021లో ఎన్నో ఆశలతో ఆరుగాలం కష్టించి సాగు చేస్తే చివరకు పంట చేతికందే సమయానికి సరైన దిగుబడి రాకపోవడంతో తాము కల్తీ విత్తనాల బారిన పడి మోసపోయామని రైతులు గ్రహించారు. కర్నూలు జిల్లా వ్యాప్తంగా 18 మండలాల్లోని 1,889 మంది రైతులు 7,258 ఎకరాల్లో జాదూ విత్తనాలను సాగు చేసి నష్టపోయారు. కర్నూలు జిల్లాలోని గూడూరు, కల్లూరు, కోడుమూరు, ఎమ్మిగనూరు, నందవరం, మంత్రాలయం, పాములపాడులో రైతులు నకిలీల బారిన పడి నష్టపోయారు. కర్నూలు జిల్లాతో పాటు కడప, అనంతపురం, గుంటూరు జిల్లాల్లోనూ జాదూ బాధితులు ఉన్నారు. గూడూరు మండలంలో అధికంగా బాధితులు ఉన్నారు. ఆ మండలంలోని గుడిపాడులో 300 మంది రైతులు మూడు వేల ఎకరాలలో, మునగాలలో 150 మంది రైతులు వెయ్యి ఎకరాలలో, మల్లాపురంలో 50 మంది 600 ఎకరాలలో, పెంచికలపాడులో 30 మంది 200 ఎకరాల్లో కావేరీ జాదూ పత్తి విత్తనాలను సాగు చేసి నష్టపోయారు. కల్లూరు మండలం పర్లలో 40 మంది 300 ఎకరాల్లో సాగు చేసి నష్టాలను మూటగట్టుకున్నారు. సాధారణంగా ఒక ఎకరాకు 12 నుంచి 13 క్వింటాళ్ల పత్తి దిగుబడి రావాల్సి ఉండగా ఈ కల్తీ విత్తనాల వల్ల ఒక క్వింటాలు మాత్రమే దిగుబడి వచ్చింది. దీంతో రైతులు రూ.లక్షల్లో నష్టపోయారు. పాములపాడు మండలంలో మిట్టకందాలకు చెందిన ఐదుగురు రైతులు 22 ఎకరాల్లో జాదూ విత్తనాలను సాగు చేశారు. ఎకరాకు రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకూ నష్టపోయారు. రైతు సంఘం పోరాటాల ఫలితంగా కల్తీ విత్తనాల వ్యవహారంపై నంద్యాల శాస్త్రవేత్తలు పలు ప్రాంతాల్లో పర్యటించి నమూనాలను సేకరించి నివేదికలు సమర్పించారు. 50 నుంచి 70 శాతం నకిలీ విత్తనాలు ఉండటం వల్లే పంట దిగుబడి తక్కువ వచ్చినట్లు వారు నివేదికలో పేర్కొన్నారు. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వ కమిటీ రైతులతో చర్చించి ఎకరాకు రూ.23,370 పరిహారాన్ని అవార్డు ప్రకటించింది. కర్నూలు జిల్లాలో మొత్తం రూ.16.96 కోట్ల పరిహారాన్ని చెల్లించాల్సిన కావేరీ జాదూ కంపెనీ కొత్త ఎత్తుగడతో 2022 జనవరి 29న హైకోర్టును ఆశ్రయించింది. ఈ సమస్యను పరిష్కరించాలని వ్యవసాయ శాఖ కమిషనర్‌ను ఆదేశిస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఎపి కాటన్ సీడ్ యాక్ట్ కింద కావేరీ కంపెనీపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు న్యాయమైన పరిహారం ఇప్పించే అవకాశం ప్రభుత్వానికి ఉన్నప్పటికీ ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడం పట్ల పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

సత్యమేవ జయతే
భారత రాజపత్రం
అసాధారణం
భాగం-II, సెక్షన్ 3, సబ్ - సెక్షన్ (ii)
భారత ప్రభుత్వం
రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ
న్యూఢిల్లీ, 22 నవంబర్, 2024

ప్రకటన

ఎస్.ఒ. నెం.5030 (ఇ) - జాతీయ రహదారుల చట్టం, 1956 (48 ఆఫ్ 1956) లోని సెక్షన్ 3A, లోని సబ్-సెక్షన్ (1) (ఇకమీదట చట్టంగా నిర్దేశించబడును) ద్వారా సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని SPS నెల్లూరు జిల్లాలోని NH-16 అద్దంకి సమీపంలోని జంక్షన్ (కెఎన్/ఎపి సరిహద్దు సమీపంలో) NH-44 పై కొడికొండ చెక్‌పోస్ట్ నుండి ప్రారంభమై న్యూ గ్రీన్ ఫీల్డ్ ఎకనామిక్ కారిడర్ నేషనల్ హైవే నెం.544G మొదలు కి.మీ.199.000 నుండి 215.000 (ఆత్మకూర్) వరకు నాలుగు / ఆరు లేనింగ్లను నిర్మించడం కోసం దిగువ షెడ్యూలులో ఇవ్వబడిన సంక్షిప్త వివరణగల భూమి ప్రజోపయోగార్థం కావలసివున్నదని సంతృప్తి చెందిన తర్వాత సదరు భూసేకరణకు తన ఉద్దేశాన్ని ఇందుమూలంగా ప్రకటిస్తోంది.

సదరు భూమి యందు ఆసక్తి కలిగిన ఏ వ్యక్తి అయినా ఈ ప్రకటన అధికారిక రాజపత్రంలో ప్రచురించబడిన 21 రోజులలోగా సదరు చట్టంలోని 3సి - విభాగంలోని ఉప-విభాగం (1) ద్వారా పైన చెప్పబడిన ఉద్దేశమునకు ఉపయోగించరాదని అభ్యంతరములు తెలుపవచ్చును.

అటువంటి ప్రతి అభ్యంతరాలను అర్హత కలిగిన **కాంపిటెంట్ అథారిటీ మరియు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, ఆత్మకూర్** కు అభ్యంతరదారు తగిన ఆధారాలను చూపుతూ వ్రాతపూర్వకంగా అందచేయవలెను. అట్టి అభ్యంతరములను వ్యక్తిగతంగా లేదా న్యాయవాద వృత్తిని అవలంభించిన వ్యక్తి ద్వారా విన్న తరువాత సదరు కాంపిటెంట్ అథారిటీ తదుపరి విచారణ అవసరమని భావించినట్లయితే అట్టి విచారణను జరిపి సదరు అభ్యంతరాలను అనుమతించుట లేక నిరాకరించుట కానీ చేయవచ్చును.

చట్టంలోని 3సి విభాగం యొక్క ఉప-విభాగం (2) ప్రకారం అర్హత కలిగిన కాంపిటెంట్ అథారిటీ వెలువరించే ఆ ఉత్తర్వులే తుది ఉత్తర్వులు.

ఈ ప్రకటన క్రిందకు వచ్చే భూమి యొక్క ప్రణాళికలు మరియు దాని ఇతర వివరములు కాంపిటెంట్ అథారిటీ వారి కార్యాలయమునందు అందుబాటులో ఉన్నవి. కావున, ఆసక్తి కలిగిన వ్యక్తులు పైన పేర్కొనబడిన కార్యాలయములో తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూల్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జాతీయ రహదారి - 44 (కెఎన్/ఎపి సరిహద్దు సమీపంలో) వద్ద కి.మీ 199.000 ప్రారంభమై జాతీయ రహదారి - 16 అద్దంకి జంక్షన్ కి.మీ 215.000 (ఆత్మకూర్) వరకు న్యూ గ్రీన్ ఫీల్డ్ ఎకనామిక్ కారిడార్ జాతీయ రహదారి - 544G కొరకు నిర్మాణాలతో లేదా లేకుండా సేకరించాల్సిన భూమి యొక్క సంక్షిప్త వివరణ.

జిల్లా : SPS నెల్లూరు
https://egazette.gov.in
పబ్లికేషన్ తేదీ : 22-11-2024
F. No. NHAI/PIU-Amaravati/11023/02/Vol.1/2021/3A]
సం/- అభయ్ జైన్, సంచాలకులు

रजिस्ट्री सं.डी.एल -33004/99 REGD. No. D. L.-33004/99
सत्यमेव जयते
భారత రాజపత్రం
सी.जी.-डी.एल.-अ.-23112024-258856
CG-DL-E-23112024-258856
అసాధారణం
భాగం-II, సెక్షన్ 3, సబ్-సెక్షన్ (ii)
అథారిటీ ద్వారా ప్రచురించబడింది

सं.4642] नई दिल्ली, शुक्रवार, नवम्बर 22, 2024 /अग्रहायण 1, 1946
No.4642] NEW DELHI, FRIDAY, NOVEMBER 22, 2024/AGRAHAYANA 1, 1946

రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ
ప్రకటన
న్యూఢిల్లీ, నవంబర్ 22, 2024

S.O. 5031(E).— జాతీయ రహదారుల చట్టం, 1956 (48 ఆఫ్ 1956) (ఇకపై ""సదరు చట్టం""గా సూచించబడే) సెక్షన్ 3(ఎ) పరిచ్ఛేదనము లోని ఉప-పరిచ్ఛేదనము (1) ద్వారా ఇవ్వబడిన అధికారాములను అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లాలో కి.మీ. 215 నుండి కి.మీ. 342.45 వరకు (ఒంగోలు ప్రకాశం జిల్లా) లోని భూమి గ్రీన్ ఫీల్డ్ హైవే యొక్క నిర్మాణం (వెడల్పు చేయుట/చదునైన భుజంతో కుడి రెండు లేనింగ్/నాలుగు లేనింగ్ మొ.) వాటి నిర్వహణ, యాజమాన్యం మరియు నిర్వహణ కోసం అవసరమని కేంద్ర ప్రభుత్వ సంతృప్తిచెంది అటువంటి భూమిని సేకరించుటకు తన ఉద్దేశాన్ని ప్రకటించుచున్నది.

సదరు భూమి విషయంలో ఆసక్తిగల ఏ వ్యక్తి అయిన ఈ ప్రకటన అధికారిక రాజా పత్రములో ప్రచురించబడిన తేదీ నుండి 21 రోజులలోగా సదరు చట్టంలోని సెక్షన్ 3(సి) పరిచ్ఛేదము లోని ఉప-పరిచ్ఛేదము (1) ద్వారా పైన చెప్పబడిన ఉద్దేశ్యమునకు ఉపయోగించరాదను అభ్యంతరములను తెలియజేయవచ్చును.

అటువంటి ప్రతి అర్హత కలిగిన అభ్యంతరాలను జాయింట్ కలెక్టర్, ప్రకాశం వారికీ అభ్యంతర దారు తగిన ఆధారాలను చూపుతూ వ్రాతపూర్వకంగా అందజేయవలేను. అట్టి అభ్యంతరములను వ్యక్తిగతముగా లేదా న్యాయవాద వృత్తిని అవలంభించిన వ్యక్తి ద్వారా విన్న తరువాత సదరు అభ్యంతరములను అనుమతించుట లేక నిరాకరించుట చేయవచ్చును.

చట్టంలోని పరిచ్ఛేదము 3(సి) లోని ఉప-పరిచ్ఛేదము (2) ప్రకారము అర్హత కలిగిన కాంపిటెంట్ అథారిటీ వెలువరించే ఆ ఉత్తర్వులే తుది ఉత్తర్వులు. ఈ ప్రకటన క్రింద వచ్చే భూమి యొక్క ప్రణాళికలు మరియు దాని ఇతర వివరములు కాంపిటెంట్ అధికారి వారి కార్యాలయము నందు అందుబాటులో వున్నవి కావున ఆసక్తి గల వ్యక్తులు పైన పేర్కొనబడిన కార్యాలయములో తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లాలో జాతీయ రహదారికి సంబంధించి భూసేకరణ గురించి సంక్షిప్త వివరణ కి.మీ. 215 నుండి కి.మీ. 342.45 (ఒంగోలు ప్రకాశం జిల్లా).

[F. No. NHAI/PIU-Amaravati/11023/02/Vol.1/2021/3A]
అభయ్ జైన్, డైరెక్టర్
జిల్లా: ప్రకాశం
ప్రచురణ తేది 22.11.2024

సంపాదకీయం

నిగ్గు తేల్చిన నివేదిక

సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ ఇటీవల సమర్పించిన మధ్యంతర నివేదిక దేశంలో నెలకొన్న వ్యవసాయ సంక్షోభాన్ని కళ్ళకు కట్టినట్టు చూపింది. సమస్యల వలయంలో చిక్కుకున్న అన్నదాతలు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్యల బాట పడుతున్న తీరును సోదాహరణంగా ఈ నివేదిక వివరించింది. అన్నదాతలే ఈసురోమంటుంటే వారి మీద ఆధారపడ్డ వ్యవసాయ కార్మికుల కుటుంబాల పరిస్థితి ఎలా బావుంటుందని ప్రశ్నించింది. దేశ వ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కార్మికుల బలవన్మరణాలు పెరిగిపోతుండటానికి ఇదొక ముఖ్య కారణమని ఆ నివేదిక కుండ బద్దలు కొట్టింది. ఈ పరిస్థితిని తక్షణమే మార్చాలని పేర్కొనడంతో పాటు, దానికి అవసరమైన కనీస చర్యలనూ సూచించింది. కనీస మద్దతు ధరకు చట్టబద్దత కల్పించడంతో పాటు, దేశ వ్యాప్తంగా తక్షణమే రైతులకు రుణమాఫీ అమలు చేయడం ఈ కమిటీ చేసిన సూచనల్లో అత్యంత కీలకమైనవి. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను మెరుగుపరచడం, సేంద్రీయ వ్యవసాయాన్ని, పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించడంతో పాటు వ్యవసాయ కార్మికుల పరిస్థితిని మెరుగుపరిచేందుకు ఉపాధిహామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని చెప్పింది. ఇంత కీలకమైన ఈ సిఫార్సులకు మీడియాలో పెద్దగా ప్రాధాన్యత లభించకపోవడం ఆశ్చర్యకరమైన విషయం.

గత నెల రెండవ తేదీన పంజాబ్-హర్యానా హైకోర్టుకు చెందిన రిటైర్డ్ న్యాయమూర్తి నవాబ్‌సింగ్ అధ్యక్షతన ఈ ఉన్నత స్థాయి కమిటీని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసింది. వ్యవసాయ రంగాన్ని అధ్యయనం చేసి సాధ్యమైనంత త్వరగా నివేదికను సమర్పించాలని ఈ కమిటీని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. సుప్రీం ఆదేశాల మేరకు పక్షం రోజుల్లోనే ప్రాథమిక పరిశీలనను పూర్తిచేసిన ఈ కమిటీ నవంబర్ 21వ తేదీన మధ్యంతర నివేదికను సమర్పించింది. వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలకు చెందిన మూడు దశాబ్దాల దేశ వ్యాప్త నివేదికలు, గణాంకాలను ఈ కమిటీ పరిశీలించింది. పంజాబ్-హర్యానా రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి రూపొందించిన ఈ నివేదికలో అనేక దిగ్భ్రాంతికర విషయాలను పేర్కొంది. ముప్పయి సంవత్సరాలలో దేశ వ్యాప్తంగా నాలుగు లక్షల మంది రైతులు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్య చేసుకున్నట్లు ఈ కమిటీ తేల్చింది. నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో డేటా ఆధారంగా ఈ నిర్ధారణకు కమిటీ వచ్చింది. ఇవి అధికారిక లెక్కలే కావడంతో వాస్తవంలో ఈ బలవన్మరణాలు మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. వ్యవసాయం మీదనే ఆధారపడిన రైతులు రోజుకు 27 రూపాయలు మాత్రమే సంపాదిస్తున్నట్లు కమిటీ తేల్చింది. జాతీయ సర్వేతో పాటు నాబార్డు నివేదికలు, గ్రామీణ భారతంలోని వ్యవసాయ కమతాలు, పశుసంపదకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ రికార్డులను పరిశీలించి రైతుల ఆదాయంపై ఈ నిర్ధారణకు వచ్చిన కమిటీ 'ఇంత తక్కువ ఆదాయంతో జీవనాన్ని కొనసాగించడం అసాధ్యం. ఇదే వారిని ఆత్మహత్యల వైపు నడిపిస్తోంది' అని పేర్కొంది. దేశ వ్యాప్తంగా ఉన్న మొత్తం కార్మికుల్లో 46 శాతం మంది ఇప్పటికీ వ్యవసాయం మీదనే ఆధారపడి ఉన్నారని, ఆదాయంలో వారి వాటా కేవలం 15 శాతమేనని తెలిపింది. వ్యవసాయ కార్మిక కుటుంబాల్లో నిరుద్యోగులుగా ఉన్న వారు, జీతం లేకుండానే కుటుంబం తరపున రెక్కలు ముక్కలు చేసుకుంటున్న వారి సంఖ్య కూడా గణనీయంగానే ఉందని కమిటీ పేర్కొనడం గమనార్హం. ఇది ఏదో రూపంలో కొనసాగుతున్న వెట్టిచాకిరీకి నిదర్శనం.

తమ సమస్యల పరిష్కారం కోసం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతాంగం దేశ వ్యాప్త ఆందోళనకు తిరిగి సిద్ధమౌతున్న నేపథ్యంలో ఈ నివేదిక వెలువడటం ప్రాధాన్యత నంతరించుకుంది. కొన్ని సంవత్సరాలుగా రైతాంగం ఏదైతే చెబుతుందో దాదాపుగా అవే అంశాలు అంతే తీవ్రతతో ఈ నివేదికలోనూ కనిపించడం క్షేత్రస్థాయిలో నెలకొన్న దుస్థితికి దర్పణం పడుతోంది. కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణం రైతుల సమస్యలను పరిష్కరించడంపై దృష్టి సారించాలి. సుప్రీంకోర్టు ఉన్నత స్థాయి కమిటీ సిఫార్సు చేసిన, రైతాంగం ఎప్పటి నుండో డిమాండ్ చేస్తున్న కనీస మద్దతు ధరకు చట్టబద్ధత, రుణ మాఫీ వంటి చర్యలకు తక్షణం శ్రీకారం చుట్టాలి. లేని పక్షంలో అన్నదాతలకు అండగా అఖిల భారతావని ఉద్యమించక తప్పదు.



శరీరం బలహీనపడినప్పుడు అసూయ లాంటి వ్యాధులు మరింత పెరుగుతాయి.

- విలియం షేక్‌స్పియర్,
ప్రపంచ ప్రసిద్ధ రచయిత.

వ్యాఖ్య

మతతత్వ విభజన రాజకీయాలొద్దు



తాత్కాలిక ప్రభుత్వం దాని ప్రతినిధులు ఈ దాడుల ఘటనలను తేలిగ్గా తీసేయజూస్తున్నారు. ఇవన్నీ అతిశయోక్తిగా చెబుతున్నవని కొట్టి పారేస్తున్నారు. అవామీ లీగ్ కార్యకర్తలపైన, వారి మద్దతుదారులపైన ప్రజాగ్రహం ఫలితమే ఇవన్నీ అన్నట్టు చిత్రిస్తున్నారు. బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా సాగుతున్న ఈ ప్రచారం వెనక భారత ప్రభుత్వ హస్తం వుందన్నట్టు మాట్లాడుతున్నారు. మైనారిటీలపై ఇస్లామిక్ శక్తులు ఈ దాడులకు పాల్పడుతున్నాయనే వాస్తవాన్ని విస్మరించడం ద్వారా యూనస్ నాయకత్వంలోని ప్రభుత్వం తప్పు చేస్తున్నది.

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

బంగ్లాదేశ్‌లో హిందువులపైనా, బౌద్ధులు తదితర ఇతర మైనారిటీలపైన నిరంతరాయంగా సాగుతున్న దాడులు ఎంతో ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రజా వెల్లువ కారణంగా ఆగష్టు నెల మొదటి వారంలో షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత ఆమె నిరంకుశ పాలన ముగిసింది గనక బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామిక వ్యవస్థ ఉదయిస్తుందని ఆశించారు. కాని మొదటి రోజులలో కల్లోలం హిందూ దేవాలయాలపై దాడులు దేశవ్యాపితంగా మైనారిటీలపై దాడుల వార్తలు వచ్చాయి. తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారుడుగా వున్న మహ్మద్ యూనస్ ఆ సమయంలో మైనార్టీలకు రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. కానీ అప్పటి నుంచి ఆ సంఘటనలు సాగుతూనే వున్నాయి. ఇప్పటికి చూస్తే మొత్తం 2000 హింసా ఘటనలు ఆధారాలతో సహా నమోదైనాయి. మైనార్టీ వర్గాలకు చెందిన తొమ్మిది మంది వరకూ చంపబడ్డారు

చిన్మయ కృష్ణదాస్ అనే హిందూ సన్యాసి అరెస్టు దేశద్రోహ నేరం బనాయింపు జరిగాక ఈ దఫా పరిస్థితి మరింత క్లిష్టతరమైంది. ఇదివరలో హరేకృష్ణ ఉద్యమం ఇస్కాన్‌తో ముడిపడివున్న ఈయన దాని నుంచి తొలగించబడి సమ్మిళిత సనాతని జాగరణ్ జోతే అనే సంస్థతో పనిచేస్తున్నారు. ఆయన తీవ్రమైన భావాలు వెలిబుచ్చిన మాట నిజమే అయినా బంగ్లాదేశ్ జాతీయ పతాకాన్ని కించపర్చిన కారణంగా అరెస్టు చేసి దేశ ద్రోహం ఆరోపణలు బనాయించడం అధికార దుర్వినియోగంతో చేసిన పని మాత్రమే. దాస్‌ను కోర్టులో హాజరుపర్చినప్పుడు బెయిలు లభించకపోవడంతో పోలీసులకు, ఆయన అనుయాయులకు మధ్య ఘర్షణ జరిగింది. ఒక అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ దాడికి గురై మరణించారు. ప్రస్తుతం మత పరిస్థితి ఎంత ప్రమాదకరంగా వుందో దీన్ని బట్టే తెలుస్తుంది.

బంగ్లాదేశ్ ప్రభుత్వ తప్పిదం

తాత్కాలిక ప్రభుత్వం దాని ప్రతినిధులు ఈ దాడుల ఘటనలను తేలిగ్గా తీసేయజూస్తున్నారు. ఇవన్నీ అతిశయోక్తిగా చెబుతున్నవని కొట్టి పారేస్తున్నారు. అవామీ లీగ్ కార్యకర్తలపైన, వారి మద్దతుదారులపైన ప్రజాగ్రహం ఫలితమే ఇవన్నీ అన్నట్టు చిత్రిస్తున్నారు. బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా సాగుతున్న ఈ ప్రచారం వెనక భారత ప్రభుత్వ హస్తం వుందన్నట్టు మాట్లాడుతున్నారు. మైనారిటీలపై ఇస్లామిక్ శక్తులు ఈ దాడులకు పాల్పడుతున్నాయనే వాస్తవాన్ని విస్మరించడం ద్వారా యూనస్ నాయకత్వంలోని ప్రభుత్వం తప్పు చేస్తున్నది.

షేక్ హసీనా ప్రభుత్వానికి మోడీ సర్కారు మద్దతునివ్వడం వల్ల నెలకొన్న భారత వ్యతిరేక భావనను మైనార్టీలపై దాడికి ఒక కవచంగా ఇస్లామిక్ చాందస శక్తులు ఉపయోగించుకుంటున్నాయి. జమాతే ఇస్లామీపై నిషేధం తొలగించడం, దాని నాయకులు జైళ్ల నుంచి బయటికి రావడంతో హిఫాజాతె ఇస్లాం వంటి మత చాందస సంస్థలు హిందువులను లక్ష్యంగా దాడులు చేయడానికి మత విభజన తీసుకురావడానికి పూర్తి స్వేచ్ఛ లభించింది. షేక్ హసీనా పాలన కాలంలో కూడా ఇలాంటి చాందస శక్తులు మైనార్టీలపై దాడులకు పాల్పడుతూనే వున్నారు. తమ ఒంటెత్తు విధానాలు రుద్దడానికి ఇదే సరైన సమయంగా భావిస్తున్న ఇలాంటి శక్తులను కఠినంగా అణచి వేయడం అవసరం. బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం, ప్రజాస్వామిక శక్తులు కూడా ఈ సమయంలో నిలదొక్కుకోవడం అవసరం.

హిందూత్వ సంస్థల కవ్వింపు

ఈ పరిస్థితిలో భారత దేశంలో బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ ఇంకా అనేక ఇతర హిందూత్వ సంస్థల ధోరణి ఈ సమస్య పరిష్కార కృషికి సహాయపడేదిగా లేదు. హిందువుల దుస్థితి అంటూ ఈ సంస్థలు సరిహద్దు పొడుగునా విశృంఖలంగా రెచ్చగొట్టే ప్రచారం సాగిస్తున్నాయి. నూతనంగా ఏర్పడిన తమ రాజకీయ వ్యవస్థను దెబ్బతీసే ప్రయత్నంగా అక్కడ బంగ్లాదేశ్‌లో అధికారులు, ప్రజాస్వామిక శక్తులు పరిగణిస్తున్నాయి. కోల్‌కతా, అగర్తలా, గౌహతిలలో బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాల ముందు కవ్వింపు భాషతో హిందూ తీవ్రవాద బృందాలు ప్రదర్శనలు జరపడం పరిస్థితి మరింత దిగజారడానికి కారణమైంది. అగర్తలాలో బంగ్లాదేశ్ సహాయ హైకమిషనర్ కార్యాలయ ఆవరణలోకి చచ్చుకు వెళ్లి ఆస్తుల విధ్వంసానికి పాల్పడటం ఆ దేశంలో భారత వ్యతిరేకతను మరింత ముదిరిపోయేలా చేయడానికే కారణమవుతుంది. బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా తీవ్ర భాషలో దండకం చదవడం అక్కడ మైనార్టీల భద్రతకు ముప్పుగా తయారవుతుంది.

ద్వంద్వనీతి

భారత దేశంలో మైనారిటీలపై వేధింపులు, విద్వేష ప్రచారం సాగించే పాలకులు అదే మైనారిటీల రక్షణ గురించి నీతి బోధ చేస్తుంటే బంగ్లాదేశ్ ప్రజలు విస్తుపోతున్నారు. అగ్రశ్రేణి భారతీయ నేతలు, బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా తీవ్ర భాషలో పల్లవి ఆలపిస్తున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా జార్ఖండ్‌లో ఎన్నికల ప్రచారంలో బంగ్లాదేశీయుల భారీ చొరబాటును గురించి అసత్యపూరితంగా తీవ్ర హెచ్చరికలు చేశారు. గతంలో ఆ చొరబాటుదారులనే 'దేశ దిమ్మరులు' అని ఆయన మాట్లాడారు.

మతతత్వ విభజన రాజకీయాలు ఇరు దేశాల ప్రయోజనాలకు నష్టదాయకంగా పరిణమిస్తాయని ఉభయ దేశాలలోని లౌకిక, ప్రజాస్వామిక శక్తులు నొక్కి చెప్పడం అవసరం. బంగ్లాదేశ్‌లో మైనారిటీల భద్రతను కాపాడటం కోసం, పౌరులుగా వారి హక్కులను పూర్తిగా రక్షించడం కోసం గట్టిగా నిలవాల్సిన బాధ్యత షేక్ హసీనా నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన లౌకిక, ప్రజాస్వామిక శక్తులపై వుంది.

(డిసెంబర్ 4 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

జనవాక్యం

ఎక్కువ మంది పిల్లల్ని కనమంటే సరా...

'దేశంలో ప్రతీ కుటుంబం ముగ్గురు పిల్లల్ని కనాలం'టూ నేతలు ఇటీవల పిలుపునిస్తున్నారు. తగ్గుతున్న జనాభాకి ఇదే సరైన పరిష్కారమట! ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా కొన్ని నెలల క్రితం పిలుపునిచ్చారు. అయితే ఇది మన దేశానికి మాత్రమే పరిమితమైన సమస్య కాదు. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో వుంది. చైనా, రష్యా, జపాన్‌ది కూడా ఇదే దారి.

మన దేశం వరకూ చూస్తే మనది ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశం. నూట నలభై కోట్ల జనాభా. జనాభాలో అధిక శాతం యువత. కాబట్టి ప్రపంచంలో శక్తివంతమైన ఆర్థిక దేశంగా తయారయ్యే అవకాశాలున్నాయి. అయితే ఈ అనుకూలత ఎంతో కాలం ఉండదు. ఇప్పుడే ఒడిసిపట్టాలి. ఇంకొన్నాళ్లు పోతే అత్యధిక వృద్ధుల సంఖ్య ఉన్న దేశంగా మారబోతోంది. అప్పుడు పని చేసే వారి కన్నా, ఆసరా అవసరమైన వాళ్లే ఎక్కువ అవుతారు. వారి కోసం సామాజిక బీమా, ఉచిత వైద్య సదుపాయాలు లాంటివి ఎక్కువ అవసరం పడి ఖజానాకు రాబడి కన్నా ఖర్చు ఎక్కువ అవుతుంది. అందుకు తగినట్టు ఆర్థిక స్థితి పెంచుకోవాల్సి ఉంటుంది. మరోవైపు చూస్తే ప్రస్తుతం సంపూర్ణ సంతాన సాఫల్య రేటు (ఫెర్టిలిటీ రేటు) 2.2 నుండి 2 కి తగ్గింది. ఇది మంచి ట్రెండ్ కాదు. కనీసం 2.1 ఉంటే జనాభా స్థిరీకరణ ఉంటుంది. అంటే ఒక మహిళ ఇద్దరి కన్నా ఎక్కువ మంది (ముగ్గురు) ని కంటేనే ఇప్పుడున్న జనాభా ఇక ముందు ఇలాగే కొనసాగుతుంది. లేదంటే తక్కువకు నియంత్రించబడుతుంది. ఫెర్టిలిటీ రేటు తగ్గుదలని ఇలాగే కొనసాగనిస్తే దేశం 2050 సంవత్సరం నాటికి 1.2 కి చేరుతుందని అంచనా. ప్రస్తుతం దక్షిణ కొరియా ఇలాంటి ప్రమాదకర స్థాయికి చేరుకుంది.

ప్రభుత్వమైనా, సామాజిక నాయకత్వమైనా ఎక్కువ మంది పిల్లల్ని కనండి అని పిలుపునిస్తే సరిపోదు. తక్కువ మంది పిల్లల్తో సరిపెట్టడానికి కారణం ఆర్థిక శక్తి లేకపోవడం, ఉద్యోగాలు, ఉపాధి వేటలో పడి పిల్లల్ని సాకే సమయం లేక వద్దనుకోవడం, వారు ఎదగడానికి వనరులు కొరత ఉండడం లాంటివి చాలా ఉన్నాయి. కాబట్టి పిల్లల్ని పెంచడం భారం కాదనిపించేలా ప్రభుత్వ విధానాలు ఉండాలి. ఉచిత విద్య, వైద్యం, పౌష్టికాహార పంపిణీ, శిశు, మహిళా రక్షణ కార్యక్రమాలు, ప్రోత్సాహకాలు తదితర అంశాలపై దృష్టి పెట్టాలి. అప్పుడే అధిక సంతానం వైపు. తద్వారా సంపద వైపు భావి భారతం వడి వడిగా అడుగులు వేస్తుంది. లేదంటే వృద్ధ భారతమై భారంగా అడుగులు వేస్తుంది. ఇది నిర్ణయాత్మక మలుపు.

- డా.డి.వి.జి. శంకరరావు,
మాజీ ఎంపీ, విజయనగరం.

ఏమి పాలనండీ ఇది?

ఒంగోలు నుండి నెల్లూరుకు ఉదయం 9.30 దాటితే సాయంత్రం నాలుగు దాకా రైళ్లు లేవు. రైల్వే వాళ్లు ఎక్కడ నిద్ర పోతున్నారని జనం తిట్టుకుంటున్నారు. ఓ రోజు ఉదయం పదికి ఒంగోలు స్టేషనుకు వెళ్లి నెల్లూరుకు టికెట్ ఇవ్వమని అడిగితే సాయంత్రం నాలుగు దాకా రైలు లేదని సమాధానం. ఈ లోపు వందేభారత్ రైలు వుంది. దానికి ఆన్‌లైన్ బుకింగ్ అని సమాధానం. మనం ఎక్కడున్నాం? ఏ కాలంలో ఉన్నాం? మన ప్రధాని మోడీ చాలా అధునాతనమైన, నాగరికమైన, స్వచ్ఛమైన పాలన అందిస్తున్నానని ప్రకటనల ద్వారా గుప్పిస్తున్నారు. మాట్లడితే వందేభారత్ రైళ్లు, వందేమాతరం రైళ్లు అని చెప్పి... డబ్బుగలవారికి ఎ.సి రైళ్లు ఎంతగా వేస్తున్నానో చూడండి అంటారు. వీటిని నడమంత్రపు సిరిగాళ్లు, బ్యూరోకాట్లు మాత్రమే సమర్థిస్తారు. ఎందుకంటె సామాన్యుడు అసలు ఈ రైళ్లు ఎక్కడు కదా!

ఈయనలా గతంలో ఏ ప్రధానీ విదేశీ యాత్రలు చేయలేదు. ఇంతకీ విదేశాలు తిరిగి ప్రజలకు ఏం సందేశం ఇచ్చారు? ప్రజలకు చెప్పాలి కదా! దొంగబాబాలను ఈయన సమర్థించినట్లుగా గతంలో ఏ ప్రధానీ సమర్థించలేదు. రైలు ప్రయాణికులను ఈయన పెట్టినట్లుగా గతంలో ఏ ప్రభుత్వమూ ఇబ్బంది పెట్టలేదు. పాసెంజర్ రైళ్లను ఎక్స్‌ప్రెస్ రైళ్లుగా మార్చారు. సీనియర్ సిటిజన్లకి చార్జీలలో రాయితీ తీసివేశారు. జనాభాకు తగినట్లుగా ప్రయాణ సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత రైల్వే శాఖపైన ఉన్నది. ఆ శాఖ సరిగా పని చేస్తుందా లేదా చూడాల్సిన బాధ్యత ప్రధానిపై ఉంది. లేకపోతే ఏంటండీ మోడీజీ పాలన ఇలా చతికిలపడింది...? అంటూ నవ్విపోతారు!

- నార్నె వెంకట సుబ్బయ్య

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

విశ్లేషణ

కడప ఉక్కుతో పాలకుల చెలగాటం



"ఇప్పటికే విశాఖ ఉక్కు ఉంటుందా, ఊడుతుందా అని ఆందోళనలో ఉన్న రాష్ట్ర ప్రజలకు కేంద్రం మరో ద్రోహాన్ని తలపెట్టింది. 20 వేల కోట్ల పెట్టుబడి అంచనాతో 20 లక్షల టన్నుల సామర్థ్యంతో, ప్రత్యక్షంగా 25 వేలు, పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని రాయలసీమ యువతను ఇన్నాళ్ళుగా ఊరించిన పాలకుల నిజ స్వరూపాన్ని పార్లమెంట్ సాక్షిగా ప్రదర్శించుకున్నారు. గత పది సంవత్సరాలకు పైగా రాష్ట్ర విభజన హామీలు అమలు చేయకుండా, వెనుకబడిన ప్రాంతాలకు నిధులు ఇవ్వకుండా మోసం చేశారు. ప్రస్తుతం కేంద్రంలో తాము అధికారంలో వుండడానికి ఆంధ్ర ప్రజలు తెలుగుదేశం, జనసేన పార్టీలు ఇచ్చిన బలమే ఆధారమనే స్పృహలో కూడా కేంద్ర పాలకులు లేరు. ఇందుకు ప్రధాన కారణం మన రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీల వెన్నెముక లేని రాజకీయ వైఖరులే. వ్యక్తిగత, స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్ర పాలక, ప్రతిపక్షాల నేతలు కేంద్రం ముందు సాష్టాంగ ప్రణామాలు చేస్తున్నంత కాలం ఆంధ్రకు బిజెపి చేస్తున్న ద్రోహపూరిత వైఖరిలో మార్పు రాదు."

పిల్లికి చెలగాటం, ఎలుకకు ప్రాణ సంకటం అన్న సామెత కడప ఉక్కు పరిశ్రమ విషయంలో అక్షర సత్యం. కడప ఉక్కు పరిశ్రమ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటమాడుతుంటే, రాయలసీమ వాసులకు ప్రాణ సంకటంగా ఉంది. పరిశ్రమ వస్తే ఉద్యోగాలు వస్తాయని, బతుకులు బాగు పడతాయని ఎదురు చూస్తున్న రాయలసీమ యువత ఆశలు అడియాసలు అవుతున్నాయి. కడప స్టీల్‌ప్లాంట్ కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో లేదని మంగళవారం లోక్‌సభలో కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి ప్రకటించారు. జనసేన ఎంపీ బాలశౌరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా కడప ఉక్కు ఆలోచన ఏదీ తాము చేయడంలేదని ఆయన తేల్చేశారు. ఇప్పటికే విశాఖ ఉక్కు ఉంటుందా, ఊడుతుందా అని ఆందోళనలో ఉన్న రాష్ట్ర ప్రజలకు కేంద్రం మరో ద్రోహాన్ని తలపెట్టింది. 20 వేల కోట్ల పెట్టుబడి అంచనాతో 20 లక్షల టన్నుల సామర్థ్యంతో, ప్రత్యక్షంగా 25 వేలు, పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని రాయలసీమ యువతను ఇన్నాళ్ళుగా ఊరించిన పాలకుల నిజ స్వరూపాన్ని పార్లమెంట్ సాక్షిగా ప్రదర్శించుకున్నారు. గత పది సంవత్సరాలకు పైగా రాష్ట్ర విభజన హామీలు అమలు చేయకుండా, వెనుకబడిన ప్రాంతాలకు నిధులు ఇవ్వకుండా మోసం చేశారు. ప్రస్తుతం కేంద్రంలో తాము అధికారంలో వుండడానికి ఆంధ్ర ప్రజలు తెలుగుదేశం, జనసేన పార్టీలు ఇచ్చిన బలమే ఆధారమనే స్పృహలో కూడా కేంద్ర పాలకులు లేరు. ఇందుకు ప్రధాన కారణం మన రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీల వెన్నెముక లేని రాజకీయ వైఖరులే. వ్యక్తిగత, స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్ర పాలక, ప్రతిపక్షాల నేతలు కేంద్రం ముందు సాష్టాంగ ప్రణామాలు చేస్తున్నంత కాలం ఆంధ్రకు బిజెపి చేస్తున్న ద్రోహపూరిత వైఖరిలో మార్పు రాదు.

వి. రాంభూపాల్

రాష్ట్ర పాలక పార్టీల విన్యాసాలు

2000-06 సంవత్సరాల మధ్య రాయలసీమ ప్రాంతం వరుస కరువులతో, లక్షల మంది పేదల వలసలతో, వేల సంఖ్యలో రైతుల ఆత్మహత్యలతో తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. గంజి కేంద్రాల ద్వారా ప్రజలను కాపాడుకోవలసిన స్థితి వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రంలో ఏర్పడిన యుపిఎ ప్రభుత్వం ప్రకటించిన గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అనంతపురంలోనే ప్రారంభించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి కడపలో బ్రహ్మణి ఉక్కు పరిశ్రమను నిర్మించాలని 2007 జూన్ 10న అంబవరం గ్రామ సమీపంలో శంకుస్థాపన చేశారు. రైతుల నుండి ఒక్క ఎకర భూ సేకరణ చేయకుండా అందుబాటులో వున్న 10 వేల ఎకరాల ప్రభుత్వ భూమిలో ఈ పరిశ్రమను నిర్మిస్తున్నామని ప్రకటించారు (విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం 14 వేల మంది నిర్వాసితులయ్యారు.). పరిశ్రమను నిర్మించే బ్రహ్మణి స్టీల్ కంపెనీకి ఎకరం 18 వేల చొప్పున 10 వేల ఎకరాల భూమి అప్పగించారు. అంతేకాకుండా ఈ పరిశ్రమకు సమీపంలో జమ్ములమడుగులో 4 వేల ఎకరాల్లో విమానాశ్రయాన్ని కూడా ఏర్పాటు చేస్తామన్నారు. పరిశ్రమ ఒక్క అడుగు ముందుకు పడకపోయినా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పాలకులు, వారి అనుచరులు వేల కోట్లు దండుకున్నారు. రాజశేఖరరెడ్డి మరణానంతరం రాష్ట్ర విభజన జరిగింది. రాష్ట్ర విభజన వల్ల నష్టపోయే ప్రాంతాల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం-2014లో కడపలో ప్రభుత్వ రంగంలోనే భారీ ఉక్కు పరిశ్రమను నిర్మిస్తామని అప్పటి కేంద్ర కాంగ్రెసు ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటి అధికార బిజెపి బలపరచింది.

రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేసిన పదేళ్ళ తర్వాత విభజిత ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా చంద్రబాబు 2018లో ఎన్నికలకు సరిగ్గా ఐదు నెలల ముందు గండికోట రిజర్వాయర్ సమీపంలోని కంబాలదిన్నె గ్రామం వద్ద మరోసారి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం ప్రభుత్వమే 4 వేల ఎకరాల్లో ఉక్కు పరిశ్రమను నిర్మిస్తుందని ఆయన ప్రకటించారు. దాదాపు నాలుగున్నర సంవత్సరాలు కేంద్ర బిజెపికి మద్దతుదారుడిగానే కాకుండా, కేంద్ర ప్రభుత్వంలో టిడిపి భాగస్వామిగా వుంది. ఆ కాలంలో కడప ఉక్కు గురించి కేంద్రంతో మాట్లాడి సాధించకుండా వారి బంధం చెడిన తర్వాత అప్పటి తన పార్టీ రాజ్యసభ సభ్యుడు సి.ఎం. రమేష్‌తో 2018 జూన్ 20న కడపలో నిరాహారదీక్ష చేయించి, ప్రభుత్వమే ఉక్కు పరిశ్రమను నిర్మిస్తుందని హామీ ఇచ్చి ఆ దీక్షా నాటకానికి తెర దించారు. ఆ నేపథ్యంలోనే 2018 డిసెంబర్ 27న ఉక్కు పరిశ్రమకు రెండవసారి శంకుస్థాపన జరిగింది.

ఆ తర్వాత మూడో కృష్ణుడు వచ్చినట్లు జగన్ మోహన్ రెడ్డి 2019 డిసెంబర్ 23న మూడోసారి శంకుస్థాపన చేశారు. పరిశ్రమ నిర్మాణంలో ప్రభుత్వంతో పాటు ప్రైవేటు భాగస్వామ్యానికి అవకాశం కల్పిస్తూ రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్స్ (ఆర్‌ఎఫ్‌పి) పద్ధతుల్లో గ్లోబల్ నోటిఫికేషన్ ఇచ్చారు. ఈ పరిశ్రమకు ప్రతి సంవత్సరానికి రెండు టిఎంసీల నీరు, నాలుగు లైన్ల రోడ్లు, రైలు మార్గం ఏర్పాటు కోసం టెండర్లు పిలిచారు. కాంట్రాక్టర్లకు పని దొరికింది. పాలకులకు కమీషన్లు అందాయి. పరిశ్రమ మాత్రం ఒక్క అడుగు ముందుకు పోలేదు. తిరిగి 2023 ఫిబ్రవరి 15న ఇదే ఉక్కు పరిశ్రమకు మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. నాలుగు సార్లు శంకుస్థాపన చేసినా పని ఒక్క అంగుళం కూడా ముందుకు జరగని ఏకైక పరిశ్రమ బహుశా ఇదేనేమో! వెనుకబడిన ప్రాంతాల గురించి మొసలి కన్నీరు కారుస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో, పరిశ్రమ పేరుతో కాంట్రాక్టు పనుల్లో కమీషన్లలో కోట్లు కొల్లగొట్టడానికి, ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి శంకుస్థాపనలు చేస్తూ రాయలసీమ ప్రజలను పాలక పార్టీలు పదేపదే మోసం చేస్తున్నాయి.

కేంద్ర బిజెపి ద్రోహం

రాష్ట్ర విభజన చట్టంలో రూపొందించిన అంశాలపై ఆనాడు కేంద్రంలో ప్రతిపక్ష పార్టీగా నానా రగడ చేసింది. ప్రత్యేక హోదాతో పాటు, కడప ఉక్కు పరిశ్రమ గురించి నాడు తెలుగుదేశం, పవన్, జగన్‌తో కలిసి తిరుపతి సభలో ప్రధానమంత్రి హామీ ఇచ్చారు. ఆ తర్వాత మాటల గారడీకి తెరలేపింది. కడపలో ప్రభుత్వ రంగంలో ఉక్కు పరిశ్రమ నిర్మించడం సాంకేతికంగా, ఆర్థికంగా లాభదాయకం కాదని సన్నాయి నొక్కులు నొక్కింది. సొంత గనులు లేకుండా ఉక్కు పరిశ్రమ నిర్మించలేమని మరో వాదన తెచ్చారు. 'సెయిల్' అధ్యయనం పేరుతో కడప ఉక్కు పరిశ్రమ నష్టాదాయకమని చెప్పారు. ఈ వితండ వాదనలు చేస్తున్న కేంద్ర బిజెపి ని నాటి అధికార తెలుగుదేశం, ప్రతిపక్ష వైసిపి కనీసంగా కూడా ప్రశ్నించలేదు. పార్లమెంట్‌లో నిలదీసి ఉక్కు పరిశ్రమ సాధనకు ఉద్యమం చేయలేదు. కలిసిమెలిసి వున్నకాలం పూర్తయిన తర్వాత తెలుగుదేశం నాయకులు కేంద్రాన్ని విమర్శించడం ప్రారంభించారు. కడపలో ప్రభుత్వ రంగంలో ఉక్కు పరిశ్రమ స్థాపిస్తామని, రాయసీమలో రెండో రాజధాని, కర్నూలులో హైకోర్టు ఏర్పాటు, సాగునీటి ప్రాజెక్టులకు 20 వేల కోట్ల నిధులు అంటూ 16 డిమాండ్లతో కూడిన రాయలసీమ డిక్లరేషన్‌ను బిజెపి 2018 ఫిబ్రవరి 22న కర్నూలులో ప్రకటించింది. దీనికి ప్రతిగా 'ప్రజలను మభ్యపెట్టడంలో దిట్టలు మోడీ, అమిత్‌షాలని టిడిపి ఎంపీ గల్లా జయదేవ్ తీవ్రంగా విమర్శించారు. వెంటనే బిజెపి రాయలసీమ వాదన అందుకుంది.

వైసిపి అధికారంలో వున్నంతకాలం కేంద్ర బిజెపికి పార్లమెంట్‌లో అండగా నిలచింది. వినాశకర బిల్లులు, విధానాలన్నింటినీ బలపరచింది. రాష్ట్రంలో అమలుచేసేందుకు అతి ఉత్సాహాన్ని ప్రదర్శించింది. ఇంతా చేసి కడపకు ఉక్కు పరిశ్రమను మాత్రం సాధించలేకపోయింది. టిడిపి, జనసేన పార్టీలు బిజెపి తో జతకట్టిన వెంటనే కడప ఉక్కు పరిశ్రమ వైసిపి కి గుర్తుకు వచ్చింది. కేంద్రం కడప ఉక్కును అడ్డుకుందని వైసిపి నాయకులు విమర్శించడం ప్రారంభించారు. ఎన్నికల సందర్భంగా చంద్రబాబు నాయుడు కడప ఉక్కు గురించి హామీ ఇచ్చిన విషయం కడప జిల్లాలో రెండు ఎంఎల్‌ఏ సీట్లకు పోటీ చేసిన బిజెపికి తెలియదా? అప్పుడు ఉక్కు పరిశ్రమ సాధ్యంకాదని ఎందుకు చెప్పలేదు? రాష్ట్రం కోసం ఎవరినైనా ప్రశ్నిస్తా అని చెప్పిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తమ పార్టీ ఎంపీ అడిగిన ప్రశ్నకు కడప ఉక్కు లేదని కేంద్రమంత్రి పార్లమెంట్‌లో చెబుతుంటే ఎందుకు కేంద్రాన్ని ప్రశ్నించరు?

బిజెపి, రాష్ట్రంలోని మూడు ప్రాంతీయ పార్టీలు కలిసి ఆంధ్రప్రదేశ్‌కు, రాయలసీమకు తీరని ద్రోహం తలపెడుతున్నాయి. రాష్ట్ర అభివృద్ధి పట్ల కేంద్రానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని గత పది సంవత్సరాల అనుభవం స్పష్టం చేస్తుంది. కేంద్రం అడుగులకు మడుగులొత్తే రాష్ట్ర పాలక వర్గ పార్టీల విధానాలు మారకుండా రాష్ట్రం, వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి కావు. కేంద్ర, రాష్ట్ర పాలకుల విధానాలను మార్చగలిగేది ప్రజా ఉద్యమాలే.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు /

స్పందన విద్యాసంస్థకు ప్రతిష్టాత్మక అవార్డు

ప్రజాశక్తి-రాచర్ల

బ్రెయిన్ ఫీడ్ అనే సంస్థ విద్యార్థుల సమగ్ర ప్రగతికి కృషి చేస్తున్న అత్యుత్తమ పాఠశాలలకు అందించే పాఠశాల ప్రతిష్టాత్మక అవార్డు రాచర్ల స్పందన విద్యాసంస్థ కైవసం చేసుకుంది. ఈ అవార్డును శుక్రవారం హైదరాబాద్ హైటెక్ సిటీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో స్పందన విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ పేర్ల సుస్మితారెడ్డి అందుకున్నారు. అవార్డు అందుకున్న పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్పందన విద్యాసంస్థలకు బెస్ట్ స్కూల్ అవార్డ్ రావడం గర్వకారణమని, అవార్డ్ సాధన కోసం కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కొనియాడారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డును విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అంకితం చేస్తున్నామన్నారు.

సాయమందిస్తున్న టిడిపి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పెద్దారవీడు

పెద్దారవీడు మండలానికి చెందిన ఐదుగురు గురువారం విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందిన విషయం తెలిసిందే. బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చెక్కును శుక్రవారం టిడిపి యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అందజేశారు. కొనకనమిట్ల మండలంలో గురువారం విద్యుత్ షాక్‌తో మృతి చెందిన పెద్దారవీడు గ్రామానికి చెందిన ఒంటేరు నాగరాజు, సంకుల రంగారావుల కుటుంబాన్ని టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, విద్యుత్ శాఖ అధికారులు ఎస్‌ఇ కట్టా వెంకటేశ్వర్లు పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క కుటుంబానికి రూ.5 లక్షల ప్రకారం రెండు కుటుంబాల వారికి రూ.10 లక్షల చెక్కును అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని బాధితులకు ఆర్థిక సాయం అందించారని ఎరిక్షన్ బాబు తెలిపారు. వారి కుటుంబానికి, పిల్లల చదువులకు భవిష్యత్తులో ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మృతుల భార్యలకు విద్యుత్‌శాఖలో ఉపాధి చూపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ డిఇ శివనాగేశ్వరరావు, ఎడిఇ సియానాయక్, ఎఇ వై నాగేంద్రరెడ్డి, సబ్‌ఇంజనీర్ రమేష్, పెద్దారవీడు మండల టిడిపి కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు గొట్టం శ్రీనివాసరెడ్డి, చంద్రగుంట్ల నాగేశ్వరరావు, జడ్డా రవి, దొడ్డా భాస్కర్‌రెడ్డి, అనుమల ప్రసాద్, దండా వెంకటేశ్వరరెడ్డి, గొట్టం రామనారాయణరెడ్డి, గొట్టం రామకృష్ణారెడ్డి, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

22న పదో తరగతికి టాలెంట్ టెస్ట్

ప్రజాశక్తి-మార్కాపురం

పదో తరగతి విద్యార్థులు వచ్చే పబ్లిక్ పరీక్షల్లో రాణించాలనే లక్ష్యంతో వారిలోని సామర్థ్యాన్ని వెలికితీసేందుకు యుటిఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐ సంయుక్తంగా 'ప్రజ్ఞా వికాస పరీక్ష'ను ఈ నెల 22వ తేదీన మార్కాపురం పట్టణంలోని జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో పదో తరగతి విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలలో కరపత్రావిష్కరణ శుక్రవారం జరిగింది. కరపత్రాలను ఎంఇఒ బి రాందాస్‌నాయక్, ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖరరెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఒద్దుల వీరారెడ్డి, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వినోద్, మార్కాపురం ప్రాంత ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు పి లోకేష్, శ్రీను, మాజాంజిలతో పాటు పలువురు యుటిఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒద్దుల వీరారెడ్డి మాట్లాడారు. ఉత్తమ ఫలితాలకు ఈ పరీక్ష బాగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. మండల స్థాయి విజేతలకు బహుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తామని చెప్పారు. పదో తరగతి విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జిల్లా అధికారి

ప్రజాశక్తి-బేస్తవారిపేట

ఫెంగల్ తుఫాను ప్రభావం వల్ల మండలంలోని పూసలపాడు, సలకలవీడు గ్రామంలో దెబ్బతిన్న మినుము పంటలను జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ శ్రీనివాసరావు శుక్రవారం పరిశీలించారు. పూసలపాడులో దెబ్బతిన్న మినుము పంటలో రాలిపోయిన పూత పిందెను పరిశీలించారు. అనంతరం సలకలవీడు గ్రామంలో శనగ పంటను పరిశీలించారు. మంచి దిగుబడి వచ్చే అవకాశం ఉందని అన్నారు. శనగ పంటలో రైతులు పురుగు మందులతోపాటు మల్టీ కే పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకోవాలని అన్నారు. అనగా మినుము, జొన్న, మొక్కజొన్న, మిర్చి పంటలకు రైతులు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ 15వ తేదీ లోపు చేసుకోవాలని ఆయన తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంట గిద్దలూరు వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీ నాయక్, సాంకేతిక వ్యవసాయ అధికారులు శ్రీనివాస్ నాయక్, ఎస్‌కె మహబూబ్ బాషా, వ్యవసాయ అధికారి జక్కం మెర్సీ, విస్తరణాధికారి నారా ఆది గణేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు నవీన్, రమణారెడ్డి రైతులు ఉన్నారు.

నూతన బస్సు సర్వీసులు ప్రారంభం

ప్రజాశక్తి-గిద్దలూరు

ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ఆరు నూతన బస్సులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సర్వీసులు తిరుపతి, విజయవాడ ప్రాంతాలకు నడపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం చంద్రశేఖర్, టీడీపీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేషావలి, కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, ఇతర పట్టణ టీడీపీ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-రాచర్ల

ప్రజా సమస్యల పరిష్కారమే ఎన్‌డియే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాచర్ల మండలం, ఆకవీడు గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో గత వైసీపీ పాలనలో రీ సర్వేలు, భూ వివాదాలతో రైతులు, ప్రజలు సతమతమవుతున్నారని, వాటి పరిష్కారం కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయిందని, కూటమి ప్రభుత్వం ఆ తప్పిదాల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని అన్నారు. సదస్సులో ప్రజలు, రైతుల నుంచి భూ సమస్యలపై వచ్చిన అర్జీలను పరిశీలించి వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి గోపీచంద్, రాచర్ల మండల తహశీల్దార్ ఎల్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ సూరే వెంకటరామిరెడ్డి, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులతో సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి-శింగరాయకొండ

రెవెన్యూ సదస్సుల ద్వారా గ్రామాల్లో ఉన్న రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా పంచాయతీ అధికారి గొట్టిపాటి వెంకటనాయుడు అన్నారు. శుక్రవారం శింగరాయకొండ మండలంలోని రెవెన్యూ సదస్సులు బింగినపల్లి సచివాలయం వద్ద మొదలయ్యాయి. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా పంచాయతీ అధికారి గొట్టిపాటి వెంకట నాయుడు, జిల్లా దివ్యాంగుల శాఖ అడిషనల్ డైరెక్టర్ జి అర్చన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలు, రైతులు పడుతున్న ఇబ్బందులు రెవెన్యూ సదస్సులో పరిష్కారం అవుతాయన్నారు. ఈ రెవెన్యూ సదస్సులో తెలుగుదేశం పార్టీ నాయకులు సన్నెబోయిన మాలకొండయ్య హాజరై మాట్లాడుతూ గ్రామంలో రేషన్ కార్డుల సమస్య తీవ్రంగా ఉందని అన్నారు.

చిరస్మరణీయుడు అంబేద్కర్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

భారత రాజ్యాంగా రాసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిరస్మరణీయుడని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఎన్ తులసిరెడ్డి అన్నారు. ప్రపంచంలో ఏ దేశానికీ లేనంత బలమైన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాశారని అన్నారు. శుక్రవారం యర్రగొండపాలెం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో ఈ బలమైన రాజ్యాంగాన్ని బలహీనపరిచే విధంగా కొన్ని దుర్మార్గ శక్తులు బయలుదేరి మనిషి ఆర్థిక మూలాలను, రిజర్వేషన్ మూలాలను బలహీనపరుస్తున్నాయని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్‌వలి, జిల్లా అధ్యక్షులు షేక్ సైదా, జిల్లా ఇన్‌చార్జి గౌతు సత్యేంద్రబాబు, అసంఘటిత కార్మికుల కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు కే కృష్ణారెడ్డి, సంతనూతనపాడు సమన్వయకర్త పాలపర్తి విజ్జేష్‌రాజు, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ ప్రవీణ్ కుమార్, కాసిం, ఖలీల్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా సంతనూతలపాడు గ్రామంలో అంబేద్కర్ భవన్‌లోని అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి గ్రామ మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కంకణాల గోపి, మార్పుడి జనార్దన్, మాజీ జడ్పీటీసీ తన్నీరు శ్రీనివాసరావు, రావులపల్లి సురేష్, బొడ్డు శంకర్, ముప్పరాజు శ్రీనివాసరావు, కరిచేటి శ్రీనివాసరావు, సాధు కొండలరావు, ఎడ్లూరి నాగరాజు, అట్లూరి అశోక్, బత్తుల శ్రీను, అంజయ్య, మండల ఎస్‌సి సెల్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ ఆధ్వర్యంలో..

స్థానిక అంబేద్కర్ భవనంలో ఆయన విగ్రహానికి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, ఎంపీపీ బి విజయ, జడ్పీటీసీ దుంపా రమణమ్మ, వైస్ ఎంపీపీ తన్నీరు రాగమ్మ, గ్రామ సర్పంచ్ దర్శి నాగమణి, సొసైటీ మాజీ అధ్యక్షులు దుంపా యలమందారెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు ఎస్కే రహంతుల్లా, వైసీపీ నాయకులు మండవ వెంకటనారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో...

స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ బి విజయ, జడ్పీటీసీ డి రమణమ్మ ఎంపీడీఓ సురేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

గిద్దలూరు: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారతీయుల గుండెల్లో చిరస్మరణీయుడని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి కుందూరు నాగార్జునరెడ్డి అన్నారు. శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నివాళి అర్పించిన వారిలో మాజీ ఎంపీపీ కడప వంశీధర్ రెడ్డి, కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారె వెంకటనాయుడు, బాదం గోపాల్, బొర్రా కృష్ణారెడ్డి, వెంగయ్య చౌదరి, ఏలం మురళీకృష్ణ, బండారి నోవెల్ తదితరులు పాల్గొన్నారు.

వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

బేస్తవారిపేట: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఏ జితేంద్రకుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంబేద్కర్‌కు నివాళులర్పించిన వారిలో మాల మహానాడు రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గుల్లా చిన్న సుబ్బయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దార్ల బాబు, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు దార్ల ప్రేమ్ కుమార్, అంబేద్కర్ ఆశయ సాధన సమితి సభ్యులు బోయిలపల్లి రవికుమార్, మిరియాల శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

పుల్లలచెరువు: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆరేవుల ఇస్సాకు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, దిక్సూచి, భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయులు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు, నాయకులు లింగంగుంట్ల ప్రసాద్, బడిపాటి ఆంజనేయులు, వీరదాసు సుబ్బయ్య, ఆరేవుల ఏసుబాబు, బడిపాటి దేవదాసు, ఆరేవులఏసోబు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: యర్రగొండపాలెం నియోజకవర్గం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు పెద్ద దోర్నాల మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ ఘంటా వెంకట రమణారెడ్డి, ఒంటేరు నాగేశ్వరావు, సర్పంచ్‌లు వల్లభనేని పవన్ కుమార్, పిక్కిలి కాశిరావు, సచివాలయం కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి, దొండేటి కృష్ణారెడ్డి, అమ్మిరెడ్డి లక్ష్మిరెడ్డి, గొల్మారి రాజశేఖర్‌రెడ్డి, చిట్టే వెంకటేశ్వరరెడ్డి, పల్లా మల్లికార్జున్, పడేదేపు మస్తాన్, సింగా నాగేశ్వరావు, అబ్రహం, కోడి ఏసేబు, అల్లురయ్య, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దారవీడు: పెద్దారవీడు మండల కేంద్రంలో యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి పెద్దారవీడు సర్పంచి దుగ్గెం చెన్నమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో వేశపోగు కరుణాకర్, దుగ్గెం భాస్కర్, వేశపోగు సాల్మన్‌రాజు, వేశపోగు నాగయ్య, దుగ్గెం అచ్చయ్య, వేశపోగు బెన్ని, వైసీపీ మండల యూత్ అధ్యక్షులు దుగ్గెం దినేష్ తదితరులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు: అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఐద్వా ఆధ్వర్యంలో స్థానిక భవన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్ష కార్యదర్శులు బంకా పద్మ, నెరుసుల మాలతి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ తులసిరెడ్డి తదితరులు

టంగుటూరు: టంగుటూరు మండలంలోని కందులూరు గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు దామచర్ల బసవయ్య, గ్రామ సర్పంచ్ ఈశ్వరమ్మ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ సచివాలయం సెక్రటరీ శ్యామ్, సచివాలయం సిబ్బంది, దామచర్ల వెంకటేశ్వర్లు, దామచర్ల వెంకటరావు, దామచర్ల శ్రీనివాసరావు, తెలుగు యువత అధ్యక్షులు దామచర్ల శ్రీకాంత్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోగినేని శ్రీనివాస్, ఐటిడిపి కార్యనిర్వహణ కార్యదర్శి ఓగురు సాయికృష్ణ, గ్రామపెద్దలు ఉప్పలపాడు రామరాజు, జనసేన పార్టీ నాయకులు పశుపులేటి వెంకటేశ్వర్లు, పసుపులేటి ప్రసన్న, అప్పిశెట్టి అలేఖ్య, దాసయ్య, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మన్నం అంకయ్య, దారుణ నరసింహరావు, దార్ల శ్రీనివాస రావు, దార్ల ఆంజనేయులు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువత కందులూరు ఎంపీటీసీ, రిమ్స్ డైరెక్టర్, కందులూరు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మార్కాపురం: రాజ్యాంగ స్ఫూర్తితో దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రయాణం సాగుతోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక కోర్టు సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు షేక్ రెహనా, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, మార్కాపురం నియోజకవర్గ నాయకులు షేక్ సుభాని, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమలశెట్టి రామయ్య, షేక్ ఇస్మాయిల్, ముళ్ళ జిలాని, షేక్ మదీ, షేక్ సుల్తానా, పట్టణ కాంగ్రెస్ నాయకులు షేక్ నాగూర్, కొనకనమిట్ల పార్టీ అధ్యక్షులు ఇమ్మానియేల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకర్లపూడి వేణుగోపాలరాజు తదితరులు పాల్గొన్నారు. మార్కాపురం సమీపంలోని దరిమడుగు వద్దగల డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి శుక్రవారం నిర్వహించారు. అందబ్కేర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రాజబాబు, డీన్ అకాడమిక్ డాక్టర్ ఎం మస్తానయ్య తదితరులు పాల్గొనగా... మాజీ మంత్రి, ఆ కళాశాల సాంకేతిక సలహాదారు డాక్టర్ అదిమూలపు సురేష్ సందేశమిచ్చారు.

సిఎం చంద్రబాబు రజకులకు ఇచ్చిన ఎస్సీ రిజర్వేషన్ హామీ అమలు చేయాలని ఎపి రజక చైతన్యం రాష్ట్ర అధ్యక్షులు పోలిశెట్టి తిరుపతయ్య కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 2024 ఎన్నికల ముందు రజకులకు ఇచ్చిన హామీలు, అమలు ప్రక్రియ వెంటనే ప్రారంభం చేయాలని ఆయన కోరారు. శుక్రవారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి రజక సంఘం నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రజక సంఘం కార్యదర్శి పగడాల వెంకటనారాయణ, ఉపాధ్యక్షులు టివి కాశయ్య, పి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీలో..

స్థానిక జవహర్‌నగర్ కాలనీలోని స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల పాఠశాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు శుక్రవారం జరిగాయి. ముందుగా అంబేదర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (మార్కాపురం) సారథ్యంలో అక్కడి ఉన్న చిన్నారులకు బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ షేక్ భాను, ఉపాధ్యాయులు కె అప్పన, శైలజ, లక్ష్మి, శివరామేశ్వరి, అనిత, సాధన, కోటేశ్వరమ్మ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

శింగరాయకొండ: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి శింగరాయకొండ మండలంలో శుక్రవారం నిర్వహించారు. పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి సిఐ సిహెచ్ హజరత్తయ్య, ఎస్ఐ బి మహేంద్ర, జై భీమ్ పీపుల్స్ జేఏసీ జాతీయ అధ్యక్షుడు అంబటి కొండలరావు, విగ్రహ కమిటీ సభ్యులు పులగూర కృష్ణయ్య, చొప్పర వెంకన్న, సిపిఐ నాయకులు కె వీరారెడ్డి హాజరయ్యి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండలంలోని బింగినపల్లి గ్రామంలోని సచివాలయం దగ్గర జిల్లా పంచాయతీ అధికారి గొట్టిపాటి వెంకటనాయుడు, తహశీల్దార్ టి రవి, ఎండిఓ జయమణి, సర్పంచ్ జెట్టి విజయలక్ష్మి, టిడిపి నాయకులు సన్నెబోయిన మాలకొండయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైద్య విభాగం రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చుక్కా కిరణ్‌కుమార్, చిమట శ్రీనివాసులు, మాదాల శంకర్, షేక్ అల్లాబక్షు, కొక్కిలిగడ్డ హనుమంతరావు, పెరికే సునీల్‌కుమార్ హాజరయ్యారు.

కొత్తపట్నం: కొత్తపట్నం-2 గ్రామ సచివాలయం ఎదురుగా ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆయన వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి శ్రీకృష్ణ, ఈఓఆర్‌డీ ఎన్ వేణుగోపాలకృష్ణమూర్తి, అల్లూరు ఎంపీటీసీ సభ్యులు మిట్నసాల శాంతారావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైల్వే ట్రాక్ మధ్యలో ఇరుక్కుపోయిన ట్రాక్టర్

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరులో ఉదయం 11 గంటకు గేట్వే గేట్ వేశారు. గేటు వేసే సమయంలో ఒక ట్రాక్టర్ దూరింది. గూడ్స్ రైలు ఒకటి శింగరాయకొండ నుంచి ఒంగోలు వైపు వెళుతోంది. గూడ్స్ రైలు డ్రైవరు గమనించి నెమ్మదిగా రైలుని రానిచ్చి ఆపివేశారు. రైలు డ్రైవరు దిగి ప్రయాణికులతో కలిసి రైల్వే ట్రాక్ మధ్యలో ట్రాక్టర్ ట్రక్కుని ఉత్తర దక్షిణం వైపు తిప్పి రెండు రైల్వే ట్రాకుల మధ్య పెట్టగా, ఇంతలో మరో గూడ్స్ రైలు దూసుకువచ్చింది. ట్రాక్టర్‌కు డ్రైవరుకు పెను ప్రమాదం తప్పింది. ఒంగోలు నుంచి రైల్వే సిబ్బంది వచ్చారు. లోకో పైలెట్ దిగి స్టేషన్ మాస్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆగిన గూడ్స్ రైలుకు సిగ్నల్ ఇవ్వడంతో కథ సుఖాంతంగా ముగిసింది. ఈ క్రమంలో టంగుటూరు రైల్వే గేటుకు రెండు వైపులా అరకిలోమీటరు మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో టంగుటూరుకు రైల్వే ఓవరు బ్రిడ్జి ఎంత అవసరమో ప్రజలకు, అధికారులకు తెలిసినట్లయింది.



అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే చంద్రశేఖర్

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను భావితరాల వారు ముందుకు తీసుకెళ్లాలని యర్రగొండపాలెం ఎంఎల్ఎ తాటిపర్తి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. యర్రగొండపాలెం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తాటిపర్తి చంద్రశేఖర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారత ఖ్యాతిని మరింత పెంచిన దిట్ట భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, వైసీపీ మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, సర్పంచ్‌లు రామావత్ అరుణాబాయి, ఏకుల ముసలారెడ్డి, కోటిరెడ్డి, నాయకులు రాములు నాయక్, హరిబాబు నాయక్, వెంకటేశ్వరరెడ్డి, కందూరి గురు, యర్రం సుబ్బారెడ్డి, ఒంగోలు సుబ్బారెడ్డి, ఖాసిం, భూమిరెడ్డి సుబ్బారెడ్డి, ఆవుల చెంచిరెడ్డి, బొర్రారెడ్డి, సూరె రమేష్, సింగా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి అంబేద్కర్

ప్రజాశక్తి-గిద్దలూరు

రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం తన మేధస్సుతో రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన అడుగుజాడలే అందరికీ ఆదర్శమని, ఆయన రచించిన రాజ్యాంగం ఎంతో పవిత్రమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యం: కందుల

ప్రజాశక్తి-తర్లుపాడు

రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. తర్లుపాడు మండలంలోని కేతగుడిపి, బుడ్డపల్లి గ్రామాలలో తహశీల్దార్ విజయభాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్, ఈఓపిఆర్‌డి సుకుమార్, పంచాయతీ రాజ్ ఏఈ మహంకాళయ్య, వీఆర్వోలు, సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు మాజీ మాజీ జెడ్పిటిసి రావి బాషాపతిరెడ్డి, మోర వెంకటరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి కుందురు కాశిరెడ్డి, రోశప్ప నాయుడు, ఈర్ల వెంకటయ్య, మేకల అచ్చిరెడ్డి, నరసింహ, రావి కపిల్ వరుణ్ రెడ్డి, నంద్యాల కాశయ్య, బత్తుల శ్రీను, నంద్యాల సుబ్బారావు, బండారు ఆంజనేయులు, మాలకొండయ్య, కొండలు, ఈర్ల వెంకటేశ్వర్లు, గౌతకట్ల సుబ్బయ్య, కాలంగి పెద్దశ్రీనివాసులు, పెద్దకాశయ్య, బాలకోటయ్య, రాజారపు గురవయ్య, పెసల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కొండపి: సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని ఎక్స్ ఏఎంసి చైర్మన్ గొర్రెపాటి రామయ్యచౌదరి, మండల నోడల్ ఆఫీసర్ శ్రీనివాసరావు తెలిపారు. కొండపి మండలంలోని వెన్నూరు గ్రామంలో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సు తహశీల్దారు పి మురళి ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ సమస్యలపై 19 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ తెలియజేశారు. ఈ 19 అర్జీలను ఆన్‌లైన్ చేసి సంబంధిత రైతులకు రసీదులు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి కాశయ్య, మండల ఇన్‌ఛార్జి సర్వేయర్ రాజు, ఆర్ఐ శ్రీనివాసులు, గ్రామ వీఆర్వో, గ్రామ సర్వేయరు, రైతులు పాల్గొన్నారు.

టంగుటూరు: భూసమస్యల సత్వర పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు టంగుటూరు ప్రత్యేక అధికారి లక్ష్మీనాయక్ తెలిపారు. మండలంలోని ఆలకూరపాడు గ్రామంలో తహశీల్‌దార్ ఆంజనేయులు అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రెవెన్యూ సదస్సులో 23 అర్జీలు వచ్చాయి. అందులో 2 కొత్త పాసు పుస్తకాల కోసం, 2. అడంగళ్ సవరణ, 2. ఇంటి స్థలం కోసం, 23పట్టాదారు పాసుపుస్తకాల కోసం వచ్చాయి. ఈ సదస్సులో సర్వేయరు నందయ్య, ఆర్ఐ హనుమంతరావు, విఆర్ఓ నరశింహం, గ్రామస్తులు పాల్గొన్నారు.

దాతల సహకారం మరువలేనిది

ప్రజాశక్తి-టంగుటూరు

విద్యార్థులకు సహాయం చేయడానికి దాతలు ముందుకు రావడం హర్షించదగిన విషయమని జిల్లా అంధత్వ నివారణ శాఖ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ డి నళిని తెలిపారు. జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా ఇటీవల జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. వీటిలో సైట్ ఉన్న కొండేపి నియోజకవర్గంలోని 5 మండలాల పరిధిలోని పాఠశాలల విద్యార్థులకు కళ్ల జోళ్లు ఇచ్చే ఖర్చును సొంతంగా భరించేందుకు టంగుటూరులోని రావూరి వెనిలా మెమోరియల్ ఫౌండేషన్‌వారు ముందుకు వచ్చారని, వారి సహకారంతో టంగుటూరు, జరుగుమల్లి, కొండేపి, పొన్నలూరు విద్యార్థులకు ప్రస్తుతం పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. స్థానిక బీసీ గర్ల్స్ పాఠశాల, బీసీ బాయ్స్ పాఠశాల స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ టంగుటూరు మండల పార్టీ అధ్యక్షులు కామని విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని, కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అప్తల్మిక్ అధికారులు డాక్టర్ ఆర్ఎల్‌వి చంద్రశేఖర్, ఎంఎ రాజకుమార్, ఎం శ్రీనివాసరావు, ఫౌండేషన్ అధికార ప్రతినిధి రావూరి తిరుమల రాధాకృష్ణ, గోపి సాయి కృష్ణ పాల్గొన్నారు.

పేరెంట్స్ మీటింగ్‌లను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-రాచర్ల: రాచర్ల మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం జరిగే పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరు కలసి విజయవంతం చేయాలని రాచర్ల మండల విద్యాశాఖ అధికారులు వి గిరిధర్ శర్మ, ఏ శివకోటేశ్వరరావు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం నిర్వహణ కోసం కేటాయించిన డబ్బును ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేసినట్లు ఎంఈఓలు తెలిపారు.

టంగుటూరు మహిళా మార్టు

మహిళా మార్టులో నిధులు గోల్‌మాల్

ప్రజాశక్తి-టంగుటూరు

స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పథకాలను కొంతమంది ఉద్యోగులు ఆదాయ వనరులుగా మార్చుకుంటున్నారు. స్వయం సహాయక సంఘాల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో టంగుటూరు, మద్దిపాడులో చేయూత మహిళా మార్టులు ఏర్పాటు చేశారు. ఈ మార్టులలో మార్కెట్ ధరల కన్నా తక్కువకే నాణ్యమైన నిత్యావసర వస్తువులను మహిళలకు అందించేందుకు ఏర్పాటు చేశారు. టంగుటూరు మండలంలోని 1853 స్వయం సంఘాల గ్రూపులకు చెందిన 18,550 మంది మహిళలు ఒక్కొక్కరు రూ.200 మూలధనం కింద చెల్లించారు. ఈ నగదుతో మహిళా మార్టు ఏర్పాటు చేశారు. తక్కువ ధరకే పలు రకాల వస్తువులు అందుబాటులో ఉండటంతో ప్రతి రోజూ వేల రూపాయలతో అమ్మకాలు సాగుతున్నాయి.

నిధులు గోల్ మాల్‌పై అధికారుల విచారణ

టంగుటూరులోని చేయూత మహిళా మార్టులో నిర్వహణ బాధ్యతలు చూసేందుకు మహిళా సంఘాలతో సబ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీని నిర్వీర్యం చేసి వెలుగు సిబ్బంది మార్టు నిర్వహణ బాధ్యత చేపట్టారు. సరుకుల కొనుగోలు దగ్గిర నుంచి అమ్మకాల వరకు సిబ్బంది తమ చేతి వాటాన్ని ప్రదర్శించారు. వచ్చిన నగదును తమ సొంత అవసరాలకు వినియోగించుకున్నారు. టంగుటూరు, మద్దిపాడులో ఏర్పాటు చేసిన మార్టులో రూ.20 లక్షల వరకు నిధులు గోల్‌మాల్ అయినట్లు తెలుస్తోంది. మహిళా మార్టులో జరిగిన అక్రమాలపై బాధ్యులయిన వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అధికారులను ఆదేశించారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా విచారణకు ఆదేశించారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓతో పాటు ఇద్దరు ఆడిట్ అధికారులను విచారణను ప్రారంభించింది. ఈ విచారణలో అధికంగా అక్రమాలు జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. సరుకుల కొనుగోలులో పెద్దఎత్తున అక్రమాలు జరిగినట్లు తెలిసింది. కొనుగోలుకు సంబంధించిన బిల్లులు సక్రమంగా లేవు. సరుకులతో పాటు నగదు వాడుకున్నట్లు తెలిసింది. జరుగుతున్న పూర్తి స్థాయి విచారణలో తేలాల్సి ఉంది. నాశిరకమైన సరుకులు కొని నాణ్యమైన సరుకులుగా బిల్లులు చూపపారని తెలుస్తోంది. నిబంధనల ప్రకారం ప్రతి రోజూ అమ్మకాలు జరిగిన తరువాత లెక్కలు సరిచూసుకుంటారు. లక్షల్లో తేడా వచ్చినా ఇన్నాళ్లూ వెలుగులోకి రాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. సరుకుల కొనుగోళ్లలో కమీషన్లకు ఆశపడి అవకతవకలకు పాల్పడ్డారని తెలుస్తోంది. నాసిరకమైన సరుకులు కొని నాణ్యమైనవిగా బిల్లులు చూపారని, విచారణ చేపట్టాలని మహిళా సంఘాల సభ్యులు కోరుతున్నారు. మహిళా మార్టులోని కొన్ని రికార్డులను మహిళా మార్టుల బాధ్యులు అందించగా, మరికొన్ని విచారణకు అందించకపోవడం విచారణ ఆలస్యమవుతుందని తెలిసింది. పూర్తి స్థాయిలో విచారణ చేపడితే అక్రమాలు తేలుతాయని స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులు కోరుతున్నారు.

సభలో మాట్లాడుతున్న ఎస్‌డబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షులు బివి రావు

బలవంతపు సర్వీసులతో ఇబ్బందులు

ఎస్‌డబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షులు బివి రావు డిమాండ్

ప్రజాశక్తి- కనిగిరి

ఆర్టీసీ డిపో ఎస్‌డబ్ల్యూఎఫ్ మహాసభ శుక్రవారం పట్టణంలోని సుందరయ్య భవనంలో నిర్వహించారు. సభలో సిఐటియు జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసులు, ఎస్‌డబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షులు బివి రావు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎస్‌డబ్ల్యూఎఫ్ కృషి చేస్తుందని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిద్ధంగా ఉంటుందని అన్నారు. కనిగిరి ఆర్టీసీ డిపోలో బలవంతంగా టిం సర్వీసులకు పంపించడం సరికాదని, కార్మికులు ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. బలవంతంగా టిం సర్వీసులకు పంపించడాన్ని మానుకోవాలని సూచించారు.

ఎస్‌డబ్ల్యూఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

ఎస్‌డి పీరావలి, జి వెంకటేశ్వర్లు

ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా సిఐటియు జిల్లా నాయకులు పిసికేశవరావు, అధ్యక్షునిగా ఎస్‌డి పీరావలి, ఉపాధ్యక్షులు జెవి రెడ్డి, ఎస్డిఎస్ఎన్ రసూల్, ట్రెజరర్ సిహెచ్ఎన్ రావు, కార్యదర్శి జి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శులు ఎస్ఆర్ ఆచారి, ఎన్ఎస్ బాబు, ప్రచార కార్యదర్శిగా ఎన్ మాల్యాద్రి, కమిటీ సభ్యులుగా ఎం ఆంజనేయులు, కె కోటిరెడ్డి, ఎల్ఎంఎన్ కొండయ్య, ఎ రమేష్ ఎంపికయ్యారు.

ఎస్‌పి చే అవార్డు అందుకుంటున్న హెూంగార్డు రమణయ్య

హోం గార్డు రమణయ్యకు అవార్డు

ప్రజాశక్తి - పామూరు

పట్టణంలో హెూం గార్డుగా పనిచేస్తున్న రమణయ్యకు ఎస్పీ దామోదరం చేతుల మీదుగా అవార్డు శుక్రవారం అందుకున్నారు. 62వ హెూం గార్డుల వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఒంగోలులోని పోలీసు పెరడ్ గ్రౌండ్ నందు ఎస్పీ ఆధ్వర్యంలో ప్లాటున్ కమాండర్‌గా వ్యహరిస్తూ విధుల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చినందుకు అవార్డు అందజేశారు. సిఐ భీమా నాయక్, ఎస్ఐ కిషోర్ బాబు, ఆయన బంధువులు, మిత్రులు అభినందించారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - పామూరు

ఎస్‌సి పాలెం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు శుక్రవారం పుస్తకాలు పంపిణీ చేశారు. పలకలు, పెన్నులు, బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని సిఎస్‌పురం రోడ్డులోని ఎస్సీ కాలనీ పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేసి డాక్టర్ అంబేద్కర్ ఆశయాలు వివరించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.

హనుమంతునిపాడు : మండలంలోని ముప్పాళ్లపాడులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. అహర్నిశలు శ్రమ చేసి దేశానికి బహుత్తరమైన రాజ్యాంగాన్ని అందించారని అన్నారు. అయితే ఆ రాజ్యాంగాన్ని ప్రస్తుతం కాపాడుకోవాల్సిన అవసరం వచ్చిందని అన్నారు. కార్యక్రమంలో పెరుమాల బాల చెన్నయ్య, దమ్ము చెన్నకేశయ్య, కొటికల చెన్న కృష్ణయ్య, కొటికల బాల వెంకటేశ్వర్లు, కొటికల వెలుగొండయ్య, కొటికల చిన్నబాదుర్ల, పెరుమాళ్ళ బాలచంద్ర, పెరుమాళ్ళ విజయ్, కిరణ్, కొటికల లింగయ్య, దమ్ము నాగరాజు, దమ్ము చెన్నయ్య, దమ్ము బాలయ్య, దమ్ము బాలచంద్రుడు, దారామాల కొండయ్య, కొటికల రవి, బడుగు పేరమ్మ, కొటికల శాంతమ్మ పాల్గొన్నారు.

పింఛన్లకు దరఖాస్తు చేసేందుకు ఎదురుచూస్తున్న పేదలు

ప్రజాశక్తి - పీసీపల్లి

కొత్త పెన్షన్లకు దరఖాస్తు చేసుకునేందుకు రోజు సచివాలయం చుట్టు తిరిగి పోతున్నారు. నవంబర్ నెలలో సోషల్ మీడియా ద్వారా డిసెంబర్ 2 నుంచి కొత్త పెన్షన్లకు, రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని హల్ చల్ చేస్తుండటంతో లబ్దిదారులు సచివాలయాల చుట్టూ తిరుగుతుననారు. ప్రభుత్వ రాజముద్రతో కూడిన సమాచారం కూడా వాట్సాప్‌లో వస్తుంది. వీటిని గమనించిన అనేకమంది రకరకాల పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్నందుకు వస్తున్నారు. కొత్త రేషన్ కార్డులు కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిపోతున్నారు. సచివాలయం సిబ్బంది మాత్రం ప్రభుత్వం నుండి తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదని చెప్పటంతో వెనుతిరిగి పోతున్నారు. గత 4రోజులుగా పీసీ పల్లి సచివాలయం చుట్టు తిరుగుతున్నారు. తాను కొత్తగా రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునేందుకు అన్ని రకాల సర్టిఫికెట్లతో సచివాలయం వద్దకు వచ్చానని నేలపాటిపల్లికి చెందిన ఏసుదాసు తెలిపారు. అధికారులు మాత్రం తమ వద్ద కొత్తగా దరఖాస్తు చేసుకునేందుకు ఎలాంటి ఆదేశాలు రాలేదని తెలిపారు. తన భర్త మూలే కృష్ణారెడ్డి 7నెలల క్రితం డయాలసిస్ చేయించుకుంటూ చనిపోయాడని పిసిపల్లికి చెందిన మూలె జయమ్మ తెలిపారు. పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపారు.

సమావేశాలు నిర్వహించాలి

ప్రజాశక్తి - సిఎస్ పురం రూరల్

మండలంలోని అన్ని పాఠశాలల్లో తల్లి, దండ్రులతో మెగా సమావేశాలు నిర్వహించాలని ఎంఈఓ రాజాల కొండారెడ్డి తెలిపారు. మెగా సమావేశాల ఏర్పాట్లపై వివిధ పాఠశాలలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసినట్లు చెప్పారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఆయా పాఠశాల హెచ్ఎంలకు నిధులు ఇచ్చినట్లు చెప్పారు. ఈ సమావేశాల్లో విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను తల్లి, దండ్రులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థుల మార్కులు, అకడమిక్ ప్రగతి, ఆరోగ్యం, తదితర వివరాలు ఈ ప్రోగ్రెస్ కార్డులో ఉంటాయని అన్నారు. సమావేశ వివరాలను ఫోటోలు ద్వారా ఆన్లైన్లో నమోదు చేయాలని చెప్పారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-పొదిలి

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు శుక్రవారం ఎంఆర్‌పిఎస్, ఇతర సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఏబిఎం పాఠశాల వద్ద జరిగిన సభకు సిఐ టి వెంకటేశ్వర్లు, ఎంఇఓ ఎం శ్రీనివాసరెడ్డి హజరయ్యారు. ఈ సందర్భంగా అంబ్కేదర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సిఐ వెంకటేశ్వర్లు అంబేద్కర్ ఆశయాలను ఆచరించడం ద్వారా దేశ అభ్యున్నతికి కృషిచేయాలని అన్నారు. ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, ఎస్సై వివేమన రాజ్యాంగం రచనలో అంబ్కేదర్ కృషిని వివరించారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, ఎమ్మార్పిఎస్, ఎంఈఎఫ్ నాయకులు మాట్లాడారు. పొదిలి నగర పంచాయతీ, నేతపాలెం, ఎల్ఐసి కార్యాలయం, ఇతర ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు, నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమాలలో జిపి ధర్నాసి రామారావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వడ్డే వేణు, వసంత్, హాజరత్తయ్య పాల్గొన్నారు.

దొనకొండ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఎం మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహంకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ఒకప్పుడు అంటరానితనం పేరుతో అట్టడుగు వర్గాల ప్రజల పరిస్థితి చాలా ధారుణంగా ఉండేదన్నారు. అటువంటి రోజుల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారతీయ సమాజంలో దళిత హక్కుల కోసం సామాజికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్తని కొనియాడారు. కార్యక్రమంలో సీపిఎం నాయకులు కుందుర్తి చిన్న నర్సింహులు, కోలా కిరన్‌కుమార్, మేళం

దర్శిలో అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న వైసిపి నాయకులు

సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

సంతోశకుమార్, షేక్ మీరావళి, పురుషోత్తం కాశయ్య, వెంకటేశ్వర్లు రాయప్ప పాల్గొన్నారు. టీడీపీ నాయకుడు కడియాల రమేస్, టీడీపీ మండల అధ్యక్షుడు శివకోటేశ్వరరావు అంబేద్కర్ విగ్రహలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఒబ్బాపురంలో అన్నదానం ప్రారంబించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొమ్మతోటి సుబ్బారావు, కుందుర్తి లక్ష్మన్ పాల్గొన్నారు.

కురిచేడు : ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ కేశనపల్లి క్రిష్ణయ్య మాట్లాడారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి నుసుం నాగిరెడ్డి, టిడిపి మాజీ అధ్యక్షులు కాట్రాజు నాగరాజు, ఎంఆర్‌పిఎస్ కన్వీనర్ కంభంపాటి జోసెఫ్, అనిల్, గూడూరి యోగశ్వరరావు, పంచాయితీ కార్యదర్శి జాన్‌బి, కంభంపాటి ప్రశాంత్, కంభంపాటి శాయన్న, కంభంపాటి సామేలు, అంబటి వెంకటేశ్వరరెడ్డి, కోట ఏలియా, కంభంపాటి వెంకటయ్య, అచ్చయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దర్శి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ గొల్లపాటి సుధారాణి, అచ్చయ్య పూల మాలలేసి నివాళులు అర్పించారు. వైసిపి కార్యాలయంలో వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో వైస్‌ఎంపీపీ సోము దుర్గారెడ్డి, మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, సర్పంచుల సంఘం అధ్యక్షుడు కేసరి రాంభూపాల్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుమ్మిత అంజిరెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ కెవి రెడ్డి, కొడవటి జాన్, నరసింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మోషె పాల్గొన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.

కొనకనమిట్ల : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని వాగుమడుగు మాజీ ఎంపిటీసీ ఎం చిన్నకోటేశ్వరావు అన్నారు. గుజ్జుల యలమందారెడ్డి ట్రస్ట్ భవనంలో అంబేద్కర్ వర్ధంతి అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్ పి బాలనరసయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పివి కొండయ్య మాట్లాడుతూ యావత్ ప్రపంచమంతా అంబేద్కర్ చూపిన మార్గాన్ని అనుసరిస్తున్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పునుగోటి అంజిరెడ్డి, పాత్రికేయులు పిచ్చయ్య, దళిత నాయకులు చింతకుంట్ల యోబు, పందిటి రంగయ్య, ఆర్యవైశ్య నాయకులు చెక్క సత్యనారాయణ, బాలస్వామి పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ గ్రామసభలు

అర్జీ పరిశీలిస్తున్న శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి

మాట్లాడుతున్న దర్శి తాసిల్దార్ ఎం శ్రావణ్ కుమార్

ప్రజాశక్తి - కొనకనమిట్ల

రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని వెలిగండ్ల పంచాయతీలో రెవెన్యూ సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను నిశితంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామస్తులు స్మశానాన్ని కేటాయించాలని సదస్సులో ఆయన దష్టికి తీసుకురాగా తక్షణమే పరిష్కరించాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. తహశీల్దార్ సురేష్ ఆధ్వర్యంలో సర్వేయర్లు ఆ ప్రాంతానికి వెళ్లి భూమిని పరిశీలించి కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అర్హత ఉన్న వికలాంగులకు పింఛన్ రాలేదని విన్నవించగా వెంటనే సదరం అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్హత కలిగిన తాళ్లూరి అచ్చయ్య పింఛన్ మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. తొలుత ఎస్సీ కాలనీలో పర్యటించారు. సదస్సులో 9 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ మహదేవరెడ్డి, సర్వేయర్ రాజశేఖర్, విఆర్ఓలు మహమ్మద్‌బాషా, దిలీప్‌కుమార్, కె జానయ్య, సచివాలయ సర్వేయర్లు శ్రీనివాసులురెడ్డి, శివశంకర్, టిడిపి కన్వీనర్ మూరబోయిన బాబురావు, పొదిలి మాజీ ఏఎంసీ చైర్మన్ సప్పిడి రామలింగయ్య, మాజీ కన్వీనర్ తాశిరెడ్డి వెంకటరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, వెలుగొండ దేవాలయం మాజీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, గొట్టగట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్, చెన్నారెడ్డి, శ్రీను, శ్రీకాంత్‌రెడ్డి, భీమాంజనేయరెడ్డి పాల్గొన్నారు.

దర్శి : గ్రామాలలో రెవెన్యూ సమస్యలన్నీ సదస్సులో పరిష్కరించుకోవాలని తహశీల్దార్ ఎం శ్రావణ్‌కుమార్ అన్నారు. మండలంలోని బండి వెలిగండ్ల పంచాయతీలోని బండివెలిగండ్లకట్ట, సింగనపాలెం గ్రామాల్లో గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 24అర్జీలు వచ్చాయని తెలిపారు. గ్రామంలోని పట్టాదారు పాస్ పుస్తకాలకు సంబంధించిన దరఖాస్తులు ఎక్కువ వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని రెవెన్యూ సమస్యలన్నీ దరఖాస్తులు ద్వారా సదస్సులో ఇస్తే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, పిడి శ్రీనివాస ప్రసాదు, సర్పంచి వి రమణమ్మ, డిటి వెంకటేశ్వరరావు, ఆర్ఐ పి శ్రీనివాస రావు, విఆర్ఓ ఎన్ శ్రీనివాసరావు, నాదెండ్ల అంజయ్య, గురుస్వామి, కాశయ్య, అర్జీదారులు పాల్గొన్నారు.

కురిచేడు : మండలంలోని కల్లూరు, కాశీపురం గ్రామాల్లో రెవెన్యూ గ్రామ సభలు శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి కల్లూరు సర్పంచ్ నక్క రామకృష్ణ, కాశీపురం సర్పంచ్ సాదం రాజేశ్వరి అధ్యక్షన జరిగిన సభల్లో తహశీల్దారు జి రజినీ కుమారి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కల్లూరు, కాశీపురం గ్రామాల్లో 36అర్జీలు వచ్చాయని, వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.

పొదిలి : గ్రామాల్లో భూ సమస్యలు సత్వరం పరిష్కరించాలని మార్కాపురం శాసన సభ్యులు కందులనారాయణరెడ్డి ఆదేశించారు. మండలంలోని మల్లవరంలో సదస్సులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన రెవెన్యూ సదస్సులు విజయవంతం చేయాలన్నారు. గ్రామంలోని భూ సమస్యలను ఆయన దష్టికి గ్రామస్తులు తీసుకువచ్చారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు.

మర్రిపూడి : గ్రామాలలో అన్నిరకాలభూ సమస్యలపరిష్కారానికి తాముకృషిచేస్తామని తాహాశిల్దార్ జ్వాలానరసింహం అన్నారు. మండలంలోని కెల్లంపల్లిలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, టిడిపి రేగుల వీరనారాయణ పాల్గొన్నారు.

పీసీపల్లి : గ్రామాల్లో భూ సమస్యలు, ఇతర సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసిందని తహశీల్దారు సిహెచ్ ఉష అన్నారు. మండలంలోని చిన్న వరిమడుగులో శుక్రవారం రెవిన్యూ సదస్సులు ప్రారంభించారు. సదస్సులో 13 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. భూములు ఆన్‌లైన్ చేయాలని, పట్టాదార పాస్ పుస్తకాలు ఇవ్వాలని, కొత్తగా రేషన్ కార్డులు కావాలని అర్జీలు ఇచ్చినట్లు తెలిపారు. వెంటనే భూ సమస్య పరిష్కరించి ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు జారీ కోసం అనుమతి ఇచ్చిన వెంటనే రేషన్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు. సదస్సులో డిప్యూటీ తహశీల్దారు కె ధర్మతేజ, విఆర్ఓ వేణుగోపాల్‌రెడ్డి, కమ్యూనిటీ సర్వేయర్ ఎలీషా, విలేజ్ సర్వేయర్ వెంకటరెడ్డి, ఎండోమెంట్ సర్వేర్ బి కొండారెడ్డి పాల్గొన్నారు.

సిఎస్ పురం రూరల్ : భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ కలెక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. మీ భూమి, మీ హక్కులో భాగంగా మండలంలోని పెదగోగులపల్లి, విరంచిపురం గ్రామాల్లో శుక్రవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. భూముల ఆన్లైన్ చేయాలని, ముటేషన్ కోసం, భూమికి హద్దులు చూపించాలని కోరుతూ 35 అర్జీలు వచ్చినట్లు తహశీల్దారు డి మంజునాథరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పద్మనాభం, సర్వేయర్ బ్రహ్మానందరెడ్డి, విఆర్ఓ పి తిరుపతయ్య, మాజీ ఎంపీటీసీ పునుగుపాటి రవికుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్ సునీల్ కుమార్

పరిశ్రమలు స్థాపించి.. వలసలు నివారిస్తా ...

శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

ప్రజాశక్తి - హనుమంతునిపాడు

నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెండుగా రావడానికి పరిశ్రమ స్థాపనకు కృషి చేస్తానని శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని హాజీపురంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. సభలకే పరిమితం కాకుండా అధికారుల చొరవ చూపి భూ సమస్యలు పరిష్కరించి రైతులు, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా చూడాలని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలని అన్నారు. ఉద్యోగంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేనని అన్నారు. కొంత మంది రెవెన్యూ అధికారులు ఒకరి భూమి ఒకరికి మార్ఫింగ్ చేస్తున్నారని ఆరోపించారు. దీనివలన రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. సరైన రైతును గుర్తించి వారికి న్యాయం చేయాలని అన్నారు. ఎవరైనా భూ బకాసురులు ఉంటే వెంటనే మనసు మార్చుకోవాలని చెప్పారు. లేదంటే జైలు జీవితం గడపడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. కనిగిరి ప్రాంతంలో నిరుద్యోగ సమస్య దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా పనిచేస్తున్నట్లు తెలిపారు. రిలయన్స్ బయోగ్యాస్ పరిశ్రమ నియోజకవర్గానికి తీసుకొచ్చామని తెలిపారు. నిర్మాణానికి త్వరలోనే భూమి పూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. హనుమంతునిపాడు నుండి తక్కువ మెజార్టీ వచ్చిందని, మండలాన్ని అభివృద్ధి చేయడకుండా, కనిగిరి నియోజకవర్గం నుండి వేరే నియోజకవర్గానికి హనుమంతునిపాడు మండలాన్ని మారుస్తారని కొంత మంది రాజకీయ లబ్ధి కోసం ప్రచారం చేస్తున్నారని అన్నారు. అటువంటి ప్రచారాన్ని ఎవరు నమ్మవద్దన్నారు. అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. అసంపూర్తిగా ఉన్న సచివాలయ భవనాల నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. కనిగిరి నుండి వేములపాడు రోడ్డు సమస్య తన దృష్టికి తీసుకువచ్చారని, అయితే 2021లో కనిగిరి, వేములపాడు రోడ్డుకు టెండర్లు వేశారని చెప్పారు. కొన్ని బ్రిడ్జిలు పూర్తి చేసి నిధులు రాక కాంట్రాక్టర్ నిర్మాణ పనులు చేయకుండా ఆగిపోయాయని తెలిపారు. ఫలితంగా వాహనదారులు ప్రమాదాలకు గురై కొన్ని కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. తిరిగి ఆ నిర్మాణ పనులు పూర్తిచేసేందుకు ఎన్డీఏ ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. త్వరలో రోడ్డు పనులు ప్రారంభించి 2025 మే నాటికి పూర్తయ్యే విధంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. తాను ప్రజాసేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. రాజకీయం చేయడానికి కాదని అన్నారు. ఏదైనా పని అనుకుంటే పూర్తి అయ్యే వరకు విశ్రాంతి తీసుకోనని అన్నారు. ఈ ఐదేళ్లలో తాను ఏవైతే అభివృద్ధి చేయాలనుకున్నానో నెరవేరు స్తానని అన్నారు. మందుల పరిశ్రమలు నెలకొల్పేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. త్వరలోనే మంజూరై శంకుస్థాపన చేసుకుంటామని అన్నారు. సీతారాంపురం జెడ్పి ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు కావలసిన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు కావలసిన ఆటస్థలం సేకరణ విషయం ఎమ్మెల్యే దృష్టికి ఉపాధ్యాయులు తెచ్చారు. కొన్ని స్థలాలను పరిశీలించారు. పాఠశాలకు ఆట స్థలం కేటాయించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ కేశవ వర్ధన్‌రెడ్డి, తహశీల్దారు కె దిలీప్ కుమార్, సర్వేయర్ కాకర్ల రమణయ్య, జనసేన ఇంచార్జ్ వరికూటి నాగరాజు, టిడిపి మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, సానికొమ్ము బ్రహ్మారెడ్డి, సర్పంచ్ సుబ్బలక్ష్మి, గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

భూ సమస్యలను వివరిస్తున్న సిపిఎం నాయకులు బడుగు వెంకటేశ్వర్లు

బినామీ పట్టాలు రద్దు చేసి పేదలకు భూములు పంచాలి

ప్రజాశక్తి - హనుమంతునిపాడు

మండలంలోని హాజీపురం పంచాయతీలో స్థానికేతరుల పేరుతో అక్రమంగా పట్టాలు పొందిన అసైన్మెంట్ భూమిలో బినామీ పట్టాలు రద్దుచేసి పేదలకు భూములు పంపిణీ చేపట్టాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో హాజీపురం రెవిన్యూ సదస్సులో ఫిర్యాదు చేసినట్లు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సు శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. గ్రామంలో 54 మంది బినామీ పేర్లతో 211 ఎకరాలకు అక్రమ పట్టాలు పొందారని ఎంఎల్ఎకు వివరించారు. ఈ పట్టాల ద్వారా బ్యాంకుల్లో నగదు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వానికి బ్యాంకులకు భారీగా గండి కొట్టేందుకు ఆక్రమదారుడు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే బినామీ పట్టాలు రద్దుచేసి గ్రామంలో భూమిలేని పేదలు, పేద రైతులు, వ్యవసాయ కార్మికులకు కుటుంబానికి మూడు ఎకరాలు చొప్పున పంపిణీ చేయాలని కోరారు. శాసన సభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ బడుగు వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదుపై సమగ్ర సర్వే నిర్వహించి బినామీ లబ్ధిదారులను రద్దుచేసి పేదలకు పంపిణీ చేసే విధంగా ప్రణాళిక రూపొందించాలని ఆర్డిఓ కేశవర్ధనరెడ్డికి వెంటనే ఆదేశాలు ఇచ్చారు. రానున్న కాలంలో పేదలకు భూ పంపిణీ చేపట్టనున్నట్లు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో చెంచయ్య, ఏసేబు పాల్గొన్నారు.

ఎంఈఓకు వినతి పత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు

విద్యాశాఖలో అసంబద్ధ నిర్ణయాలు తగదు : యుటిఎఫ్

ప్రజాశక్తి - కనిగిరి

ప్రభుత్వ పాఠశాలల పట్ల విద్యా శాఖ అధికారులు అనుసరిస్తున్న అసంబద్ధ నిర్ణయాలకు వ్యతిరేకంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ నారాయణరెడ్డికి వినతి పత్రం శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి రమణారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు 10శాతం కంటే మించి సెలవులు మంజూరు చేయకూడదని, అపార్ ఐడి త్వరగా పూర్తిచేయాలని, 10వ తరగతి విద్యార్థుల సంసిద్ధత పేరిట 100 రోజులు యాక్షన్ ప్లాన్లో సంక్రాంతి సెలవులు కేవలం 3రోజులు మాత్రమే ఇవ్వడం సరికదన్నారు. మెగా పేరెంట్స్ మీటింగ్ పేరిట రకరకాల యాప్స్ ద్వారా హెచ్ఎంలు, ఉపాధ్యాయులు మీద తీవ్ర మానసిక ఒత్తిడి తెస్తుందని అన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు ఎస్ అజాజ్ అహ్మద్ విద్యార్థుల దాడిలో మరణించడం అమానుషమని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల రక్షణ చట్టం తీసుకు రావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం రాము, మండల ప్రధాన కార్యదర్శి పి నరసింహం, కోశాధికారి బాలకృష్ణ , ఎ రామిరెడ్డి, పి శ్రీనివాసులు, రహమత్, మహమ్మద్ రఫీ, డి సుబ్బారెడ్డి, ఎం రమణారెడ్డి, పుల్లయ్య, ఆర్‌వి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

సిఎస్ పురం రూరల్ : ప్రభుత్వ పాఠశాలల పట్ల విద్యా శాఖ అధికారులు అనుసరిస్తున్న అసంబద్ధ నిర్ణయాలు తగదని యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధానకార్య దర్శులు నారిశెట్టి వెంకటరామయ్య, షేక్ పాదుషా, జిల్లా కార్యదర్శి అరియారం సురేష్ శుక్రవారం తెలిపారు. ఉపాధ్యాయులకు 10శాతం కంటే మించి సెలవులు మంజూరు చేయకూడదని, అపార్ ఐడి త్వరగా పూర్తి చేయాలని, 10వ తరగతి విద్యార్థుల సంసిద్ధత పేరిట 100 రోజులు యాక్షన్ ప్లాన్‌లో సంక్రాంతి సెలవులు కేవలం మూడు రోజులు మాత్రమే కుదించడాన్ని వ్యతిరేకించారు. మెగా పేరెంట్స్ మీటింగ్ పేరిట రకరకాల యాప్‌ల ద్వారా హెచ్ఎంలు, ఉపాధ్యాయుల మీద తీవ్ర మానసిక ఒత్తిడి తెస్తుందని, దీన్ని యుటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు ఎస్ అజాజ్ అహ్మద్ విద్యార్థుల దాడిలో మరణించడం చాలా అమానుషమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.

మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి -కనిగిరి

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఎ ఉగ్రనరసింహారెడ్డి కోరారు. పట్టణంలోని అమరావతి గ్రౌండ్లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదవాళ్లకు సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందన్నారు. జగనన్న కాలనీ పేరుతో లబ్ధిదారులు నిర్మించుకునేందుకు అవకాశం లేకపోవడంతో అక్కడ నిరూపయోగంగా మారాయని అన్నారు. తమది మంచి ప్రభుత్వమని అన్నారు. ఈనెల 11న ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ కనిగిరి రానున్నట్లు తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. కెఎంసి సెంటర్‌ను పైలట్ ప్రాజెక్టుగా చేపట్టినట్లు తెలిపారు. వైద్యం కోసం వచ్చేవారు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకు రావాలని పేర్కొన్నారు. భారీ వర్షంతో నాగుల చెరువులో నీరు చేరడం గొప్ప విషయం అన్నారు. కొండపై నుంచి వచ్చే వాగులు అన్నీ కలిపి నాగుల చెరువుకు వచ్చేవిధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఓవి రోడ్డు గురుంచి అసెంబ్లీలో మాట్లాడినట్లు తెలిపారు. త్వరలో రోడ్డు పనులు ప్రారంభం కానున్నాయని అన్నారు. ట్రిపుల్ ఐటి కళాశాల నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రిలయన్స్ గ్యాస్ ప్లాంట్‌ను అంబాని జన్మదిన సందర్భంగా ప్రారంభోత్సవం చేపట్టేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. డయాలసిస్ యూనిట్‌ను రెండు షిఫ్టుల్లో చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. నవోదయ స్కూల్ ఏర్పాటుకు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డితో కలసి కృషి చేస్తామని అన్నారు. బైపాస్ రోడ్డు 3 నెలల్లో పూర్తి చేయిస్తామని అన్నారు. 70 వేలు తెలుగుదేశం సభ్యత్వం చేసి రాష్ట్రంలో టాప్‌టెన్‌లో ఉన్నట్లు తెలిపారు. సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు రాచమల్ల శ్రీనివాసరెడ్డి, షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, వివిఆర్ మనోహరరావు, స్థానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

యూన్ అధికారాల నిలిపివేత

- పాలక కన్జర్వేటివ్ పార్టీ మద్దతు

సియోల్ : దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్‌సుక్ యేల్ రాజ్యాంగ అధికారాల నిలిపివేతకు పాలక కన్జర్వేటివ్ పీపుల్ పవర్ పార్టీ (పిపిపి) చీఫ్ హన్ డాంగ్ హున్ శుక్రవారం మద్దతు తెలిపారు. యూన్ అధ్యక్ష బాధ్యతలు, అధికారాన్ని వెంటనే నిలిపివేయాల్సి వుందని పార్టీ సమావేశంలో పేర్కొన్నారు. యూన్ తిరిగి మార్షల్ లాను విధించేందుకు యత్నించడం వంటి విపరీత చర్యలకు దిగే ప్రమాదం ఉందని అన్నారు. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని నిరాధారమైన నిందలు వేస్తూ, కొందరు కీలక నేతలను అరెస్ట్ చేసి, నిర్బంధించాల్సిందిగా యూన్ దేశ డిఫెన్స్ కౌంటర్ ఇంటెలిజెన్స్ కమాండర్ (డిసిసి)ని ఆదేశించినట్లు తమకు నిఘా సమాచారం అందిందని హాన్ తెలిపారు. రిపబ్లిక్ ఆఫ్ కొరియా, దాని ప్రజలను రక్షించడానికి అధ్యక్షుడు యూన్‌సుక్ యేల్ అధికార బాధ్యతలను తక్షణమే నిలిపివేయడం అత్యవసరమని తాను నిర్ణయించినట్లు చెప్పారు. మార్షల్ లా విధించడం రాజ్యాంగ విరుద్ధం అని గతంలో హాన్ వాదించిన సంగతి తెలిసిందే. ప్రతిపక్షాలు ఇప్పటికే అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. దీనిపై చర్చ అనంతరం శనివారం ఓటింగ్‌కు వెళ్లనుంది. మార్షల్ లా విధించడంలో మిలటరీ పాత్రపై జడ్జీలతో దర్యాప్తు చేపడతామని ఉప రక్షణ మంత్రి కిమ్ సియోన్ హో ప్రకటించారు. విచారణలో మిలటరీ ప్రాసిక్యూటర్లు కూడా పాల్గొంటారని చెప్పారు. యూన్, మిలటరీ నేతలు రెండవ సారి మార్షల్ లా విధించవచ్చనే మీడియా వార్తలను ఖండించారు. మార్షల్ లా అమలు చేయాలనే డిమాండ్ ఉన్నప్పటికీ, రక్షణ శాఖ, జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ దానిని కచ్చితంగా అంగీకరించరని కిమ్ పేర్కొన్నారు.

కొనసాగుతున్న దేశవ్యాప్త నిరసనలు

బుధవారం నుండి వేలాది మంది నిరసనకారులు సియోల్ వీధుల్లో ఆందోళన చేపడుతున్నారు. అధ్యక్షుడు యూన్ రాజీనామా చేయకుంటే దేశవ్యాప్తంగా ఈనెల 11 నుంచి నిరవధిక సమ్మె నిర్వహిస్తామని కొరియన్ కార్మిక సంఘాల సమాఖ్య (కెసిటియు) హెచ్చరించింది.

'మోడీ-అదాని భాయి భాయి'

(మొదటిపేజీ తరువాయి)

ఎంపి సంబిత్ పాత్రపై కాంగ్రెస్ ఎంపి హిబి ఈడెన్ ప్రివిలేజ్ నోటీసు దాఖలు చేశారు.

రూ.500 నోట్ల కట్టపై కలకలం

రాజ్యసభలో డబ్బుల కట్టల వ్యవహారంతో కలకలం సృష్టించింది. రాజ్యసభలోని గురువారం రూ.500 నోట్ల కట్టలు దీనిపై అధికార, ప్రతిపక్షాల మధ్య గందరగోళం నెలకొంది. కాంగ్రెస్ ఎంపి అభిషేక్ సింఘ్వీ సీటులో దొరికాయని రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ అన్నారు. దీనిపై విచారణకు ఆదేశించానని తెలిపారు. అభిషేక్ సింఘ్వీ పేరు ఎత్తడంపై ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే అభ్యంతరం వ్యక్తం చేశారు. విచారణ జరుగుతుందని చెప్పినప్పుడు, ఫలాన సభ్యుడి పేరును ఎలా ప్రకటిస్తారని ధ్వజమెత్తారు.

నేను 1.30 గంటలకే పార్లమెంట్ నుంచి వెళ్లిపోయాను : అభిషేక్ సింఘ్వీ

దీనిపై అభిషేక్ మను సింఘ్వీ మాట్లాడుతూ.. 'ఇప్పుడే మొదటిసారి విన్నా. ఇప్పటి వరకు దాని గురించి వినలేదు. నేను రాజ్యసభకు వెళ్ళేటప్పుడు ఒక రూ.500 నోటును తీసుకెళ్తాను. మొదటిసారి విన్నాను. నేను నిన్న మధ్యాహ్నం 12:57 గంటలకు సభలోకి వచ్చాను. మధ్యాహ్నం 1 గంటకు సభ్యులు ఎక్కువ మంది వచ్చారు. అప్పుడు నేను 1:30 గంటల వరకు అయోధ్య ప్రసాద్‌తో క్యాంటీన్‌లో కూర్చున్నాను. ఆపై పార్లమెంట్ నుంచి వెళ్లిపోయాను' అని కాంగ్రెస్ అభ్యర్థి అభిషేక్ సింఘ్వీ అన్నారు. తన సీటుపై ఉన్న నగదు గురించి తనకు తెలియదని, ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ ప్రకటన ద్వారా మాత్రమే ఈ సంఘటన గురించి తెలుసుకున్నానని పేర్కొన్నారు.

రాజ్యసభలో నోట్ల ఘటనపై దర్యాప్తు చేయాలని అభిషేక్ సింఘ్వీ డిమాండ్ చేశారు. తన సీటు నుంచి నగదు రికవరీ విచిత్రమని, ఇది ముమ్మాటికీ భద్రతాలోపమని పేర్కొన్నారు. ఎవరైనా సభ్యుడు సభకు గైర్హాజరైతే, ఆయన సీటుపైన గంజాయి వేయకుండా గాజు ఎన్‌క్లోజర్ ఏర్పాటు చేయాలని సింఘ్వీ డిమాండ్ చేశారు. ప్రతి సమస్యపై రాజకీయాలతో ముడిపెట్టడం మన వ్యవస్థను చెడుగా చూపుతుందని అన్నారు. సభలోని ప్రతిదీ 'చౌక వ్యూహాలు', ఆరోపణలు, ప్రత్యారోపణలకు దారితీయకూడదని, ఎంపిల స్థాయిని కించపరిచేలా చేయరాదని అన్నారు. ఎంపిలు ఇంటికి వెళ్లే ముందు తమ సీటుకు తాళం వేసి ఉండేలా ప్రతి సీటు చుట్టూ ముళ్ల తీగలు వేయాలని లేదా గ్లాస్ ఎన్‌క్లోజర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

సనాతనం కాదు, సమధర్మం కావాలి

(మొదటిపేజీ తరువాయి)

నిర్మూలించేందుకు, సమాన ధర్మాన్ని ముందుకు తీసుకువెళ్లాలని చెప్పారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ, దేశంలో రాజ్యాంగాన్ని కాకుండా మను సంస్కృతిని అమలు చేసేందుకు మనువాదులు ప్రయత్నిస్తున్నారన్నారు. అలాంటి వారి చర్యలను వ్యతిరేకించాలని కోరారు. రాజ్యాంగాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలన్నారు. మనువాదులు పెంచి పోషిస్తున్న కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పని చేయాలన్నారు. వారి నుంచి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలనే ప్రధాన లక్ష్యంతో కెవిపిఎస్ పని చేస్తుందన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి క్రాంతి, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న సుమమాల అధ్యక్షులు కె.భాస్కరరావు, విగ్రహ కమిటీ సభ్యులు శామ్, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

రైతులపై దాష్టీకం

శంభు సరిహద్దు వద్ద రబ్బర్ బుల్లెట్లు, టియర్ గ్యాస్ ప్రయోగించిన హర్యానా పోలీసులు

యుపిలో 200 మంది అన్నదాతల అరెస్టు

రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఉత్తరప్రదేశ్‌లోని ఆదిత్యనాథ్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రైతుల పోరాటం ఉధృతమవుతోంది. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) ఆధ్వర్యాన వరుసగా రెండోరోజైన శుక్రవారం జరిగిన ఆందోళనలో దాదాపు 200 మంది రైతులను అరెస్టు చేశారు. ఈ ఆందోళనకు నాయకత్వం వహించిన మహిళలు జైలుకు వెళ్లారు. యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై జీరో పాయింట్ వద్ద నిర్వహించిన ర్యాలీలో రైతులు ముందుకు సాగారు. సాధ్యమైన చోటల్లా ముందుకు సాగాలన్న ఎస్‌కెఎం నిర్ణయాన్ని రైతులు అమలు చేశారు. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం తమను జైల్లో పెట్టి పోరాటాన్ని అణచివేసేందుకు ప్రయత్నించడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) నాయకుడు రూపేష్ వర్మ కూడా జైలుకు వెళ్లారు. శనివారం నేతలు సమావేశమై యుపిలో చేపట్టాల్సిన పోరాట వ్యూహంపై నిర్ణయం తీసుకోనున్నారు. ప్రాజెక్టుల అవసరాల కోసం పెద్ద మొత్తంలో వ్యవసాయ భూమిని వదులుకోవాల్సిన రైతులు న్యాయమైన పరిహారం ఇవ్వాలని కోరుతూ రెండేళ్లుగా ఇక్కడ ఆందోళన సాగిస్తున్నారు. నిరసన కేంద్రం వద్ద యుపి పోలీసుల అదనపు సిబ్బందిని మోహరించారు.

మరోవైపు పంజాబ్-హర్యానా సరిహద్దులోని శంభులో రైతులు తిరిగి ప్రారంభించిన ఢిల్లీ చలో మార్చ్‌పై హర్యానాలోని బిజెపి ప్రభుత్వం టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లను ప్రయోగించింది. బికెయు (రివల్యూషనరీ) అధ్యక్షులు సుర్జీత్ సింగ్ సహా పలువురు గాయపడ్డారు. శుక్రవారం ఉదయం 101 మంది రైతులు శాంతియుతంగా పాదయాత్ర ప్రారంభించారు. రైతులను అడ్డుకునేందుకు పోలీసులు ఏడు అంచెల కంచెలను సిద్ధం చేశారు. మొదటి అడ్డుగోడలను తొలగించుకుని రైతులు సరిహద్దు దాటిన

లాఠీఛార్జి చేస్తున్న పోలీసులు

అంచెల కంచెలనువెంటనే టియర్ గ్యాస్‌తో దాడి ప్రారంభమైంది. ట్రాక్టర్లు లేకుండా వస్తున్న రైతులను అడ్డుకోవద్దని హైకోర్టు ఆదేశించినా ఆ ప్రాంతంలో భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బిఎన్ఎస్ఎస్) సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు ప్రకటించి పోలీసులు దౌర్జన్యానికి దిగారు. పలువురు గాయపడటంతో పాదయాత్రను విరమిస్తున్నట్లు ప్రకటించిన రైతు నాయకుడు సర్వన్‌సింగ్ పత్తర్.. శనివారం తిరిగి ప్రారంభిస్తామని తెలిపారు. ఫిబ్రవరిలో నిలిపివేసిన ఢిల్లీ చలో మార్చ్‌ను ఎస్‌కెఎం (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా తిరిగి ప్రారంభించాయి. ఎంఎస్‌పి చట్టాన్ని అమలు చేయడం, రుణమాఫీ, పంటల బీమా తదితర డిమాండ్లతో ఢిల్లీ చలో మార్చ్ సాగుతోంది. రైతుల ఢిల్లీ చలో మార్చ్ నేపథ్యంలో అంబాలాలో 11 గ్రామాల్లో ఇంటర్నెట్, ఎస్ఎంఎస్‌లను కూడా నిషేధించారు. ఈ నిషేధం డిసెంబర్ 9 వరకు ఉంటుందని హర్యానా ప్రభుత్వం తెలిపింది.

రైతులపై అణచివేత చర్యలు దారుణం : ఎఐకెఎస్

గౌతంబుద్ధనగర్‌లో రైతులపై ఉత్తర ప్రదేశ్ పోలీసుల దాడిని ఎఐకెఎస్ తీవ్రంగా ఖండించింది. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం రైతుల ఉద్యమాన్ని బలవంతంగా అణిచివేయడానికి ప్రయత్నిస్తోందని విమర్శించింది. రైతుల డిమాండ్లను పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. పోలీసులు రైతుల ఇళ్లకు వెళ్లి, వారిని బెదిరించి గృహనిర్బంధం చేస్తున్నారని, రోడ్లపై కూడా అరెస్టు చేస్తున్నారని విమర్శించింది. యుపి ప్రభుత్వం, గౌతమ్ బుద్ధనగర్ జిల్లా యంత్రాంగం అప్రజాస్వామిక, నిరంకుశ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపింది. రైతుల ప్రాథమిక హక్కులను యుపి ప్రభుత్వం ఉల్లంఘిస్తోందని విమర్శించింది. అరెస్టు చేసిన రైతులందరినీ వెంటనే విడుదల చేయాలని యుపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. నిరసన తెలిపే రాజ్యాంగ హక్కును ఉల్లంఘించడం సరికాదని విమర్శించింది. యుపి ప్రభుత్వం అణచివేతను కొనసాగిస్తే, రైతు ఉద్యమానికి మద్దతుగా దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతాయని ఎఐకెఎస్ హెచ్చరించింది.

మణిపూర్‌లో మోడీ పర్యటించాలి

- ఇండియా బ్లాక్ పార్టీల డిమాండ్
- జంతర్‌మంతర్ వద్ద నిరసనకు అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ : మణిపూర్‌లో శాంతి పునరుద్ధరణ కోసం ఆ రాష్ట్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటించాలని ఇండియా బ్లాక్‌లోని పది పార్టీల నేతలు డిమాండ్ చేశారు. మణిపూర్ ప్రజలతో మోడీ ప్రత్యక్ష ప్రమేయం, చురుకైన క్రియాశీలతే ఆ రాష్ట్రాన్ని మళ్లీ సాధారణ స్థితికి తీసుకురాగలదని అన్నారు. మణిపూర్‌లో ఇండియా బ్లాక్‌కు చెందిన నాయకులు శుక్రవారం న్యూఢిల్లీలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిసిసి మణిపూర్ చీఫ్ కె మేఘచంద్ర మాట్లాడుతూ 'మేం జంతర్ మంతర్ వద్ద నిరసన నిర్వహించాల్సి ఉంది. అధికారులు మా అభ్యర్థనను తిరస్కరించారు. నిరసన తెలిపే మా హక్కును నిరాకరించడం దురదృష్టకరం. మా నిరసన వివిధ రూపాల్లో కొనసాగుతుంది' అని అన్నారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రధానికి అందజేశామన్నారు. 'మణిపూర్ కూడా భారత్‌లో భాగమే, అయినా గత 18 నెలలుగా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంది. వందల మంది మరణించారు. 60 వేల మందికి పైగా ప్రజలు సహాయక శిబిరాల్లో ఉన్నారు. మేం ఇంకా ఎంతకాలం బాధపడాలి' అని ఆయన ప్రశ్నించారు.

మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రం నేరుగా నియంత్రిస్తోందని, మణిపూర్ ముఖ్యమంత్రి కాగితపు పులిలా మాత్రమే ఉన్నారని, ఇది అప్రకటిత రాష్ట్రపతి పాలనలా ఉందని విమర్శించారు. 'మణిపూర్ ప్రస్తుత సంక్షోభంపై మోడీ మాట్లాడటం లేదు. రాష్ట్రంలో పర్యటించలేదు. కనీసం చర్చలకు ప్రతినిధులను ఆహ్వానించలేదు. ఇది మణిపూర్‌పై ప్రధానమంత్రి, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి స్పష్టమైన ఉదాహరణ' అని పేర్కొన్నారు.

మణిపూర్‌కు చెందిన 10 రాజకీయ పార్టీల కన్వీనర్ క్షేత్రిమయుం శంతా మాట్లాడుతూ 'మణిపూర్‌లో శాంతిని పునరుద్ధరించాలని కోరడానికి మూడు వేల కిలోమీటర్ల దూరం నుంచి వచ్చామని, కానీ నిరసన నిర్వహించడానికి మాకు అనుమతి నిరాకరించారు' అని అన్నారు. మణిపూర్‌పై కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నామని తెలిపారు. బిజెపి డబుల్ ఇంజిన్ ప్రభుత్వాల కారణంగానే మేం ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్నామని విమర్శించారు.

ఇంఫాల్‌లో స్కాలర్‌షిప్‌ల కోసం ఆందోళన చేస్తున్న గిరిజన విద్యార్థులు

మణిపూర్ విద్యార్థులపై టియర్ గ్యాస్

- ఎస్‌టి స్కాలర్‌షిప్‌ల కోసం ఆందోళన చేస్తున్న వారిపై పోలీసుల జులుం

ఇంఫాల్ : స్కాలర్‌షిప్‌ల కోసం ఆందోళన చేస్తున్న మణిపూర్ విద్యార్థులపై పోలీసులు దాష్టీకం ప్రదర్శించారు. 2023-24కు చెందిన ఎస్‌టి స్కాలర్‌షిప్‌ల నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మణిపూర్‌లో వివిధ కళాశాలల విద్యార్థులు మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లోని రాజ్‌భవన్ సమీపంలో శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ఆల్ కాలేజ్ ట్రైబల్ స్టూడెంట్స్ యూనియన్ (ఎసిటిఎస్‌యు) ఆధ్వర్యంలో విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. భద్రతా బలగాలు విద్యార్థులు ర్యాలీ చేపట్టకుండా అడ్డుకోవడంతో కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలీసులు బాష్పవాయువు షెల్స్‌ను ప్రయోగించి, విద్యార్థులను చెదరగొట్టారు. ఈ ఘటనలో కొంత మంది విద్యార్థులు గాయపడ్డారు.

ప్రధాని బార్నియర్ రాజీనామా

- ఫ్రాన్స్‌లో ముదిరిన రాజకీయ సంక్షోభం

పారిస్: ప్రధానమంత్రి రాజీనామాతో ఫ్రెంచ్ రాజకీయ సంక్షోభం మరింత ముదిరింది. ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో మిచెల్ బార్నియార్ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం కుప్పకూలింది. మొత్తం 577 స్థానాలున్న పార్లమెంటులో 331 మంది సభ్యులు అవిశ్వాస తీర్మానానికి మద్దతు తెలపడంతో బార్నియర్‌కు ఘోర పరాభవం ఎదురైంది. ఫ్రాన్స్ చరిత్రలో అతి తక్కువ కాలం పాటు ప్రధానిగా ఉన్న వ్యక్తిగా బార్నియర్ నిలిచాడు. ఇప్పుడతని స్థానంలో కొత్త ప్రధానిని నియమించేందుకు అధ్యక్షుడు మాక్రాన్ కసరత్తు ప్రారంభించారు. సౌదీ అరేబియాలో పర్యటనను అర్థాంతరంగా ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన బార్నియర్ శుక్రవారం తన రాజీనామా లేఖను అధ్యక్షుడి ఆమోదానికి పంపారు.



అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ ఫలితాన్ని జాగ్రత్తగా ఆలకిస్తున్న ఫ్రెంచి ప్రధాని మిచెల్ బార్నియర్, ఇతర కేబినెట్ సహచరులు

బడ్జెట్‌లో సామాజిక భద్రతకు నిధుల కోత పెట్టే పలు పొదుపు చర్యలను ప్రభుత్వం ప్రతిపాదించడంతో అన్ని వైపుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీంతో పార్లమెంటు ఆమోదంతో నిమిత్తం లేకుండా కార్యనిర్వాహక అధికారాలను ఉపయోగించి బడ్జెట్ ఆమోదం పొందినట్లు ప్రభుత్వం ప్రకటించుకుంది. దీనిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన రాడికల్ లెఫ్ట్, పచ్చి మితవాది మేరీ లీపెన్ నాయకత్వంలనో నేషనల్ ర్యాలీ పార్టీలు రెండూ అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటు వేయడంతో ప్రభుత్వం పతనమైంది. ఇది బార్నియర్ ప్రభుత్వ వైఫల్యం మాత్రమే కాదు, అధ్యక్షుడు మాక్రాన్ వైఫల్యం కూడా. అందుకే అధ్యక్షుడిగా మాక్రాన్ కూడా తప్పుకోవాలన్న డిమాండ్ ఊపందుకుంది. దేశ అభివృద్ధికి పెద్ద అడ్డంకి మాక్రానేనని రాడికల్ లెఫ్ట్ పార్టీ నాయకుడు మెథిల్డే పనోట్ అన్నారు. బార్నియర్ నిష్క్రమణ మాక్రాన్ ప్రభుత్వ దుర్బలత్వాన్ని తెలియజేస్తోంది. మాక్రాన్ మాత్రం తన పదవీ కాల పరిమితి పూర్తయ్యే దాకా గద్దె దిగే ప్రసక్తే లేదంటున్నారు. అధ్యక్షునిగా మాక్రాన్ పదవీ కాల పరిమితి 2025 సంవత్సరంలో ముగుస్తుంది. పార్లమెంటరీ మెజార్టీ లేకుండా ఎన్నికైన అతని ప్రభుత్వం బడ్జెట్‌ను ఆమోదించడానికి బలహీనమైన పొత్తులపై ఆధారపడింది. ఈ ఎత్తుగడ ఇప్పుడు బెడిసికొట్టింది.

ఫెంగల్ తుపాను సాయంగా

తమిళనాడుకు రూ.944 కోట్లు

న్యూఢిల్లీ: ఫెంగల్ తుపాను కారణంగా దెబ్బ తిన్న తమిళనాడుకు రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి నుంచి రూ.944 కోట్లు విడుదలజేయడానికి కేంద్ర హోం మంత్రిత్వశాఖ శుక్రవారం ఆమోదం తెలిపింది. దీనిని రెండు విడతలుగా అందజేయనున్నట్లు ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. కేంద్ర బృందం నుండి మదింపు నివేదికలను స్వీకరించిన తర్వాత జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి నుండి అదనపు నిధులు ఇచ్చే విషయం పరిశీలిస్తామని హోం శాఖ హామీ ఇచ్చింది. కేరళలో వయనాడ్ బాధితులకు కేంద్రం ఇప్పటికీ ఒక్క పైసా కూడా సాయం అందజేయకపోవడం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వివక్ష ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది.

ఫెంగల్ నష్టాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని, తమిళనాడుకు యుద్ధ ప్రాతిపదికన సహాయం ప్రకటించాలని కేంద్రాన్ని ఆలిండియా కిసాన్ సభ (ఎఐకెఎస్) డిమాండ్ చేసింది.

అందరికీ స్మార్ట్ మీటర్లు

(మొదటిపేజీ తరువాయి)

ప్రతిపాదనలు సమర్పించినట్లు డిస్కమ్‌లు తాజాగా ఇఆర్‌సికి అందజేసిన నివేదికలో పేర్కొన్నాయి. అప్పట్లో ఈ ప్రతిపాదనను టిడిపి తీవ్రంగా వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. తాజాగా టిడిపి ప్రభుత్వం ఆ ప్రతిపాదనలను మరోమారు సమర్పించడంతో పాటు, వినియోగదారులందరికీ వర్తింపజేయడానికి, డిమాండ్‌ను బట్టి టారిఫ్‌ను మార్చడానికి ఇఆర్‌సి అనుమతి కోరింది.

ఆందోళన చేస్తున్న వ్యవసాయ కార్మికులు, మాట్లాడుతున్న బి.వెంకట్ (ఇన్‌సెట్‌లో)

ఉపాధి హామీ రక్షణకు దేశవ్యాప్త ఉద్యమం

- పార్లమెంట్ మార్చ్‌లో ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి వెంకట్
- సిపిఎం ఎంపి శివదాసన్ సంఘీభావం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఉపాధి హామీ పరిరక్షణకు దేశవ్యాప్తంగా ఉద్యమించాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని, రైతు కూలీల వ్యతిరేక విధానాలను మానుకోవాలని డిమాండ్ చేస్తూ జాతీయ ఉపాధి హామీ చట్టం సంఘర్షణ మోర్చా ఆధ్వర్యాన శుక్రవారం పార్లమెంట్ మార్చ్ జరిగింది. ఈ మార్చ్‌కు సిపిఎం ఎంపి వి శివదాసన్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బి వెంకట్ మాట్లాడుతూ.. ఉపాధి వేతనాలు పెంచాలని అడిగితే కులం, మతం పేరుతో దాడులు చేస్తున్నారని విమర్శించారు. పేదరికాన్ని నిర్మూలిస్తామని, ప్రపంచానికి ఆహారం పెడతామని ప్రధాని మోడీ దేశాలు తిరుగుతున్నారని, కానీ ఈ దేశంలో పేదలు, ఉపాధి హామీ కూలీలకు వేతనాలు పెంచటం లేదని విమర్శించారు. బడ్జెట్‌లో నిధుల కోత విధించడం దారుణమన్నారు. యుపిఎ ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు నాలుగు శాతం నిధులు కేటాయిస్తే, బిజెపి ప్రభుత్వం కేవలం 1.37 శాతానికి తగ్గించి ఉపాధిహామీ కూలీల పొట్టకొడుతోందని విమర్శించారు. బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి కేవలం రూ.6 లక్షల కోట్లు కేటాయిస్తే ప్రతి కూలీకి వంద పని దినాలు కల్పించవచ్చన్నారు. పని కల్పించకుండానే దేశవ్యాప్తంగా పది కోట్ల మంది కూలీల పేర్లను జాబ్ కార్డుల నుండి తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం 40 రోజుల పని దినాలను మాత్రమే కల్పించారని విమర్శించారు. ఎంపిల ఇళ్లను ముట్టడించి, సమస్యలను పార్లమెంట్‌లో మాట్లాడేటట్లు చేయాలని సూచించారు. ఉపాధి నిధులు, బడ్జెట్ గురించి అడిగితే ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో కులం, మతం పేరుతో దాడులు చేస్తున్నారని విమర్శించారు. పేదలందరూ ఒక్కటై ఈ పేదల వ్యతిరేక ప్రభుత్వంపై తిరగబడాలన్నారు. ఉపాధి హామీ వల్ల పేదలు ఆత్మగౌరవంతో బతుకుతున్నారని, ఈ పరిస్థితి కేంద్రానికి ఇష్టం లేదని విమర్శించారు. అందువల్లే నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తోందని అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, పేదలందరూ ఏకమై భూమి కోసం, ఉపాధి కోసం, అంటరానితనం నిర్మూలన కోసం అంబేద్కర్ అందించిన రాజ్యాంగ స్ఫూర్తితో ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. ధర్నాలో దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్, వివిధ రాష్ట్రాల నాయకులు, ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

రైతుల రుణ పరిమితి పెంపు

- తగ్గనున్న జిడిపి • పెరగనున్న ద్రవ్యోల్బణం
- మ్యూల్ ఎకౌంట్లపై దృష్టి : ఆర్‌బిఐ ఎంపిసి నిర్ణయాలు

ముంబయి : అధిక వడ్డీ రేట్లతో ఒత్తిడిని ఎదుర్కొంటున్న రుణ గ్రహీతలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మరోమారు నిరాశ మిగిల్చింది. రైతులకు రుణ పరిమితిని పెంచింది. ఈ నెల 4 నుంచి మూడు రోజుల పాటు జరిగిన ద్రవ్య పరపతి విధాన సమీక్ష (ఎంపిసి) భేటీ నిర్ణయాలను శుక్రవారం ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ మీడియాకు వెల్లడించారు. చిన్న, సన్నకారు రైతులకు తనఖా రహిత వ్యవసాయ రుణాల పరిమితిని రూ.2 లక్షలకు పెంచుతున్నామన్నారు. కీలక వడ్డీ రేట్లను వరుసగా 11వ సారి యథాతథంగా కొనసాగించాలని ఆర్‌బిఐ నిర్ణయించింది. బ్యాంకుల్లో నగదు లభ్యత సమస్యలను పరిష్కరించాలని భావించినట్లు శక్తికాంత తెలిపారు. ఇందుకోసం నగదు నిల్వల నిష్పత్తి (సిఆర్‌ఆర్)ను 4.5 శాతం నుంచి 4 శాతానికి తగ్గించామన్నారు. దీంతో బ్యాంకులు మరిన్ని రుణాలు మంజూరు చేసేందుకు వీలుంటుందన్నారు. ఈ నిర్ణయంతో బ్యాంకింగ్‌లోకి అదనంగా రూ.1.16 లక్షల కోట్ల నిధులు అందుబాటులోకి రానున్నాయన్నారు.

వరుసగా 11వ సారి రెపో రేటును 6.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు శక్తికాంత వెల్లడించారు. 2024-25లో వాస్తవ జిడిపి వృద్ధి రేటు 6.6 శాతంగా ఉండొచ్చని అంచనా వేశారు. గత సమీక్షలో ఈ అంచనా 7.2 శాతంగా ఉంది. జులై-సెప్టెంబరు త్రైమాసికంలో వృద్ధి రేటు అంచనాల కంటే భారీగా తగ్గి 5.4 శాతంగా నమోదైంది. దీంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25కు గాను జిడిపి అంచనాలకు భారీగా కోత పెట్టింది. ఇంతక్రితం 2023-24లో ఏకంగా 8.2 శాతం వృద్ధి చోటు చేసుకుంది. దీంతో పోల్చితే భారీగా తగ్గనుందని స్పష్టమవుతోంది. 2024-25లో రిటైల్ ద్రవ్యోల్బణం అంచనాలను ఆర్‌బిఐ పెంచింది. గతంలో దీన్ని 4.5శాతంగా పేర్కొనగా.. తాజాగా 4.8శాతానికి పెరగొచ్చని విశ్లేషించింది. ఆహార పదార్థాల ధరల పెరుగుదలతో ద్రవ్యోల్బణం అంచనాలను పెంచాల్సి వచ్చిందన్నారు. రూపాయి విలువ బలోపేతానికి ఎన్‌ఆర్ఐ డిపాజిట్లపై వడ్డీరేటు పరిమితిని పెంచుతున్నామన్నారు.

ఆ సైబర్ ఖాతాల పని పట్టాలి

అన్యాయంగా అమాయకుల సొమ్మును కొల్లగొడుతోన్న సైబర్ నేరగాళ్ల పనిపట్టేందుకు 'జీరో ఫైనాన్షియల్ ఫ్రాడ్స్' పేరిట ఆర్‌బిఐ హ్యాకథాన్ నిర్వహిస్తోందని శక్తికాంత అన్నారు. ఎఐ, మెషిన్ లెర్నింగ్‌తో పనిచేసే మ్యూల్ హంటర్ ఎఐ మోడల్‌ను ఆవిష్కరించామన్నారు. తమ రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్ దీన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా నిర్వహిస్తోందని తెలిపారు. రెండు పెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకులతో కలిసి ప్రయోగాత్మకంగా నిర్వహించిన పరీక్షల్లో సత్ఫలితాలు వచ్చాయని, మిగిలిన బ్యాంకులు కూడా ఇన్నోవేషన్ హబ్‌తో చేతులు కలపాలన్నారు.

ఆర్‌బిఐ నిర్ణయాలు స్టాక్ మార్కెట్లు, ఇన్వెస్టర్లకు రుచించలేదు. దీంతో వరుసగా ఐదు రోజులు లాభాల్లో సాగిన మార్కెట్లకు శుక్రవారం బ్రేక్ పడింది. బిఎస్ఇ సెన్సెక్స్ తుదకు 57 పాయింట్ల నష్టంతో 81,709కు జారింది. నిఫ్టీ 36 పాయింట్ల నష్టంతో 24,673 వద్ద ముగిసింది.

నాలెడ్జ్ హబ్‌గా రాష్ట్రం

(మొదటిపేజీ తరువాయి)

మూడు నెలలకు ఓసారి డీప్ టెక్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తామని తెలిపారు.

ఎఐ, మెషిన్ లెర్నింగ్‌తో పలు సేవలు

రాష్ట్ర ప్రభుత్వం వద్ద పెద్ద మొత్తంలో డేటా ఉందని, ఎఐ, మెషిన్ లెర్నింగ్ ద్వారా సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటామని చంద్రబాబు తెలిపారు. వాతావరణ పరిస్థితులపై రైతులను అప్రమత్తం చేసే సందేశాలు పంపేందుకు టెక్నాలజీ దోహదపడుతుందన్నారు. పంటల్లో తెగుళ్ల నివారణకు డ్రోన్ ద్వారా పురుగుల మందులను వినియోగిస్తామని తెలిపారు. డ్రోన్ సాయంతో శాంతిభద్రతలను కాపాడతామన్నారు. టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా వైద్య సేవల ఖర్చులను భారీగా తగ్గించుకోవచ్చని తెలిపారు. ప్రస్తుతం స్వర్ణాంధ్ర-2047 విజన్‌ను సిద్ధం చేస్తున్నామని, అందులో పది ప్రణాళికా సూత్రాలను తీసుకుని రాష్ట్రాన్ని 15 శాతం వృద్ధిరేటు దిశగా నడిపిస్తామని అన్నారు. డీప్ టెక్‌తో ఉపాధి అవకాశాలను, సంపదలను సృష్టిస్తామని తెలిపారు. పేదలు ఉన్నత స్థాయిలోకి రావాలంటే అధిక సంపద కలిగిన వారు వారిని దత్తత తీసుకుంటే తద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చన్నారు. దీనికోసం అందరూ చేతులు కలపాలని కోరారు. నాలెడ్జ్ ఎకానమీ భవిష్యత్ నగరంగా వైజాగ్ నగరం నిలుస్తుందని కితాబిచ్చారు. గత ఐదేళ్ల ప్రభుత్వ అసమర్థ పాలన వల్ల రాష్ట్రంలో అనేక వారసత్వ సమస్యలు తలెత్తాయని, వాటిని సరిదిద్ది ముందుకెళ్తున్నామని తెలిపారు.

విశాఖలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడి

సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. వైజాగ్‌లో గ్రీన్ హైడ్రోజన్ ఎనర్జీ ప్రాజెక్టులో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఎన్‌టిపిసి-ఎపిజెన్‌కో మధ్య ఒప్పందం జరిగిందన్నారు. పిఎం సూర్యఘర్ పథకం ద్వారా ఎవరైనా ఇంటి పైకప్పు మీద సోలార్ రూఫ్ టాప్ సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చని, గృహ అవసరాలకుపోను మిగిలింది గ్రిడ్‌కు అమ్ముకోవచ్చని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఇంటి నుంచీ ఒక పారిశ్రామికవేత్త కోసం ప్రయత్నాలు చేస్తున్నామని, అదే తమ పారిశ్రామిక విధానమని పేర్కొన్నారు. సదస్సులో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్, పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

ఏడు ఎంఒయులు

డీప్ టెక్ సదస్సులో గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (జిఎఫ్ఎస్‌టి)కు, వివిధ కంపెనీలకు మధ్య ఏడు ఒప్పందాలు జరిగాయి. విద్య, వైద్య రంగాల్లో టెక్నాలజీ, అడ్వాన్స్‌డ్ స్టడీస్, మహిళా సాధికారత తదితర అంశాలపై జిఎఫ్ఎస్‌టితో సమగ్ర, జిఎస్‌ఆర్, ఫ్లూయింట్ గ్రిడ్ లిమిటెడ్, జర్మన్ వర్సిటీ ఒప్పందాలు చేసుకోగా, గేమ్ కంపెనీ రెండు ఎంఒయులు చేసుకుంది. సిఎంఎస్ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు ఆయా కంపెనీల ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సమక్షంలో ఎంఒయుల పత్రాలను మార్చుకున్నారు.

చిన్నారి

జమీందారు - పనివాడు

జమీందారు ఒక్కనాడు
ఊరువెళ్ల నెంచినాడు
పాలేరు బండితోల
పయనమై వెళ్ళినాడు.

గాలి వీచే నెమ్మదిగా
చినుకు రాలే తుంపరగా
వాన పెద్ద దాయెను
బండి సాగదాయెను

ఒక్క పెద్ద గోతిలోన
చక్రము పడి పోయెను.
లాగలేక ఎండ్లు రెండు
మొరాయించ సాగెను.

అదే దారిన పోతున్న
రామయ్య చూసినాడు
తలపాగా పైకి చుట్టి
సాయము అందించినాడు

జమీందారు, పాలేరు
ఒక్కసారి నెట్టగానే
గోతినుండి చక్రం వచ్చే
ఎడ్లు కూడ లాగగా.

సమయానికి చక్కగ
సాయం అందించినావు
అంటూ ఆ జమీందారు
డబ్బులివ్వ చూపెను.

'చిన్నపాటి సాయానికి
డబ్బులు నాకెందుకు?
ఏదైనా పనివుంటే
ఇస్తారా చేసేందుకు

నా పేరు రామయ్య
పనికోసం తిరుగుతున్న'
అనగానే జమీందారు
తన వెంట రమ్మనెను .

చెప్పిన పనులన్ని చేసి
ప్రతిభను చూపించాడు.
ఇంత తెలివుండి కూడ
ఇలావుండి పోయినావు.

అన్న వారి మాటలకు
ఒక్కనవ్వు నవ్వి రాము
'ఒక్కప్పుడు నేను కూడా
డబ్బులున్న ఆసామినే

మంచి సలహా ఇచ్చిన
గుమాస్తా మాట వినక
నష్టాలను చవిచూసి
ఈ స్థితికి వచ్చినాను.

ఆ సలహాలనే ఇప్పుడు
ఒక్కొక్కటి ఆచరింప
తెలివైన వాడనని
మీరు అనగ విన్నాను.'

'మంచి ఎవరు చెప్పినా
వెనువెంటనే వినాలి
చెడు చెప్పే వారిని
చూడనట్టు పోవాలి.

ఈ నిజం తెలుసుకొంటే
ఎదురుండదు ఏనాడు'
అంటూ ఆ రామయ్యకి
అభినందన తెలిపాడు

– కూచిమంచి నాగేంద్ర,
91821 27880

ఖాళీలు పూరించండి

పిల్లలూ, ఇక్కడ కొన్ని బొమ్మలు, వాటి పక్కనే వాటి పేర్లూ ఉన్నాయి. అయితే, స్పెల్లింగ్‌లో కొన్ని అక్షరాలు లేవు. వాటిని నింపండి.

నేను గీసిన బొమ్మ

గిడ్డి కావ్య, 6వ తరగతి,
ఎంపిపియుపి స్కూల్, నడవపల్లి,
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

JEEVANA జీవన the family

మీకోసం

పిండేసిన నిమ్మకాయ తొక్కలను కుక్కర్ అడుగుభాగంలో వేయడం వల్ల నలుపు పోతుంది.

జీవన సౌరభం

ఓడిపోయిన ప్రతిసారీ, గెలుపు ఎంతో దూరంలో లేదని గుర్తుంచుకోవాలి.

ఆచారం ముసుగులో విజృంభిస్తున్న

విష సంస్కృతి

ఒకప్పటిలా ఇప్పుడు ఏదీ లేదు. ఆచారం పేరుతో ఆర్భాటాలు ఎక్కువయ్యాయి. పెళ్లి, పేరంటం, బారసాల, రజస్వల.. ఫంక్షన్ ఏదైనా.. తాహతుకి మించి ఖర్చులు చేస్తున్నారు. అయితే ఇదంతా గతం.. పెళ్లిళ్ల, ఫంక్షన్లకు డ్యాన్సులు వేసే ఆచారం గతం నుండే ఉంది. చావుకి, తదనంతర క్రతువులకు పాటలు పాడే సంస్కృతి గురించి కూడా తెలుసు. అలాగే బీహార్ రాష్ట్రంలో 'బాజీకా నాచ్' పేరుతో పెళ్లిళ్ల, ఫంక్షన్లకు డ్యాన్సర్లతో నృత్యాలు చేయించే ఆచారం ఉంది. ఇప్పుడు అది చావుకి కూడా పాకింది. ఈ పైత్యం ఇంకా ముదిరి చచ్చిన వాళ్ల హోదాని తెలియజేసేందుకు, వాళ్ల కులం గొప్పతనాన్ని చెప్పేందుకు తుపాకీలతో బహిరంగంగా కాల్పులు జరుపుతున్నారు. ఇలా చేస్తున్నప్పుడే బుల్లెట్ తగిలి ఇటీవల ఓ యువకుడు మరణించాడు. ఈ మొత్తం వ్యవహారంలో సనాతనం, మనువాదం ముసుగులో కులం పెద్ద పీట వేస్తోంది. డ్యాన్సర్లని పిలవడం వెనుక మహిళల పట్ల అసభ్య ప్రవర్తన పెచ్చుమీరుతోంది.

బీహార్‌లో భోజ్‌పూర్, ఔరంగాబాద్, రోహతాస్ వంటి చోట్ల చావులను పెద్ద ఎత్తున సెలబ్రేట్ చేసుకోవడం ఇటీవల కాలంలో బాగా పెరిగిపోతోంది. పొట్ట కూటి కోసం పెళ్లిళ్ల, పండగలకి డ్యాన్సులు వేసే మహిళలకు చావులకు కూడా డ్యాన్సులు వేయమని ఆహ్వానాలు అందుతున్నాయి. చేతుల్లో తుపాకీలు పట్టుకుని, గాల్లో కాల్పులు జరుపుతూ రాత్రంతా నృత్యాలు చేయడం వారి పని. తుపాకీ కాల్పులు లేకపోతే ఆ చావు కార్యక్రమం పూర్తికానట్లే అని అక్కడ చాలామంది పెద్దలు భావిస్తున్నారు.

సాధారణంగా సమాజాన్ని ప్రభావితం చేసిన, గౌరవప్రదమైన వ్యక్తులు మరణిస్తే వారి గౌరవార్థం ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిస్తారు. ఆ కార్యక్రమంలో గాల్లోకి తుపాకీలు పేల్చడం ఆనవాయితీ. సరిగ్గా ఇక్కడ కూడా ఇదే జరుపుతున్నామంటారు అక్కడి పెద్దలు. అయితే ఇక్కడ ఆ వ్యక్తి గౌరవం కంటే అతని కులం పైచేయిగా ఉంటుంది.

15 ఏళ్లుగా డ్యాన్సింగ్ వృత్తిలో ఉన్న పాట్నాకి చెందిన ఓ డ్యాన్సర్ తన అనుభవాన్ని ఇలా చెబుతోంది. 'మేము పెళ్లిళ్లకి డ్యాన్సులు వేస్తాం. ఇప్పుడు చావులకి కూడా పిలుపులు వస్తున్నాయి. అయితే పెళ్లయినా, చావైనా మాకు పెద్దగా తేడా కనిపించడం లేదు. అవే పాటలు, డ్యాన్సులు, పొట్టి పొట్టి బట్టలు వేసుకుని రమ్మని కూడా ఆదేశాలు ఉంటాయి. డబ్బులు తీసుకోవాలంటే వాళ్ల చెప్పిన పని చేయాలని అసభ్య సంజ్ఞలు చేస్తారు. విపరీతంగా ప్రవర్తిస్తుంటారు'.

'పాటల ఎంపిక కూడా ఆయా వ్యక్తుల కులాన్ని బట్టి ఉంటుంది. వాళ్ల కులాన్ని, హోదాని గొప్పగా చూపించేందుకు తుపాకీలతో కాల్చమని కూడా ఆదేశిస్తుంటారు. మొదట్లో మేము చాలా భయపడేవాళ్లం. కానీ ఇప్పుడు అలవాటైపోయింది' ఆమె తన అనుభవాన్ని చెబుతోంది.

అసలు ఈ సంస్కృతి ఎందుకు వచ్చింది? దీని పర్యవసనాలు ఏంటి అనేదానిపై ఉత్తరప్రదేశ్ ఘాజీపూర్ పీజీ కాలేజీ లెక్చరర్ రామ్ నారాయణ ఇలా అంటున్నారు : 'భోజ్‌పూరీ సంస్కృతిలో చావు సందర్భాల్లో విషాదగీతాలు ఆలపించడం ఎప్పటి నుండో ఉంది. 'మృత్యు గీత్', 'నిర్గున్ గీత్', 'శ్రీ నారాయణి' పేరుతో వాటిని పిలుస్తారు. ఈ పాటలన్నీ సంతాపం తెలిపేవిగా ఉంటాయి. చనిపోయిన వ్యక్తుల గౌరవార్థం వాళ్లని గుర్తుకు తెచ్చుకుంటూ అప్పటికప్పుడు ఆశువుగా పదాలు కట్టి పాడే వారు కూడా ఉంటారు. కానీ ఇప్పుడు ఈ ఆచారంలో కులం తిష్టవేసుకుపోతోంది. ఇది సమాజంలో అనైక్యతకి దారితీస్తుంది. ఈ సంస్కృతి అనాదిగా వస్తున్న జానపద సంస్కృతికి విరుద్ధంగా ఉంటోంది. సామాజిక విలువలపై ఇది తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది' అని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మారుమూల గ్రామాలు, అక్షరాస్యత లేని ప్రజల్లో ఈ విష సంస్కృతి ప్రబలడం లేదు. 2011 జనగణన ప్రకారం రాష్ట్రంలోనే అత్యధిక అక్షరాస్యత గల ప్రాంతాలుగా రోహతాస్ (73.37), భోజపూర్ (72.79) ఉన్నాయి. ఈ నిష్పత్తి దశాబ్దకాలంలో పెరిగింది కూడా! అంటే చదువుకున్నోళ్ల ఎక్కువగా ఉన్న చోటే ఈ కుల విషసంస్కృతి విజృంభిస్తోంది. మహిళలను తక్కువ చేసి చూడడం పెరిగిపోతోంది.

సంస్కృతి, సాంప్రదాయం పేరుతో కులాలు, మతాల పేరిట ప్రజల మధ్య చిచ్చుపెట్టడం మనువాదకుల నైజం. మహిళలను చులకనగా చూడడం వారి ఆనవాయితీ. పాలకులు ఈ తీరుగా ఉంటే సమాజం ఏ రీతిగ నడుస్తుంది?

చలి కాలం కొబ్బరినీళ్లు



సాధారణంగా కొబ్బరి నీరు ఆరోగ్యానికి చాలా మంచిదని అందరికీ తెలుసు. పోషకాలు సమృద్ధిగా ఉన్న ఈ నీళ్ల తాగడం వల్ల శరీరం హైడ్రేట్‌గా ఉంటుంది. కొబ్బరి నీళ్లలో ఎలక్ట్రోలైట్స్, హైడ్రేషన్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. అయితే.. చలికాలంలో కొబ్బరినీళ్ల తాగడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని కొందరు అనుకుంటారు. కానీ ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

కొబ్బరి నీటి ప్రయోజనాలు : చలికాలంలో కొబ్బరి నీళ్ల తక్కువగా తాగుతుంటారు. అయితే చలికాలంలో కూడా శరీరానికి హైడ్రేషన్ అందించడానికి కొబ్బరి నీరు చాలా ఉపయోగపడుతుంది. దీంతో చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. అంతేకాకుండా.. చలికాలంలో వచ్చే చర్మం పగుళ్ల, జలుబు, దగ్గు వంటి సమస్యలు దూరం చేస్తుంది.

జీర్ణక్రియకు మంచిది : కొబ్బరి నీళ్లతో అనేక ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. కొబ్బరి నీరు జీర్ణక్రియను కూడా మెరుగుపరుస్తుంది. ఎసిడిటీ, కడుపునొప్పి, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను నివారిస్తుంది. చలికాలంలో కొబ్బరినీళ్ల తాగడం వల్ల రక్తపోటు, గుండె సంబంధిత సమస్యలు అదుపులో ఉంటాయి.

శరీరాన్ని శుద్ధి చేస్తుంది : కొబ్బరి నీళ్లలో ఉండే మెగ్నీషియం, ఎంజైమ్‌లు శరీరంలోని విష పదార్థాలను తొలగించి శరీరాన్ని శుద్ధి చేస్తాయి. అయితే, చలికాలంలో చాలా మంది పొడి, గరుకుగా ఉండే చర్మ సమస్యను ఎదుర్కొంటారు. కొబ్బరి నీరు తాగడం వల్ల ఈ సమస్య నుండి దూరంకావచ్చు.

రోగనిరోధక శక్తి పెరుగుతుంది : చలికాలంలో కొబ్బరినీళ్ల తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో జలుబు, దగ్గు వంటి సమస్యలు దూరమవుతాయి. చలికాలంలో కొబ్బరినీళ్ల తాగడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

ఇంగువ ఇంట్లో ఉంటే చాలు

ఇంగువ వంటకాలకు మంచి రుచిని ఇస్తుందని అందరూ అనుకుంటారు. అయితే ఇందులో ఔషధ గుణాలు ఎక్కువగా ఉండడం వల్ల ఆరోగ్యానికి కూడా మంచిది. ఆ ఆరోగ్య ప్రయోజనాలేంటో తెలుసుకుందాం.

- ఇంగువను వంటల్లో తరచూ వాడడం వల్ల ఎసిడిటీ, గ్యాస్ట్రిక్, పేగు పురుగులు, పేగు వ్యాధి మొదలైన అజీర్తి సమస్యలను తగ్గిస్తుంది. అరకప్పు నీటిలో చిన్న ఇంగువ ముక్కను కరిగించి తీసుకొంటే అజీర్తి నుంచి వెంటనే ఉపశమనం కలుగుతుంది.
- శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, కఫం, ఛాతి పైన ఒత్తిడి వంటి శ్వాస సంబంధ సమస్యలకు కూడా ఇంగువ చక్కటి పరిష్కారంగా పనిచేస్తుంది. తేనె, అల్లంతో కలిపిన ఇంగువను పొడి దగ్గు, కోరింత దగ్గు, శ్వాస నాళాల వాపు, ఉబ్బసం వంటి వ్యాధుల నుండి ఉపశమనం కోసం వాడతారు.
- ఇంగువ నీరు స్త్రీలలో రుతుక్రమ సందర్భంలో వచ్చే నొప్పి, బాధ, తిమ్మిరి వంటి సమస్యలకు శక్తివంతమైన మందుగా పనిచేస్తుంది.
- ఇంగువ డయాబెటిస్ వైద్యానికీ సహకరిస్తుంది. క్లోమ కణాలు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించి తద్వారా మరింత ఇన్సులిన్ స్రావాన్ని ఉత్పత్తి చేయడానికి సహకరిస్తుంది.
- దీనిలోని కొమరిన్లు రక్తాన్ని పలుచగా చేసి, గడ్డకట్టడాన్ని నిరోధిస్తాయి. ఇంగువ రక్తాన్ని ట్రైగ్లిజరైడ్స్, కొలెస్ట్రాల్ నుండి రక్షిస్తుంది. రక్తపోటును నియంత్రణలో ఉంచుతుంది.
- ఆహారంలో వాడే ఈ రుచికరమైన పదార్థం నరాలను ఉత్తేజితం చేస్తుంది. మూర్ఛ, వంకర్లు పోవటం, సొమ్మసిల్లడం, ఇతర నాడీ సంబంధిత అనారోగ్యాలను అదుపులో ఉంచుతుంది.
- నీటిలో ఇంగువను కరిగించి తీసుకొంటే మైగ్రెయిన్, ఇతర తలనొప్పుల నుండీ ఉపశమనం కలుగుతుంది.
- అనేక చర్మ సంరక్షణ ఉత్పత్తుల్లో సమర్థవంతమైన చికిత్స కోసం ఔషధ లక్షణాలున్న ఇంగువను వాడతారు. దీనిని పుండ్లు, ఆనెలు ఉన్న చర్మంపై నేరుగా పూయవచ్చు. ఇంగువ కలిపిన నీటిని చర్మంపై పూస్తే గాయాలు, చర్మ సమస్యల నుండి ఉపశమనం కలుగుతుంది.
- రాత్రి పడుకునేముందు పిప్పిపళ్లపై కాస్త ఇంగువ ఉంచితే ఉపశమనం ఉంటుంది.నిమ్మరసంతో కలిపిన చిన్న ఇంగువ ముక్క పంటి నొప్పికి అద్భుతంగా పని చేస్తుంది.
- మలబద్ధకం ఉన్నవారు రాత్రి పడుకోబోయే ముందు ఇంగువ చూర్ణం తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

లాభాలు తీసుకుని.. నష్టాల నెపం వేస్తారా?

- విశాఖ ఉక్కుపై కొనసాగుతున్న పాలకుల దొంగాట
- ప్లాంట్ స్థాపనకు రూ.4,890 కోట్లు
- డివిడెండ్లు, పన్నుల ద్వారా ప్రభుత్వాలకు సమకూరిన ఆదాయం రూ.52 వేల కోట్లు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ నుంచి రూ.వేల కోట్లు డివిడెండ్లు తీసుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడు నష్టాల నెపం మోపుతున్నాయి. దీన్ని నిజమే అనుకునే వారూ లేకపోలేదు. కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగంపై చేస్తోన్న కుట్రలు తెలియనవి కాదు. 'ఒక మంచి కుక్కపై పిచ్చి కుక్క అని ముద్రవేయడం, జనమంతా అది నిజమేనని అనుకునేలా చేయడం' ప్రస్తుత పాలకుల సిద్ధాంతంగా ఉంది. వైజాగ్ స్టీల్ విషయంలోనూ 1,395 రోజుల క్రితం దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఇదే పని చేశారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ తీవ్ర నష్టాలతో సంక్షోభంలోకి వెళ్లిపోయిందని, దీన్ని భరించలేమని పేర్కొంటూ ఓ రాయి విసిరారు. ప్రైవేటీకరణ చేస్తామని ప్రకటించారు. తమపై నష్టాల పేరిట వేసిన అపవాదును తొలగించుకునేందుకు, ప్లాంట్‌ను రక్షించుకునేందుకు నాటి నుంచీ ఉక్కు కార్మికులు అవిశ్రాంత పోరాటం చేస్తున్నారు. తొలి నుంచీ విశాఖ ఉక్కుపై మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం, ఆ పార్టీ పెద్దలు రోత పుట్టించే పాత వాదనలను ముందుకు తెస్తున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రానికి చెందిన కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ గతంలో మాట్లాడుతూ మిగతా సంస్థల కంటే ఇక్కడ అధిక సంఖ్యలో ఉద్యోగులు ఉన్నారని, నష్టాలను భరించడం కేంద్ర ప్రభుత్వానికి సాధ్యం కాదని, సెయిల్‌లో విలీనానికి సాంకేతిక సమస్యలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఆయన వ్యాఖ్యలపై రాష్ట్రం, కేంద్రంలో అధికారంలో భాగస్వామ్య పక్షాలు టిడిపిగానీ, జనసేనగానీ నోరు విప్పలేదు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్లాంట్ పరిరక్షణకు తీసుకున్న చర్యలు శూన్యమేనని చెప్పాలి. పాలనా పగ్గాలు చేపట్టి ఆరు నెలలైనా 'ప్రైవేటీకరణ జరగదు' అనే మాటనే వల్లె వేస్తున్నారు తప్ప, కేంద్రం నుంచి ఆ మాటను చెప్పించడం లేదు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖపట్నం ఎంపి శ్రీభరత్ కూడా ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపేందుకు చేసిన ప్రయత్నాలేవీ లేవు.

దేశంలో అప్పుల్లేని పరిశ్రమ ఉందా?

దేశంలో పలు పరిశ్రమలు అప్పుల్లో ఉన్నాయి. కానీ, విశాఖ ఉక్కుపైనే కుట్రలు కొనసాగుతున్నాయి. పరిశ్రమల అప్పుల ఈ కింది విధంగా ఉన్నాయి.

విశాఖ ఉక్కు	– రూ.20 వేల కోట్లు
జిందాల్	– రూ.45 వేల కోట్లు
జెఎస్‌డబ్ల్యు	– రూ.43 వేల కోట్లు
టాటా	– రూ.83 వేల కోట్లు

నష్టాలు నిజమేనా?

విశాఖ ఉక్కుపై ప్రభుత్వం పెట్టిన పెట్టుబడి ఎంత? ప్రభుత్వాలకు వివిధ రూపాల్లో ఎంత వెళ్లింది? పొందిన ఆదాయం ఎంత? లాభాలొచ్చినప్పుడు డివిడెండ్లు తీసుకుని, నష్టాలొచ్చినప్పుడు పెట్టుబడి ఎందుకు పెట్టడం లేదు? సహాయం ఎందుకు అందించడం లేదు? అన్న చర్చ కార్మికుల్లోనే కాదు సాధారణ ప్రజల్లోనూ జరుగుతోంది. ఉక్కు పరిశ్రమ ప్రారంభ సమయం 1980వ దశకంలో కేవలం రూ.4,890 కోట్లును మాత్రమే కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిగా సమకూర్చింది. 2024 వరకూ కేంద్రానికి డివిడెండ్లు, పన్నుల రూపంలో వైజాగ్ ఉక్కు నుంచి రూ.40 వేల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.12 వేల కోట్లు వెళ్లాయి. తాజాగా జీతాలకు రూ.100 కోట్లు, ప్లాంట్‌లో విద్యుత్ ఛార్జీల ఖర్చు కింద రూ.80 కోట్లను సైతం కేంద్రం ఇవ్వడం లేదు. లాభాలొచ్చినప్పుడు ఆదాయాన్ని ఆర్జించిన కేంద్ర ప్రభుత్వం నష్టాల ప్రచారంతో రూ.లక్షల కోట్ల విలువైన ఉక్కు పరిశ్రమను అదానీ, అంబానీ, మిట్టల్ లేదా టాటా ఇలా ఎవరికో కట్టబెట్టేయాలన్న ఆలోచనతో ఉంది.బిజెపి చేస్తున్న ఈ కుట్రలను కార్మికవర్గం ప్రతిఘటిస్తోంది.

అప్పు ఎంత ? ఆస్తులెలా ఉన్నాయి!

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రూ.20 వేల కోట్లు అప్పు పడిన మాట వాస్తవమే. ప్రారంభం నుంచి ఇప్పటివరకూ సొంత గనులను కేంద్రం ఇవ్వకపోవడంతో వేల కోట్ల రూపాయలు వెచ్చించి ప్రైవేట్ గనుల సంస్థల వద్ద ముడిసరుకు కొనాల్సి వస్తోంది. గనులు కేటాయించి పూర్తి సామర్థ్యంతో ప్లాంట్‌ను నడిపితే అత్యంత సునాయాసంగా ఉత్పత్తి చేసి కార్మికులు ప్లాంట్‌ను లాభాల బాట పట్టిస్తారు. 2015 నాటికి 120 శాతం రికార్డు ఉత్పత్తి సాధించి రూ.12,963 కోట్లు లాభాన్ని కార్మికులు తెచ్చి చూపించారు. లక్షల కోట్ల రూపాయలను దేశంలోని కార్పొరేట్లకు రుణ మాఫీ చేసిన మోడీ సర్కారు... ప్రభుత్వ ఉక్కు పరిశ్రమకు రుణ మాఫీ చేయకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పైపెచ్చు రూ.4 లక్షల కోట్ల విలువైన విశాఖ ఉక్కును కేవలం రూ.30 వేల కోట్లకే కట్టబెట్టే కుట్రలకు పాల్పడడం ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం తలపెట్టడమే.

4 పంచాయతీలకు జాతీయ అవార్డులు

- పిఆర్ అండ్ ఆర్‌డి కమిషనర్ కృష్ణతేజ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్' అవార్డుల్లో రాష్ట్రంలోని 4 పంచాయతీలు ప్రథమ పుస్కారాన్ని దక్కించుకున్నట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ తెలిపారు. వాటర్ సఫిషియంట్, క్లీన్ అండ్ గ్రీన్ పంచాయత్ విభాగాల్లో అనకాపల్లి జిల్లాలోని న్యాయంపూడి, తగరంపూడి పంచాయతీలు, సోషల్లీ జస్ట్ అండ్ సోషల్లీ సెక్యూర్డ్ పంచాయత్ విభాగంలో ఎన్‌టిఆర్ జిల్లా ముప్పాళ్ల పంచాయతీ, హెల్దీ పంచాయత్ విభాగంలో చిత్తూరు జిల్లా బొమ్మ సముద్రం పంచాయతీలు ఎంపికైనట్లు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. అవార్డులకు ఎంపికైన పంచాయతీ సర్పంచులకు, కార్యదర్శులకు, సిబ్బందికి ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, పిఆర్ అండ్ ఆర్‌డి కమిషనర్ కృష్ణతేజ అభినందనలు తెలిపారు.

14న ఎన్‌టిఆర్ వజ్రోత్సవాలు

- ఎన్‌టిఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్ టిడి జనార్ధన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నందమూరి తారక రామారావు (ఎన్‌టిఆర్) సినీ జీవితంలోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా వజ్రోత్సవాలు నిర్వహిస్తున్నామని ఎన్‌టిఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్ టిడి జనార్ధన్ వెల్లడించారు. ఈ నెల 14న విజయవాడలో జరగనున్న ఈ కార్యక్రమానికి సిఎం చంద్రబాబు నాయుడు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఎన్‌టిఆర్ కుటుంబ సభ్యులతో అక్కినేని, చిరంజీవి కుటుంబం నుంచి కొంతమంది హాజరవుతారని చెప్పారు. విజయవాడలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో లిటరేచర్ కమిటీ శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేసింది. ఈ సందర్భంగా టిడి జనార్ధన్ మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో విశాఖపట్నం, తిరుపతి, మద్రాస్, కర్ణాటకలో కూడా ఈ వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్, కమిటీ సభ్యులు రామ్మోహన్, రఘు తదితరులు పాల్గొన్నారు.

బ్యాటర్ల వైఫల్యం

- ఇండియా 180ఆలౌట్
- ఆస్ట్రేలియా 86/1
- పింక్‌బాల్ టెస్ట్

అడిలైడ్: పింక్ బాల్ డే/నైట్ టెస్టులో తొలిరోజు మరోసారి భారత బ్యాటర్ల వైఫల్యం కొనసాగింది. పెర్త్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో 150పరుగులకే కుప్పకూలిన టీమిండియా.. అడిలైడ్ వేదికగా జరిగిన రెండోటెస్ట్‌లో తొలిరోజు కేవలం 180పరుగులకే ఆలౌటైంది. అనంతరం ఆస్ట్రేలియా తొలిరోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టానికి 86 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా ఇంకా 96పరుగులు వెనుకబడి ఉంది. ఆసీస్ బ్యాటర్లలో ఖవాజా(13) ఔటయ్యాడు. ఖవాజాను బుమ్రా ఔట్‌చేశాడు. తొలిరోజు ఆట ముగిసే సమయానికి నాథన్ మెక్‌స్వీనే(38), లబూషేన్(20) క్రీజ్‌లో ఉన్నారు. అడిలైడ్ స్టేడియంలో రెండుసార్లు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగింది. దీంతో కొంతసేపు మ్యాచ్‌ను నిలిపివేశారు. టాస్ గెలిచి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఇండియాకు.. ఆసీస్ పేసర్లు గట్టి షాక్ ఇచ్చారు. వరుసగా వికెట్లను పడగొట్టారు. తొలి సెషన్‌లో 82 పరుగులకు నాలుగు వికెట్లు కోల్పోగా, రెండో సెషన్‌లో 98 పరుగులు చేసి మిగిలిన ఆరు వికెట్లను కోల్పోయింది. తొలిసెషన్ ఇండియా. కేవలం 44.1 ఓవర్లలో 180 పరుగులకే తొలి ఇన్నింగ్స్ ముగిసింది. ఆస్ట్రేలియా బౌలర్ మిచెల్ స్టార్క్ ఇరగదీశాడు. భారత్‌తో అడిలైడ్‌లో జరుగుతున్న డే అండ్ నైట్ టెస్టులో కెరీర్ బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇచ్చాడు. ఇండియా తన ఫస్ట్ ఇన్నింగ్స్‌లో అయితే స్టార్క్ 48 పరుగులు ఇచ్చి ఆరు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు.

18బంతుల్లో 3వికెట్లు..

టీమిండియా లంచ్ విరామానికి ముందు చివరి 18బంతుల్లో మూడు వికెట్లు కోల్పోయింది. కెఎల్ రాహుల్, గిల్, కోహ్లి వికెట్లను చేజార్చుకొని కష్టాల్లో పడింది. ఇన్నింగ్స్ తొలి బంతికి జైస్వాల్ ఔట్ కాగా.. 2వ వికెట్‌కు కెఎల్ రాహుల్-గిల్ 69పరుగులు జతచేశారు. ఈ జోడీని స్టార్క్ విడదీశాడు. వీరిద్దరూ నిలకడగా ఆడుతూ అర్ధ సెంచరీ భాగస్వామ్యాన్ని నమోదుచేశారు. అయితే 18.4వ ఓవర్‌లో రాహుల్‌ను మిచెల్ స్టార్క్ ఔట్ చేశాడు. 8 బంతులు ఎదుర్కొన్న కోహ్లీ.. 7 పరుగులు చేసి స్టార్క్ (20.1 ఓవర్) బౌలింగ్‌లో స్టీవ్ స్మిత్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఆ తర్వాతి ఓవర్‌లో గిల్ (51 బంతుల్లో 31 పరుగుల) కూడా ఔటయ్యాడు. దీంతో 3 ఓవర్ల వ్యవధిలోనే ముగ్గురు టాపార్డర్ బ్యాట్స్‌మెన్ పెవిలియన్‌కు చేరడంతో టీమిండియా కష్టాల్లో కూరుకుపోయింది. స్టార్క్(6/48) కెరీర్ బెస్ట్ బౌలింగ్ నమోదు చేశాడు.

మళ్లీ మెరిసిన నితీశ్

పింక్ బాల్ టెస్టులో తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి(42) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఆసీస్ పేసర్ మిచెల్ స్టార్క్ దెబ్బకు భారత స్టార్ బ్యాటర్లు తడబడ్డా.. నితీశ్ చివరి వరకు క్రీజ్‌లో నిలిచి భారత్ గౌరవప్రద స్కోర్‌కు దోహదపడ్డాడు. 109 పరుగుల వికెట్ కీపర్ రిషబ్ పంత్(21) ఔటయ్యాక క్రీజ్‌లోకి వచ్చిన నితీశ్.. 54బంతుల్లో 3ఫోర్లు, 3సిక్సర్ల సాయంతో 42పరుగులు చేశాడు. లోయర్ ఆర్డర్ బ్యాటర్ల సాయంతో జట్టు స్కోర్‌ను 180పరుగులకు చేర్చి చివరి వికెట్‌గా పెవిలియన్‌కు చేరాడు.

పింక్‌బాల్ టెస్ట్‌కు రికార్డుస్థాయిలో అభిమానులు

అడిలైడ్ వేదికగా శుక్రవారం నుంచి ప్రారంభమైన డే అండ్ నైట్ టెస్ట్‌కు రికార్డుస్థాయిలో అభిమానులు హాజరయ్యారు. తొలిరోజు ఆటను ప్రత్యక్షంగా వీక్షించేందుకు సుమారు 36,255మంది ప్రేక్షకులు హాజరయ్యారు. దీంతో 12ఏళ్ల క్రితం నమోదైన 36,000 (పింక్‌బాల్ టెస్ట్) రికార్డు బ్రేక్ అయ్యింది. అలాగే భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య టెస్ట్‌ను అత్యధికంగా 2011-12 లో 35,081 ప్రేక్షకులు వీక్షించగా.. తాజాగా ఆ రికార్డు కూడా బ్రద్దలైంది.

స్కోర్‌బోర్డు...

ఇండియా తొలి ఇన్నింగ్స్: జైస్వాల్ (ఎల్‌బి)స్టార్క్ 0, కెఎల్ రాహుల్ (సి)స్వీనే (బి)స్టార్క్ 37, గిల్ (ఎల్‌బి)బోలండ్ 31, కోహ్లి (సి)స్మిత్ (బి)స్టార్క్ 7, పంత్ (సి)లబూషేన్ (బి)కమిన్స్ 21, రోహిత్ (ఎల్‌బి)బోలండ్ 3, నితీశ్‌రెడ్డి (సి)హెడ్ (బి)స్టార్క్ 42, అశ్విన్ (ఎల్‌బి)స్టార్క్ 22, హర్షిత్ రాణా (బి)స్టార్క్ 0, బుమ్రా (సి)ఖవాజా (బి)కమిన్స్ 0, సిరాజ్ (నాటౌట్) 4, అదనం 13. (44.1 ఓవర్లలో ఆలౌట్) 180పరుగులు. **వికెట్ల పతనం:** 1/0, 2/69, 3/77, 4/81, 5/87, 6/109, 7/141, 8/141, 9/176, 10/180 **బౌలింగ్:** స్టార్క్ 14.1-2-48-6, కమిన్స్ 12-4-41-2, బోలండ్ 13-0-54-2, లియాన్ 1-0-6-0, మిఛెల్ మార్ష్ 4-0-26-0.

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: ఖవాజా (సి)రోహిత్ (బి)బుమ్రా 13, స్వీనే (బ్యాటింగ్ 38, లబూషేన్ (బ్యాటింగ్) 20, అదనం 15. (33ఓవర్లలో వికెట్ నష్టానికి) 86పరుగులు.

వికెట్ల పతనం: 1/24 **బౌలింగ్:** బుమ్రా 11-4-13-1, సిరాజ్ 10-3-29-0, హర్షిత్ రాణా 8-2-18-0, నితీశ్ రెడ్డి 3-1-12-0, అశ్విన్ 1-1-0-0.

భళా సూర్యవంశీ

శ్రీలంకపై గెలుపుతో ఫైనల్‌కు యువ భారత్
8న బంగ్లాదేశ్‌తో టైటిల్ పోరు

షార్జా: ఆసియా కప్(అండర్-19) ఫైనల్లోకి యువ భారత్ దూసుకెళ్లింది. శుక్రవారం జరిగిన రెండో సెమీఫైనల్లో భారత్ ఏడు వికెట్ల తేడాతో శ్రీలంకపై ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంకను భారత బౌలర్లు చేతన్ శర్మ(3/34), కిరణ్ చోర్మలే(2/32), ఆయుశ్ మాత్రే(2/37), యుధజిత్ గుహా(1/19), హార్దిక్ రాజ్(1/30) కట్టడి చేశాడు. దీంతో శ్రీలంక జట్టు 46.2 ఓవర్లలో 173 పరుగులకు కుప్పకూలింది. శ్రీలంక ఇన్నింగ్స్‌లో లక్విన్ అభయ్‌సింఘే (69) టాప్ స్కోరర్. 174 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన భారత యువ జట్టును వైభవ్ సూర్యవంశీ (67; 36 బంతుల్లో 6ఫోర్లు, 5సిక్సర్లు) విధ్వంసం సృష్టించడంతో 21.4 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయతీరాలకు చేరింది. భారత ఇన్నింగ్స్‌లో ఆయుశ్ మాత్రే(34), ఆండ్రీ సిద్దార్థ్(22), కెప్టెన్ మొహమ్మద్ అమాన్(25 నాటౌట్), కేపీ కార్తికేయ(11) రాణించారు. లంక బౌలర్లలో విహాస్ తేవ్మిక, విరన్ చముదిత, ప్రవీణ్ మనీషా తలో వికెట్ పడగొట్టారు. ఇటీవల జరిగిన ఐపిఎల్ 2025 మెగా వేలంలో వైభవ్ సూర్యవంశీని రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ 1.10 కోట్లకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. ఐపిఎల్ వేలంలో పాల్గొన్న అత్యంత పిన్న వయస్కుడిగా సూర్య వంశీ రికార్డు నెలకొల్పాడు. ప్రస్తుతం సూర్యవంశీ వయసు 13 ఏళ్లు.

వైభవ్ సూర్యవంశీ
67 పరుగులు
(36 బంతుల్లో
6ఫోర్లు, 5సిక్సర్లు)

పాక్‌ను చిత్తు చేసిన బంగ్లాదేశ్

అంతకుముందు జరిగిన తొలి సెమీఫైనల్లో పాకిస్తాన్‌పై 7వికెట్ల తేడాతో బంగ్లాదేశ్ ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్ 37 ఓవర్లలో 116 పరుగులకు ఆలౌట్ కాగా.. బంగ్లాదేశ్ 22.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. డిసెంబర్ 8న జరిగే ఫైనల్లో బంగ్లాదేశ్ భారత్‌ను ఢీకొంటుంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.37-1-413(16),Ram Nagar, 9th Lane,Ongole-523001,A.P State, Ph. 08592-236055, and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.37-1-413 (16),Ram Nagar,9th Lane,Ongole -523001, Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. APTEL/2013/62701